TV3 CHANNEL
https://tv3channel.com
https://www.youtube.com
/@TeluguTV3

Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

సోమవారం ఏప్రిల్ 13 2026 | సంపుటి 20 | సంచిక -211 | వెల - 4 | పేజీలు - 12 | epaper.thecrimenews.com





## మాజీ స్పీకర్ శ్రీపాదరావుకు సీఎం నివాళులు

హైదరాబాద్, ఏప్రిల్ 13, :

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు 27 వ వర్ధంతి సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో వారి చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు నివాళ్లు అర్పించారు. తెలుగు రాష్ట్రాలలో తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకున్న నాయకుడు దుద్దిళ్ల శ్రీపాదరావు అని ఈ సందర్భంగా సీఎం అన్నారు. సర్పంచ్ స్థాయి నుంచి శాసనసభ స్పీకర్ వరకు అన్ని పదవులకు వన్నె తెచ్చిన నేత అని ఆయన కొనియాడారు. శాసనసభ ఔనత్యాన్ని పెంపొందిస్తు హుందాగా ఆయన సభను నడిపిన తీరు శ్లాఘనీయమని ముఖ్యమంత్రి అన్నారు. దుద్దిళ్ల శ్రీపాదరావు గారి జీవితం నేటి తరానికి ఒక గొప్ప స్ఫూర్తి అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. కార్యక్రమం లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,ఎంపీ వేం నరేందర్ రెడ్డి,ఎంఎల్ ఏ సంజయ్.

# డీలిమిటేషన్ పై సీఎం రేవంత్ రెడ్డి కొత్త ఫార్ములా..

మహిళా కోటాతో డీలిమిటేషన్‌కు ముడిపెట్టవద్దు

- మహిళా కోటాను వెంటనే అమలు చేయండి
- డీ లిమిటేషన్‌పై సమిష్టిగా చర్చించాల్సిందే
- ఎక్స్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి సూచన



## ఏపీకి 38, తెలంగాణకు 30 ఎంపీ సీట్లు!

హైదరాబాద్, ఏప్రిల్ 13, :

దేశంలో జరగబోయే లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక సరికొత్త ప్రతిపాదనను ముందుకు తెచ్చారు. జనాభాను కాకుండా, రాష్ట్రాల ఆర్థిక పనితీరును సూచించే స్థూల జాతీయోత్పత్తి (జీఎస్డీపీ) ఆధారంగా ఎంపీ సీట్లను కేటాయించాలని ఆయన సూచించారు. ఈ విధానంలో ఆంధ్రప్రదేశ్‌కు 38, తెలంగాణకు 30 లోక్‌సభ స్థానాలు దక్కుతాయని చెప్పారు. జనాభా నియంత్రణ పాటిస్తూ, ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తున్న దక్షిణాది రాష్ట్రాలు, కేవలం జనాభా ప్రాతిపదికన పునర్విభజన జరిగితే రాజకీయంగా నష్టపోతాయనే ఆందోళన చాలాకాలంగా ఉంది.
ఈ నేపథ్యంలో, పనితీరు ఆధారిత కేటాయింపులు ఉండాలనేది సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదనలోని ముఖ్య ఉద్దేశం. దీనివల్ల ఉత్తరాది రాష్ట్రాలతో పోలిస్తే దక్షిణాది రాష్ట్రాల ప్రాధాన్యం తగ్గకుండా ఉంటుందని ఆయన వర్గం భావిస్తోంది. ఈ కొత్త ఫార్ములా ప్రకారం, తెలంగాణకు ప్రస్తుతమున్న 17 సీట్లకు అదనంగా 13 చేరి మొత్తం 30కి పెరుగుతాయి. ఆంధ్రప్రదేశ్‌కు కూడా 13 సీట్లు అదనంగా వచ్చి 38కి

2




## వచ్చే విద్యాసంవత్సరానికి డిగ్రీ ప్రవేశాలు

15నుంచి సీట్ల భర్తీకి తొలివిడత ప్రక్రియ

### తెలంగాణలో దోస్త్ నోటిఫికేషన్ విడుదల

హైదరాబాద్,ఏప్రిల్13:

**రాష్ట్రంలో వచ్చే విద్యా సంవత్సరం 2026-27లో ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో సీట్ల భర్తీకి నిర్వహించే దోస్త్ నోటిఫికేషన్‌ను తెలంగాణ ఉన్నత విద్యామండలి విడుదల చేసింది.**

ఈనెల 15వ తేదీ నుంచి మే 7వ తేదీ వరకు తొలి విడతలో సీట్ల భర్తీ పక్రియ కొనసాగుతుంది. అర్హులైన విద్యార్థులు రూ.200 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలి. ఏప్రిల్ 30వ తేదీ నుంచి మే 8వ తేదీ వరకు వెబ్

2

## భారతదేశం సరికొత్త చరిత్రను లిఖించనుంది

– ప్రధాని నరేంద్రమోదీ



ఢిల్లీ, ఏప్రిల్ 13, :

చట్టసభల్లో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లు త్వరలో చట్టం కానుందని, తద్వారా భారతదేశం సరికొత్త చరిత్రను లిఖించనుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈ 21వ శతాబ్దంలోనే అతిపెద్ద నిర్ణయాల్లో ఒకదానిని భారత్ తీసుకోబోతుందని వెల్లడించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ఉద్దేశించి నేడు ఢిల్లీలో నిర్వహించిన 'నారీ శక్తి వందన్ సమ్మేళన్' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. భారత ప్రజాస్వామ్యాన్ని మహిళలు మరింత బలోపేతం చేస్తారని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు అత్యంత అవసరమని మోదీ అన్నారు. సుదీర్ఘ కాలం తర్వాత ఈ బిల్లు వస్తోందని తెలిపారు. ప్రతి పార్టీ దీనిని ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు. 2029లోగా మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలని వ్యాఖ్యానించారు. మహిళల నేతృత్వంలో అభివృద్ధి వేగవంతమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## నియోజకవర్గాల పునర్విభజన అసలైన సమస్య

– సోనియా గాంధీ

ఢిల్లీ, ఏప్రిల్ 13, :

మహిళా రిజర్వేషన్ సమస్య కాదు, నియోజకవర్గాల పునర్విభజన అసలైన సమస్య అని కేంద్రంపై సోనియా గాంధీ విమర్శలు చేశారు. ఒక పత్రిక వ్యాసం లో నియోజకవర్గాల పునర్విభజన ప్రతిపాదనను ఆమె అత్యంత ప్రమాదకరమైనది అని రాజ్యాంగంపై దాడి అని అభివర్ణించారు. అంతేకాకుండా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్రం కుల గణనను



2

## అమెరికా-ఇరాన్ మధ్య హై టెన్షన్..



## హర్మూజ్ లో ఏం జరగబోతోంది?



ఇరాన్‌పై దాడికి ట్రంప్, ఇజ్రాయిల్ సమాలోచనలు

ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న ఆందోళన

హైదరాబాద్, ఏప్రిల్ 13, :

ప్రపంచ ఇంధన రవాణాలో అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధి వద్ద తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ జలసంధిని తన నియంత్రణలోకి తీసుకునేందుకు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు అంతర్జాతీయంగా ఆందోళనకు దారితీస్తున్నాయి. ఈ చర్య కేవలం దౌత్యపరమైన అంశంగానే కాకుండా, ఒక భారీ ప్రాంతీయ యుద్ధానికి నాంది పలికే అవకాశం ఉందని రక్షణ రంగ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇరాన్‌ను ఆర్థికంగా దెబ్బతీయడంతో పాటు, అంతర్జాతీయ చమురు సరఫరాపై పూర్తి ఆధిపత్యం చెలాయించాలనే లక్ష్యంతో ట్రంప్ సర్కార్ ఈ దిశగా అడుగులు వేస్తున్నట్లు

2



## నాసిక్ కార్పొరేట్ జిహాద్ కేసుపై బండి సంజయ్ కుమార్ హెచ్చరిక

తెలంగాణ ప్రభుత్వానికి కీలక సూచనలు

హైదరాబాద్, ఏప్రిల్ 13 :

మహారాష్ట్రలోని నాసిక్‌లో ఒక మల్టీనేషనల్ దీూా కంపెనీ (TCS అనుసంధానం ఉన్నట్లు నివేదికలు)లో జరిగిన లైంగిక వేధింపులు, బలవంతపు మత మార్పిడి ప్రయత్నాలు మరియు ధార్మిక ఒత్తిడి కేసును ఆధారం చేసుకుని కేంద్ర హోమ్ సహాయక మంత్రి బండి సంజయ్ కుమార్ తెలంగాణ ప్రభుత్వానికి బలమైన హెచ్చరిక జారీ చేశారు. "నాసిక్ కార్పొరేట్ జిహాద్ కేసు తర్వాత, తెలంగాణ వంతు విస్మరించలేనిది. హైదరాబాద్‌లో లక్షలాది మంది IT ఉద్యోగులు ఉన్నారు. వారి కార్యస్థలం కెరీర్ కోసం ఉండాలి, అంతేగానీ బలవంతం,

2



## ఈ ప్రభుత్వం రైతుల కోసమా.. దళారుల కోసమా?

కాంగ్రెస్ సర్కార్‌పై హరీశ్ రావు నిప్పులు

2

## మరోమారు ఎదురు కాల్పులు

- మహిళా మావోయిస్టు నాయకురాలు మృతి
- అడవుల్లో కొనసాగుతున్న కూంబింగ్

రాయ్‌పూర్, ఏప్రిల్ 13, :




ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో మహిళా మావోయిస్టు కమాండర్ రూపీ మృతి చెందారు. కాంకేర్ జిల్లాలోని ఛోటే బెట్టియా అటవీ ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. రూపీపై రూ.5 లక్షల బహుమతి ప్రకటించబడినట్లు అధికారులు తెలిపారు. మావోయిస్టులు ఉన్నారనే విశ్వసనీయ సమాచారం ఆధారంగా భద్రతా దళాలు ఆ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టగా, ఈ సందర్భంగా ఇరుపక్షాల మధ్య కాల్పులు చోటుచేసుకున్నాయి. ఎన్‌కౌంటర్ అనంతరం రూపీ మృతదేహంతో పాటు

2




## కేసీఆర్‌కు సీతక్క లీగల్ నోటీసు

అంగన్వాడీ మొబైల్ టెండర్‌పై ఆరోపణలు తిప్పికొట్టిన మంత్రి

హైదరాబాద్, ఏప్రిల్ 13:

తెలంగాణ పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్)కు లీగల్ నోటీసు జారీ చేశారు. అంగన్వాడీ సిబ్బందికి మొబైల్ ఫోన్ల కొనుగోలు టెండర్ విషయంలో బీఆర్ఎస్ సోషల్ మీడియా వేదికలపై చేస్తున్న ఆరోపణలు నిరాధారమని ఆమె పేర్కొన్నారు. మంత్రి సీతక్క తరఫున రిజిస్టర్డ్ పోస్టు ద్వారా పంపిన నోటీసులో, రూ.30 కోట్ల అవినీతి జరిగిందని చేస్తున్న ప్రచారం పూర్తిగా తప్పుడు సమాచారమని స్పష్టం చేశారు. ఈ ఆరోపణలు తన వ్యక్తిగత ప్రతిష్టకు

2



## ఖైరతాబాద్‌లో రవాణా శాఖ కార్యాలయంలో 'అరైవ్ - అలైవ్' పోస్టర్ విడుదల

హైదరాబాద్, ఏప్రిల్ 13 :

ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా రోడ్డు భద్రతను ప్రోత్సహించేందుకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఖైరతాబాద్‌లోని రవాణా శాఖ కార్యాలయంలో 'అరైవ్ – అలైవ్' కార్యక్రమం పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఏప్రిల్ 13 నుంచి 18వ తేదీ వరకు ఆరు రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా 'అరైవ్ – అలైవ్' రోడ్ సేఫ్టీ కార్యక్రమాన్ని పోలీసు, రవాణా శాఖలు సంయుక్తంగా చేపట్టనున్నట్లు ప్రకటించారు. రవాణా నిబంధనలు, రోడ్డు ప్రమాదాలకు కారణాలను చర్చించి వాటిని తగ్గించే చర్యలు తీసుకోవడం ఈ కార్యక్రమం లక్ష్యం. ప్రమాదాల నివారణ ద్వారా ప్రాణ నష్టం లేకుండా చూడటమే ప్రధాన లక్ష్యం. ఆక్సిడెంట్ జరిగిన గంటలోనే (గోల్డెన్ అవర్‌లో) గాయపడిన వారిని ఆసుపత్రిలో చేర్చిన వారికి 'రహవీర్ అవార్డు' ఇవ్వనున్నారు. అన్ని జిల్లాల్లో రోడ్ సేఫ్టీ సమావేశాలు నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు రవాణా నిబంధనలు, ట్రాఫిక్ నియమాలు వివరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. RTCలో 30 ఏళ్ల సర్వీసు పూర్తి చేసి, ఒక్క ఆక్సిడెంట్ కూడా చేయని డ్రైవర్లను

2



## మా పోర్టులకు ముప్పు వాటిల్లితే
# ఏ దేశపు పోర్టు సురక్షితంగా ఉండదు
## - ఇరాన్ స్ట్రాంగ్ వార్నింగ్

**ఢిల్లీ, ఏప్రిల్ 13, :**

అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరోసారి తారాస్థాయికి చేరాయి. ఇరాన్ ఓడరేవులపై అమెరికా నౌకా దిగ్బంధనం (నేవల్ బ్లాకేడ్) విధించడంతో పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో మళ్లీ యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. అమెరికా చర్యకు ప్రతిగా ఇరాన్ సైతం తీవ్ర హెచ్చరిక జారీ చేసింది. తమ పోర్టుల భద్రతకు ముప్పు వాటిల్లితే, పర్షియన్ గల్ఫ్, ఒమన్ సముద్రంలోని ఏ పోర్టూ సురక్షితంగా ఉండదని స్పష్టం చేసింది. అమెరికా సెంట్రల్ కమాండ్ (CENTCOM) ఈరోజు (ఏప్రిల్ 13) నుంచి ఇరాన్ పోర్టులకు వెళ్లే లేదా అక్కడి నుంచి వచ్చే అన్ని నౌకలను దిగ్బంధిస్తున్నట్లు ప్రకటించింది. ఈ చర్యను ఇరాన్ "సముద్రపు దొంగతనం"గా అభివర్ణించింది. అమెరికాకు సముద్రపు దొంగలకు పెద్దగా తేడా లేదని విమర్శించింది. "గల్ఫ్‌లోని పోర్టుల భద్రత అందరికీ ఉండాలి లేదా ఎవరికీ ఉండదు. మా పోర్టులను లక్ష్యంగా చేసుకుంటే, ఈ ప్రాంతంలోని అన్ని పోర్టులూ ప్రమాదంలో పడతాయి" అని ఇరాన్ ఖతామ్ అల్-అన్బియా సెంట్రల్ హెడ్‌క్వార్టర్స్ తీవ్రంగా హెచ్చరించింది. ఇటీవల పాకిస్థాన్‌లో అమెరికా-ఇరాన్ శాంతి చర్చలు విఫలమైన నేపథ్యంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ దిగ్బంధనానికి ఆదేశాలు జారీ చేశారు. అయితే, హర్మూజ్ జలసంధి గుండా ఇతర దేశాల పోర్టులకు వెళ్లే నౌకలకు ఎలాంటి ఆటంకం ఉండదని జజుచీజూవీ స్పష్టం చేసింది. మరోవైపు, హర్మూజ్ జలసంధి తమ నియంత్రణలో ఉందని, తమ సైనిక నౌకల వద్దకు వస్తే తీవ్రంగా స్పందిస్తామని ఇరాన్ ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (IRGC) హెచ్చరించింది. ప్రపంచంలోని ఐదో వంతు చమురు రవాణా జరిగే హర్మూజ్ జలసంధిలో ఈ ఉద్రిక్తతలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. ఈ దిగ్బంధనం వల్ల ఇరాన్ చమురు ఎగుమతులు నిలిచిపోయి, అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు ఈసారి మరింత భారీగా పెరిగే ప్రమాదం ఉందని విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.




# టీజీ టెట్-2026 షెడ్యూల్ విడుదల...

**హైదరాబాద్, ఏప్రిల్ 13 :**

తెలంగాణలో ఉపాధ్యాయ వృత్తిని చేపట్టాలనుకుంటున్న అభ్యర్థులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. తెలంగాణ ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టీజీటెట్-జూన్-2026) నిర్వహణకు సంబంధించిన నోటిఫికేషన్‌ను పాఠశాల విద్యాశాఖ సోమవారం జారీ చేసింది. ఈ పరీక్షలను జూన్ 15 నుంచి జూన్ 30వ తేదీ మధ్య ఆన్‌లైన్‌లో కంప్యూటర్ ఆధారిత పరీక్ష (జదీ) పద్ధతిలో నిర్వహించనున్నట్లు ప్రకటించింది. అర్హులైన అభ్యర్థులు ఏప్రిల్ 15 నుంచి ఏప్రిల్ 30వ తేదీ వరకు అధికారిక వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్, టీజీటెట్ ఛైర్‌పర్సన్ డాక్టర్ ఇ. నవీన్ నికోలస్ ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యా హక్కు చట్టం-2009 ప్రకారం, ఉపాధ్యాయ నియామకాలకు టెట్ అర్హత తప్పనిసరి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం టీజీటెట్‌ను నిర్వహిస్తోంది. డీఈడీ/డీఎల్ఎడ్, బీఈడీ, లాంగ్వేజ్ పండిట్ లేదా తత్సమాన కోర్సులు పూర్తి చేసిన వారు, ప్రస్తుతం చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకోవచ్చు. గతంలో టెట్‌లో అర్హత సాధించిన అభ్యర్థులు తమ స్కోర్‌ను మెరుగుపరచుకోవడానికి కూడా మళ్లీ పరీక్ష రాయవచ్చని అధికారులు స్పష్టం చేశారు. పరీక్షను రెండు పేపర్లుగా నిర్వహిస్తారు. 1 నుంచి 5వ తరగతి వరకు బోధించాలనుకునే వారు పేపర్-× రాయాల్సి ఉంటుంది. 6 నుంచి 8వ తరగతి వరకు బోధించేందుకు పేపర్-××లో అర్హత సాధించాలి. రెండు కేటగిరీలకూ బోధించాలనుకునే వారు రెండు పేపర్లకూ హాజరు కావచ్చు. పరీక్ష ఫీజును జనరల్, బీసీ అభ్యర్థులకు ఒక పేపర్‌కు రూ. 750, రెండు పేపర్లకు రూ. 1000గా నిర్ణయించారు. ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగులకు ఒక పేపర్‌కు రూ. 700, రెండు పేపర్లకు రూ. 950గా ఫీజు ఖరారు చేశారు.

టీజీ టెట్-2026 ముఖ్యమైన తేదీలు:
నోటిఫికేషన్ జారీ: ఏప్రిల్ 13
వివరణాత్మక నోటిఫికేషన్, ఇన్ఫర్మేషన్ బులెటిన్ డౌన్‌లోడ్: ఏప్రిల్ 15 నుంచి
ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లింపు: ఏప్రిల్ 15 నుంచి ఏప్రిల్ 30 వరకు
ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ: ఏప్రిల్ 15 నుంచి ఏప్రిల్ 30 వరకు
హాల్ టికెట్ల డౌన్‌లోడ్: జూన్ 9 నుంచి
పరీక్షల తేదీలు: జూన్ 15 నుంచి జూన్ 30 వరకు
పరీక్షల వేళలు: ఉదయం 9:00 - 11:30, మధ్యాహ్నం 2:00 - 4:30
ఫలితాల వెల్లడి: జూలై 28 నుంచి జూలై 31 మధ్య

అభ్యర్థులు తమ దరఖాస్తులను schooledu.telangana.gov.in వెబ్‌సైట్ ద్వారా సమర్పించాల్సి ఉంటుంది. దరఖాస్తు సమయంలోనే తమకు అనుకూలమైన పరీక్షా కేంద్రాలను (జిల్లాలు) ప్రాధాన్యతా క్రమంలో ఎంచుకోవచ్చు. మరిన్ని వివరాలు, సహాయం కోసం 7093708883, 7093708884, 7093958881, 7093468882 నంబర్లలో సంప్రదించాలని అధికారులు సూచించారు.

# కేటీఆర్ పాదయాత్రపై రేణుకా చౌదరి సెటైర్లు

**హైదరాబాద్, ఏప్రిల్ 13 :**

రాష్ట్ర రాజకీయాల్లో పాదయాత్రల అంశంపై చర్చ జరుగుతున్న వేళ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి తనదైన శైలిలో స్పందించారు. 2027లో పాదయాత్ర చేపట్టనున్నట్టు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించిన సంగతి తెలిసిందే. కేటీఆర్ పాదయాత్ర చేస్తాననడంపై కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి సెటైర్లు వేశారు. పాదయాత్ర చేస్తే ఆయన ఆరోగ్యానికి మంచిదేనని వ్యాఖ్యానించారు. పాదయాత్రే కాదు, పరిగెత్తే యాత్రలు చేసినా కాంగ్రెస్ పార్టీకి వచ్చే నష్టమేమీ లేదని ఎద్దేవా చేశారు. గత పదేళ్లలో కేసీఆర్ కుటుంబం తెలంగాణను అడ్డగోలుగా దోచుకుందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. భద్రాచలం ఆలయ భూముల అంశాన్ని కూడా ఈ సందర్భంగా రేణుకా చౌదరి ప్రస్తావించారు. ఏపీలో విలీనమైన ఐదు పంచాయతీల్లోనే ఈ ఆలయ భూములు ఉన్నాయని, వాటిని తిరిగి తెలంగాణలో కలపాలని ఆమె కోరారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంతో మాట్లాడి ఈ సమస్యను సామరస్యంగా పరిష్కరించాలని ఆమె సూచించారు. రాజ్యసభలో అమరావతిని ఉద్దేశించి తాను చేసిన 'కమరావతి' వ్యాఖ్యలపై చెలరేగిన దుమారానికి ఆమె వివరణ ఇచ్చారు. "గతంలో జగన్ అమరావతిని వ్యంగ్యంగా 'కమరావతి' అని పిలిచారు. నేను కేవలం ఆయన అన్న మాటలనే సభలో గుర్తు చేశాను తప్ప, నా సొంతంగా అన్నవి కావు" అని ఆమె స్పష్టం చేశారు.

## భూ పరిపాలనకు
# కొత్త దిక్సూచి
# భూభారతి

- ఏడాదిలో 5కోట్లకు పైగా భూభారతి పోర్టల్ సందర్శన
- 70 లక్షల మంది పోర్టల్ ద్వారా లాగిన్
- 3.80 లక్షల మందికి పాస్‌బుక్‌లు జారీ
- పాతసర్వే పద్దతులకు స్వస్తి- రోవర్లతో సర్వే
- ప్రతి సర్వే నెంబర్‌కు భూధార్
- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



## చరిత్రాత్మక చట్టానికి
# రేపటితో ఏడాది పూర్తి



**హైదరాబాద్, ఏప్రిల్ 13 :**

ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో కుప్పకూలిన రెవెన్యూ వ్యవస్థను గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో పునర్నిర్మిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. భూహక్కుల పరిరక్షణ, పారదర్శకత, అవినీతి రహిత సేవలు సామాన్యుడికి సులభంగా అందేలా గత ఏడాది రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం తెలంగాణ చరిత్రలో కీలక సంస్కరణగా నిలుస్తోందన్నారు. ఈనెల 14వ తేదీతో భూభారతి చట్టం అమలులోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా సోమవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి గారు అధికారులతో భూభారతి చట్టంపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇది కేవలం ఒక చట్టానికి ఏడాది పూర్తైన సందర్భం మాత్రమే కాదని, తెలంగాణ రాష్ట్రంలో భూహక్కుల రక్షణకు ప్రారంభమైన కొత్త శకానికి నాందిపలికిన రోజని వ్యాఖ్యానించారు. భూభారతి చట్టానికి ముందు ఆ తర్వాత ఉన్న పరిస్థితులపై అధికారులతో చర్చించారు. ఈ చట్టం తీసుకువచ్చే నాటికి ధరణి పోర్టల్ వల్ల తెలంగాణ ప్రజానీకం ఎదుర్కొన్న పరిస్థితులను ఈ సందర్భంగా మంత్రిగారు గుర్తు చేశారు. 'నాటి పరిస్థితిని పూర్తిగా మార్చాలన్న సంకల్పంతో పారదర్శకత, బాధ్యతాయుత, వేగం అనే మూడు ప్రధాన సూత్రాలతో రెవెన్యూ వ్యవస్థను ప్రజలకు చేరువచేస్తున్నాం. ఈ క్రమంలోనే చారిత్రాత్మకమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చాం. ఈ చట్టం రాష్ట్రంలోని భూ పరిపాలనను పారదర్శకంగా సులభంగా మార్చింది. బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో సరైన విధివిధానాలు లేకుండా తీసుకొచ్చిన 2020 ఆర్వోఆర్ చట్టం, ధరణి పోర్టల్ వల్ల లక్షలాది మంది ప్రజలు తమ భూముల హక్కుల విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భూమి తమదే అయినప్పటికీ హక్కులను నిరూపించుకునేందుకు అధికారుల, కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేది. ఆనాటి పరిస్థితులను చూసి అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో కలుపుతామని ఇచ్చిన మాటను నిలబెట్టుకొని గత ఏడాది ఏప్రిల్ 14న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి రోజున గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి చేతుల మీదుగా భూభారతి పోర్టల్‌ను ఆవిష్కరించుకున్నాం. తెలంగాణ రైతాంగానికి భూ భద్రత కల్పించడంలో భూభారతి ఒక బలమైన ఆయుధంగా మారింది. భూ వివాదాలకు చరమగీతం పాడుతూ, సామాన్యుడికి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగే తిప్పలు తగ్గించడంలో ఈ ఏడాది కాలం ఒక గొప్ప ముందడుగుగా నిలిచింది. ఈ 12 నెలల కాలంలో భూభారతి పోర్టల్ పాత చిక్కుముడులను విప్పడంలో కీలక పాత్ర పోషించింది. ఈ పోర్టల్ ప్రారంభించిన ఏడాదిలోపే 5.20 కోట్లకు పైగా ప్రజలు ఈ పోర్టల్‌ను సందర్శించారు. సుమారు 67 లక్షల మంది పోర్టల్ ద్వారా లాగిన్ అయ్యారు. ప్రజల కోసం రెవెన్యూ శాఖ లో గణనీయమైన మార్పులు తెస్తున్నాం. రైతులకు పారదర్శకంగా సులభతరమైన సేవలు అందించడానికి రెవెన్యూ, సర్వే, స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ విభాగాలను ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చి కేంద్ర ప్రభుత్వం సంస్థ ఎన్.ఐ.సి.తో కలిసి రూపొందించిన ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్‌ను ఈనెల 2వ తేదీ నుంచి ఐదు జిల్లాల్లోని ఐదు మండలాల్లో ప్రయోగాత్మకంగా ప్రారంభించడం జరిగింది. ఇక్కడ ఎదురయ్యే మంచి చెడులను పరిగణనలోకి తీసుకొని అవసరమైన మార్పులు చేర్పులు చేసి వచ్చే నెలలో జిల్లాకు ఒక మండలంలో ప్రారంభిస్తాం. ఈ ఐదు మండలాల్లో కూడా ప్రతి సర్వే నెంబరుకు భూధార్ నెంబర్‌ను కేటాయిస్తాం. రాష్ట్రంలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న సంకల్పంతో మా ప్రభుత్వం పనిచేస్తోంది. రాష్ట్రంలో నిజాం కాలం నుంచి 378 గ్రామాలను నక్షాలు లేవు. ఇందులో ఐదు గ్రామాలలో రీ సర్వే పూర్తి చేసి భూదార్ నెంబర్ కేటాయించాం. మిగిలిన 373 గ్రామాల్లో రోవర్స్ వంటి ఆధునిక సర్వే సాంకేతికతను ఉపయోగించి రీసర్వే పనులు కొనసాగిస్తున్నాం. జిల్లాకు 70 రెవెన్యూ గ్రామాలను గుర్తించి సర్వే చేపట్టబోతున్నాం. సర్వే అనంతరం హద్దులను గుర్తించి భూధార్ నెంబర్ ఇస్తాం. ఈ విధంగా రాష్ట్ర వ్యాప్తంగా దశల వారీగా సర్వే నిర్వహించాలని నిర్ణయించాం. తెలంగాణ ప్రాంతంలో 1948 నాటికి సుమారు 40 లక్షల సర్వేనెంబర్లు వినియోగంలో ఉండగా అప్పటి నుంచి ఇప్పటివరకు ఈ 77 సంవత్సరాలలో 2కోట్ల 29 లక్షలకు చేరాయి. వీటన్నింటికీ భూధార్ నెంబర్ ఇవ్వడానికి ప్రణాళికలు తయారుచేస్తున్నాం. భూ సర్వేకు అవసరమైన సిబ్బందిని సమకూర్చుకోవడం జరిగింది. శిక్షణ ఇచ్చి 5,520 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లకు లైసెన్స్‌లు జారీ చేశాం. భూవిస్తీర్ణాన్ని బట్టి ప్రతి మండలానికి 4 నుంచి 6గురు సర్వేయర్లను నియమించాం. రాష్ట్రంలోని 10,984 రెవెన్యూ గ్రామాలను క్లస్టర్లుగా విభజించి జీపీవోలను నియమించడం జరిగింది. గొలుసులు, కర్రలు, క్రాస్ స్టాఫ్, మెజరింగ్ టేప్ వంటి పాత సర్వే పరికరాలకు స్వస్తి చెప్పి అత్యాధునిక యంత్రాలు, సాంకేతిక పరిజ్ఞానం వీలైనంత వరకు వినియోగించుకుంటున్నాం. ఇప్పటికే 411 రోవర్లను కొనుగోలు చేశాం. త్వరలో మరో 400 కొనుగోలు చేయబోతున్నాం. భూ భారతి పోర్టల్ ప్రారంభించిన గత ఏడాది ఏప్రిల్ 14 నుంచి ఇప్పటి వరకు 3.80 లక్షల పాస్ బుక్ లు జారీచేశాం."అని వివరించారు

# స్వర్ణ నారావారిపల్లె అభివృద్ధి నమూనాలో స్వర్ణ చంద్రగిరి

- వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం
- యూరియా వినియోగాన్ని తగ్గిస్తూ ప్రకృతి వ్యవసాయంపై ప్రోత్సాహం
- మత్స్యకారులకు జీవనోపాధి కోసం చంద్రగిరి పరిధి చెరువుల అభివృద్ది
- అధికారులతో సమీక్షలో కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ ఆదేశం



**తిరుపతి,ఏప్రిల్13 :**

స్వర్ణ నారావారిప్లలె అభివృద్ధి నమూనాను ఆదర్శంగా తీసుకొని, స్వర్ణ చంద్రగిరి ప్రాంతాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడానికి జిల్లా అధికారులు ప్రణాళికాబద్ధంగా త్వరితగతిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో, స్వర్ణ చంద్రగిరి అభివృద్ధి అంశంపై తిరుపతి ఆర్డీవో రామ్మోహన్, స్వర్ణ చంద్రగిరి ప్రత్యేక అధికారి మరియు జిల్లా పంచాయతీ అధికారి సుశీల దేవి,ఇతర శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ నూతన పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. యూరియా వినియోగాన్ని తగ్గిస్తూ ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని, చిరుధాన్యాల సాగుపై రైతులను ఆకర్షిస్తూ పీఎండీఎస్ కిట్లను అందించాలని తెలిపారు. రైతుల ఆదాయాన్ని పెంచేందుకు పాల ఉత్పత్తి అభివృద్ధి, రైతు బజార్ల ఏర్పాటు వంటి చర్యలు చేపట్టాలని అన్నారు. ఉద్యానవన రంగంలో మామిడి తోటల అభివృద్ధికి మ్యాంగో ఫ్రూట్ కవర్ల వినియోగంపై అవగాహన కల్పించాలని సూచించారు. చంద్రగిరి పరిధిలోని చెరువులను గుర్తించి, మత్స్యకారులకు జీవనోపాధి కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యా రంగంలో డిజిటల్ ఎడ్యుకేషన్‌ను బలోపేతం చేయాలని, పాఠశాలలలో పెండింగ్ లో పనులను సమర్ధవంతంగా అమలు చేయాలని, 'మనబడి ? మన భవిష్యత్తు' కార్యక్రమం కింద పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రణాళికను పటిష్టంగా అమలు చేయాలన్నారు. సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం, ఇంప్రూవ్‌మెంట్ ప్యానెల్‌లు ఏర్పాటు చేయడం, విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు, యోగా తరగతులు నిర్వహించడం వంటి చర్యలు చేపట్టాలని తెలిపారు. స్వర్ణ చంద్రగిరిలో ప్రతి ఇంటికి రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థలు ఏర్పాటు చేయాలని, అర్హులైన వారికి గృహాలు మంజూరు చేయాలని సూచించారు. జల జీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి తాగునీటి కనెక్షన్ అందించాల్సిందిగా చెప్పారు. పశువైద్య అధికారులు పశువులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు అందజేశారు. గేదెలు, ఎద్దులు, మేకలు, గొర్రెలకు వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరిగింది. అలాగే కీటకనాశన మందులు పంపిణీ చేసి పశువులను వ్యాధుల నుండి రక్షించే చర్యలు చేపట్టాలన్నారు. పశుసంవర్ధక శాఖ ద్వారా అందిస్తున్న పథకాలు, సబ్సిడీలు, బీమా సదుపాయాలపై రైతులకు వివరాలు తెలియ చేయాలన్నారు. ఆధునిక పద్ధతుల్లో పశుపోషణ చేయడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని సూచించారు. శిబిరంలో పాల్గొన్న రైతులు పశువుల సంరక్షణకు సంబంధించిన సందేహాలను నిపుణులను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఈ శిబిరం ద్వారా పశువుల ఆరోగ్య పరిస్థితి మెరుగుపడటంతో పాటు రైతులకు ఉపయోగకరమైన సమాచారం అందించాలని తెలిపారు. సంజీవని ప్రాజెక్టుకు సంబంధించిన ప్రతిపాదనలు పంపాలని, ఏబిహెచ్ఏ నమోదును 100శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల భవనాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, పోషణ్ 2.0 పథకంపై అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల ద్వారా యువతకు శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. ఎంపీడీవోలు యూన్ఫి÷డ్ ఫ్యామిలీ సర్వేను పూర్తి చేయాలని, ప్రతి ఒక్కరికీ ఆధార్, జనన ధృవపత్రాలు అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ కింద స్వర్ణ చంద్రగిరి అభివృద్ధికి సంబంధించిన పనులను పూర్తి చేయాలని, జిల్లా అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి అభివృద్ధి సాధించేందుకు కృషి చేయాలని తెలిపారు. అన్ని శాఖ ల వారు అందరూ సమన్వయంతో వారికి కేటాయించిన విధులను నిర్దేశిరచిన సమయంలోపల పూర్తి చేయాలని సూచించారు. అనంతరం భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో నారీ శక్తి వందన సమ్మేళనానికి సంబంధించిన గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు ప్రసంగిస్తున్న సందేశాన్ని వర్చువల్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. సమావేశంలో డి ఈ ఓ కుమార్, సి పి ఓ రాజశేఖర్, ద్వామా పి డి శ్రీనివాసరావు, డి ఆర్ డి ఏ పి డి శోభన్ బాబు, డి ఎమ్ అండ్ హెచ్ ఓ బాలకృష్ణ నాయక్,వ్యవసాయ శాఖ అధికారి ప్రసాద రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల అధికారులు పాల్గొన్నారు.

Crime News
ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక
సోమవారం ఏప్రిల్ 13 2026
epaper.thecrimenews.com


## కమీషన్ల కోసం వంతెన నిర్మాణ పనులు
# అడ్డుకున్న ఎమ్మెల్యే




**మంచిర్యాల, ఏప్రిల్ 13:** ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు స్వార్థ ప్రయోజనాల కోసం మంజూరు అయినా మంచిర్యాల - అంతర్గాం గోదావరి పై వంతెన నిర్మాణ పనులు రద్దు చేశారని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి పేర్కొన్నారు. సోమవారం గోదావరి పై వంతెన నిర్మించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో మంచిర్యాల పట్టణం ఐబీ చౌరస్తాలో చేపట్టిన ధర్నా కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నాగునూరి వెంకటేశ్వర్ గౌడ్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘునాథ్ గారు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రతిపాదించిన స్థలంలోనే గోదావరి పై వంతెన నిర్మించాలని డిమాండ్ చేశారు. ఇక్కడ వంతెన నిర్మిస్తే బస్ లో వెళ్లే పేద ప్రజలకు డబ్బులు ఆదా అవుతాయని అన్నారు. ఇక్కడ వంతెన నిర్మించకపోవడం వల్ల ఏడాదిలో 80 నుండి 100 కోట్ల రూపాయల వరకు ప్రజల పై భారం పడుతుందని అన్నారు. మాజీ ఎమ్మెల్యే పది సంవత్సరాలు వంతెన నిర్మాణం చేపట్టకుండా కాలయాపన చేస్తే ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ఎమ్మెల్యే తన స్వార్థ ప్రయోజనాల కోసం కమిషన్లకు కక్కుర్తి పడి ఇక్కడ వంతెన నిర్మించకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ప్రజలకు ఉపయోగపడే మంచిర్యాల- అంతర్గం మధ్య వంతెన నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుర్గం అశోక్, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, ఎనగందుల కృష్ణ మూర్తి, జోగుల శ్రీదేవి, పట్టి వెంకట కృష్ణ, కమలాకర్ రావు, కోడి రమేష్, కస్తూరి నాగరాజు, బోట్ల అనిత తదితరులు పాల్గొన్నారు

# యువకుడి మృతి పై పోలీసుల నిర్లక్ష్యం...


- బాధిత కుటుంబ సభ్యులు, ఆదివాసీ సంఘం నాయకుల ఆరోపణ
- కాటారం ప్రధాన కూడలిలో ఆందోళన



**భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 13:** కాటారం మండల కేంద్రానికి సమీపంలోని జెన్ కో పంప్ హౌస్ వద్ద గత మర్చి 1న అనుమానస్పదంగా మృతి చెందిన పోలం రాజేందర్ కేసు విషయంలో పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని బాధిత కుటుంబ సభ్యులు, ఆదివాసీ సంఘం నాయకులు ఆరోపించారు. కాటారం ప్రధాన కూడలిలో సోమవారం పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. జాతీయ రహదారి పై బైఠాయించి పోలీసుల తీరుపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆదివాసీ హక్కుల పోరాట సమితి నాయకులు మాట్లాడారు. గత మర్చి ఒకటో తేది రాత్రి సమయంలో మహాదేవపూర్ మండలానికి చెందిన పోలం రాజేందర్ బైక్ పై కాటారం వైపుగా వస్తూ జెన్ కో పంప్ హౌస్ సమీపంలో రహదారిని అనుకోని ఉన్న పంప్ హౌస్ కుండిలో పడిపోయి అనుమానస్పదంగా మృతి చెందినట్లు తెలిపారు. రాజేందర్ మృతి పై కేసు నమోదు చేసిన పోలీసులు ఇప్పటి వరకు పూర్తి స్థాయి విచారణ చేపట్ట లేదని ఆరోపించారు.. రాజేందర్ మృతి పై తమకు అనేక అనుమానాలు ఉన్నాయని పోలీసుల దృష్టికి తీసుకెళ్లినప్పటికి పట్టించుకోవడం లేదని, కావాలని జాప్యం చేస్తున్నారని పేర్కొన్నారు. ఆదివాసీ బిడ్డ మృతి పై పోలీసులకు ఎందుకు ఇంత నిర్లక్ష్యం అని ప్రశ్నించారు. రాజేందర్ మృతి ముమ్మాటికీ హత్యనే అని, సంఘటన స్థలంలో ఆధారాలు పక్కాగా ఉన్నాయని ఆదివాసీ సంఘం నాయకులు తెలిపారు. పోలీసు ఉన్నతధికారులు లోతుగా విచారణ జరిపించి నిందితులను కఠినంగా శిక్షించాలని లేకుంటే న్యాయం జరిగే వరకు పెద్ద ఎత్తున ఆందోళనలు, రాస్తా రోకోలు చెప్పాడుతామని హెచ్చరించారు.

ఆదివాసీ సంఘం నాయకుల ఆందోళన సుమారు రెండు గంటల పాటు జరగడంతో పెద్ద ఎత్తున ట్రాఫిక్ నిలిచిపోయింది. పోలీసులు చేరుకొని ఆందోళనకారులను చెదారగొట్టారు. ఈ ఆందోళనలో ఆదివాసీ సంఘం నాయకులు సుంకరి మల్లేష్, రాజేందర్, బాధిత కుటుంబ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## మాజీ కౌన్సిలర్ నలుబోల సత్యనారాయణ మృతి



**హనుమకొండ ఏప్రిల్ 13 :** హనుమకొండ కొత్తూరుజెండాకు చెందిన మాజీ కౌన్సిలర్ నలుబోల సత్యనారాయణ(74) గుండెపోటు హైదరాబాద్‌లో మృతి చెందారు. ఈ సందర్భంగా ఆయన మృతదేహానికి కార్పొరేటర్ నెక్కొండ కిషన్, మాజీ కార్పొరేటర్లు తాడిశెట్టి విద్యాసాగర్, చీకటి ఆనంద్, ఉడుతల సారంగపాణి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన కొడుకు, కూతురు ఉన్నారు.

## విద్యార్థుల సమస్యలను పరిష్కరించకపోతే విద్యార్థి ఉద్యమాలు చేస్తాం

### - ఏబీవీపీ రాష్ట్ర వనవాసి కో కన్వీనర్ పరశురామ్



**సిద్దిపేట ఏప్రిల్ 13 :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ సిద్దిపేట శాఖ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా రాష్ట్ర వనవాసి కో కన్వీనర్,సిద్దిపేట నగర కార్యదర్శి పరశురామ్ మాట్లాడుతు పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉచితంగా ఉన్నత విద్యను అందించాలనే సదుద్దేశంతో తీసుకొచ్చిన ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ఎత్తివేసేందుకు కుట్ర పన్నుతుందని ఆరోపించారు. 10000 కోట్ల రూపాయల బకాయిలు విడుదల చేయడం లేదన్నారు.ఎస్సీ ఎస్ టి ,బీసీ వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్య అనేది అందని ద్రాక్షగానే మిగలడం జరుగుతుం దన్నారు. విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా భారీ స్థాయిలో విద్యార్థి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నగర ఉపాధ్యక్షుడు లోకేష్,సంయుక్త కార్యదర్శి రాకేష్,యోగేష్ ,హాస్టల్ కో కన్వీనర్ తరుణ్,పాల్గొన్నారు

# ఆసరా కోసం... ఆశగా

## కృత్రిమ కాలుతో ప్రజావాణికి దివ్యాంగుడు



**మంచిర్యాల, ఏప్రిల్ 13:** రెక్కాడితే డొక్కాడని కుటుంబం ఆయనది. అకస్మాత్తుగా అనారోగ్యం సోకగా వైద్యులు ఒక కాలు పూర్తిగా తొలగించారు. దీంతో ఆ కుటుంబం జీవనాధారం అస్తవ్యస్తంగా మారింది. మంచిర్యాల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీరాంపూర్ కు చెందిన కన్నూరి రాకేష్ ఆటో నడుపుతూ జీవనం సాగించాడు. నాలుగు సంవత్సరాల క్రితం ఇన్ఫెక్షన్ రావడంతో వైద్యులు ఒక కాలు తొలగించారు. దీంతో సోమవారం తనకు వికలాంగుల పింఛన్ ఇవ్వాలని కృత్రిమ కాలు తో కలెక్టరేట్ కు వచ్చి వినతి పత్రం అందజేశారు. పదేపదే వినతలు అందజేస్తున్నానని బాధితుడు పేర్కొన్నారు. ఈసారైనా కలెక్టర్ సార్ స్పందించి వికలాంగుల పింఛను ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు.

## రాష్టంలో ప్రజా పాలన కాదు..రాక్షస పాలన

### - మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు




**సిద్దిపేట ఏప్రిల్ 13 :** సిద్దిపేట పట్టణంలోని ముస్తాబాద్ చౌరస్తా విద్యుత్ డివిజన్ కార్యాలయం వద్ద తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మెకి సంఘీభావం తెలిపారు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాలకు హామీలు ఇచ్చి రెండున్నర ఏం లో అయినా కూడా హామీలు నెరవేర్చడం లేదన్నారు .26 వేల మందికి ఆర్డినెస్ గుర్తించి వేతనాలు కెసిఆర్ పెంచారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు ఆర్టిసన్స్ ఎంప్లాయిస్ ను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తిస్తామన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక చాలామందికి ఉద్యోగాలు ఇస్తామని మోసం చేశారన్నారు. అంగన్వాడికి 18వేలు ఇచ్చి రిటైర్మెంట్ అయితే రెండు లక్షలు ఇస్తామన్నారు అడుగుతే పోలీసులతో దాడి చేస్తున్నారు. అన్నారు రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు చేస్తున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని విమర్శించారు ఇది ప్రజా పాలన కాదు రాక్షస పాలన రాష్ట్రంలో కొనసాగుతుందన్నారు. ముఖ్యమంత్రి వెంటనే ఆర్టిజెన్స్ ఎంప్లాయిస్ చర్చకు పిలవాలి అని డిమాండ్ చేశారు. హైకోర్టులో స్టే వచ్చిన ఆర్టిసన్స్ ఎంప్లాయిస్ కు జీతం పెంచారు కేసీఆర్ అన్నారు. హామీలు నెరవేర్చకపోతే బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని డిమాండ్ చేశారు

## మేరా యువ భారత్‌కు సిద్దిపేట విద్యార్థిని టి .సౌమ్య ఎంపిక




**సిద్దిపేట, ఏప్రిల్ 13 :** సిద్దిపేట ప్రభుత్వ కళాశాల ( అటామానస్) విద్యార్థిని, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ టి. సౌమ్య మరోసారి ప్రతిభ కనబరిచింది. దేశవ్యాప్తంగా నిర్వహించిన “మై భారత్ బడ్జెట్ ూబవర్ 2026” కార్యక్రమంలో పాల్గొన్న 12 లక్షల మంది యువతలో సౌమ్య ఎంపిక కావడం జరిగింది దఈ సందర్భంగా, భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీతో వర్చువల్ డైలాగ్‌లో పాల్గొనే అరుదైన అవకాశం సౌమ్యకు లభించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి. సునీత, వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి అయోధ్య రెడ్డి మరియు అధ్యాపకులు, చీూ ప్రోగ్రాం ఆఫీసర్లు విద్యార్థులు సౌమ్యను అభినందించారు.

## కలెక్టర్ కు వినతిపత్రం అందజేత



**భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 13 :** ఉద్యోగుల సమస్యలపై ఈ నెల 17న భోజనం సమయంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు టీజీజేఏసీ నేతలు తెలిపారు. కలెక్టర్ రాహుల్ శర్మకు సోమవారం టీజీజేఏసీ నాయకులు వినతి పత్రంను అందజేశారు. ఉద్యోగుల దీర్ఘకాలిక పెండింగ్లో ఉన్న ప్రధాన సమస్యల పరిష్కారం కోసం పలు రకాల నిరసనల రూపంలో ప్రభుత్వానికి తెలియజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీజీవో అధ్యక్షురాలు విజయలక్ష్మి, టీఎన్జీవో అధ్యక్షుడు బూరుగు రవి కుమార్ తదితరులు ఉన్నారు.

# ఒంటరి వృద్ధురాలిపై దాడి

- రోకలిబండతో బాదిన దుండుగులు
- బంగారం దోచుకుని పరార్



**కామారెడ్డి,ఏప్రిల్13 :** కామారెడ్డి జిల్లాలోని భిక్కనూరు మండల కేంద్రంలో జరిగిన దారుణ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఇంట్లోకి చొరబడి ఓ వృద్ధురాలిపై రోకలిబండతో దాడి చేసి, ఆమె బంగారు ఆభరణాలను అపహరించిన ఘటన ప్రజలను భయభ్రాంతులకు గురి చేసింది. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భిక్కనూరు మండల కేంద్రంలో నివసిస్తున్న ఓ వృద్ధురాలు తన ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడ్డారు. ఆ సమయంలో ఆమెపై అకస్మాత్తుగా దాడికి పాల్పడ్డారు. దాడికి రోకలి బండను ఉపయోగించినట్లు సమాచారం. ఈ దాడిలో వృద్ధురాలు తీవ్రంగా గాయపడింది. దాడి సమయంలో ఆమె అరుస్తూ సహాయం కోరినప్పటికీ, దుండగులు ఆమె బంగారు ఆభరణాలను బలవంతంగా లాక్కొని పరారయ్యారు. వాటి విలువ ఎంతన్నది పూర్తిగా నిర్ధారణ కాలేదు. ఈ ఘటనలో వృద్ధురాలి తలకు తీవ్ర గాయాలైనట్లు వైద్యులు తెలిపారు. రక్తస్రావం అధికంగా ఉండటంతో స్థానికులు వెంటనే స్పందించి ఆమెను సమీప ఆస్పత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అందించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిపై వైద్య బృందం నిరంతరం పర్యవేక్షిస్తోంది. ఈ దారుణ ఘటనతో భిక్కనూరు ప్రాంత ప్రజల్లో భయాందోళన నెలకొంది. వృద్ధురాలిపై ఇంతటి క్రూరమైన దాడి జరగడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దుండగులు ముందుగా ఇంటి పరిస్థితిని గమనించి, ఎవరు లేని సమయం చూసి లోపలికి చొరబడినట్లు పోలీసులు భావిస్తున్నారు. బంగారు ఆభరణాల సమాచారం ముందుగానే తెలిసి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. ఈ దాడి పథకం ప్రకారం జరిగిందా లేదా అకస్మాత్తుగా జరిగిన దోపిడీనా అనే కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు. ససమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు వేగవంతం చేశారు. ఈ ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజ్‌ను సేకరించి, అనుమానితులను గుర్తించడానికి చర్యలు చేపట్టారు. స్థానికుల నుంచి కూడా సమాచారం సేకరిస్తున్నారు. పోలీసులు ఈ ఘటనను సీరియస్‌గా తీసుకుని, దోషులను త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు.

# విషగుళికలు తిని చిన్నారి మృతి

**ములుగు,ఏప్రిల్13 :** ములుగు జిల్లాలో తీవ్ర విషాదం నెలకొంది. కోతుల బెడద తప్పించుకోవడానికి పెట్టిన విషగుళికలు తిని నాలుగేళ్ల బాలుడు మరణించాడు. వివరాల్లోకి వెళ్తే.. ములుగు జిల్లా గోవిందరావుపేటలోని కోతుల బెడద ఎక్కువగా ఉంది. దీంతో కోతులను చంపేందుకు అంగన్‌వాడీ కేంద్రంలోని నర్సరీ ప్రాంతంలో గ్రామ పంచాయతీ సిబ్బంది విషగుళికలను పెట్టారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్న పిల్లలకు ఇచ్చే బాలామృతంలో వాసన లేకుండా ఉండే విష గుళికలను కలిపి పెట్టారు. ఎన్టీఆర్ నగర్‌కు చెందిన ఆర్‌ఎంపీ వైద్యుడు శ్రవణ్ కుమారుడు హర్షిత్ నందన్ (4) ఆదివారం సాయంత్రం స్నేహితులతో ఆడుకుంటూ అంగన్‌వాడీ కేంద్రం సమీపంలోకి వెళ్లాడు. ఆ సమయంలో విష గుళికలు కలిపిన బాలామృతం చూశాడు. దాన్ని తినేశాడు. అనంతరం అస్వస్థతకు గురవ్వడంతో గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ములుగు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో వరంగల్ ఎంజీఎం తరలించారు. అక్కడే చికిత్స పొందుతూ హర్షిత్ సోమవారం తెల్లవారుజామున మృతిచెందాడు.

# అభివృద్ధే ప్రధాన ధ్యేయం




**మంచిర్యాల, ఏప్రిల్ 13 :** మంచిర్యాల కార్పొరేషన్ అభివృద్ధి ప్రధాన ధ్యేయం అని మేయర్ మధుకర్ పేర్కొన్నారు. సోమవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో స్పెషల్ డ్రైవ్ లో భాగంగా 25వ డివిజన్ లో పర్యటించారు. డివిజన్ లో సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని పేర్కొన్నారు. కార్పొరేషన్ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. కార్పొరేషన్ లోని ప్రతి డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని స్థానిక ప్రజలు సద్వినియోగం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 25వ డివిజన్ కార్పొరేటర్ తోట రజిత శ్రీనివాస్, మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ ఆఫీసర్ ,అధికారులు, సిబ్బంది , స్థానిక ప్రజలు పాల్గొన్నారు

# ప్రమాదాల సమయంలో గోల్డెన్ అవర్‌ను వినియోగిస్తే ప్రాణాలు కాపాడవచ్చు

● ప్రమాద బాధితులను ఆసుపత్రికి తరలిస్తే రూ.25 వేల ప్రోత్సాహకం ● గోల్డెన్ అవర్‌లో చికిత్సకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ● ప్రైవేట్ ఆసుపత్రుల్లో రూ.1.5 లక్షల వరకు ఉచిత చికిత్స ● రోడ్డు భద్రత నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత ● సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలో నిర్వహించిన ఏరైవ్ - ఏలైవ్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష









**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ప్రమాదాల సమయంలో గోల్డెన్ అవర్‌ను సద్వినియోగం చేసుకుంటే ప్రాణాలను రక్షించవచ్చని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలో నిర్వహించిన ఏరైవ్ - ఏలైవ్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ హిట్ అండ్ రన్ కేసులు, ఇతర రోడ్డు ప్రమాదాల్లో బాధితులకు ప్రభుత్వం రూ.2 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నదని తెలిపారు. గత సంవత్సరం జిల్లాలో సుమారు 30 మంది బాధితులకు ఈ సహాయం అందించినట్లు పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు బాధితులను ఆసుపత్రికి తరలిస్తే పోలీస్ కేసుల్లో చిక్కుకుంటామనే అపోహలు ప్రజల్లో ఉన్నాయని, అలాంటి భయాలు అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రమాద బాధితులను ఆసుపత్రికి తరలించిన వారికి రహ వీర్ పథకం క్రింద రూ.25 వేల ప్రోత్సాహకం అందజేయనున్నట్లు తెలిపారు. ప్రమాదం జరిగిన తర్వాత మొదటి గంట గోల్డెన్ అవర్‌గా ఉండి, ఈ సమయంలో సరైన వైద్యం అందిస్తే ప్రాణాలను కాపాడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. గోల్డెన్ అవర్‌లో చికిత్స అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో కూడా ప్రమాద బాధితులకు రూ.1.5 లక్షల వరకు ఉచిత చికిత్స అందించనున్నట్లు వెల్లడించారు. ఈ పథకాలు త్వరలో అమల్లోకి రానున్నాయని తెలిపారు. రోడ్డు మీద ప్రయాణించే ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదానికి దారితీస్తుందని హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్, అతివేగం, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం వంటి ప్రమాదకర అలవాట్లను పూర్తిగా నివారించాలని సూచించారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ ప్రతి ఇంటిలో పిల్లలకు రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన కల్పించాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పోలీస్ శాఖ నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ భషిరోద్దీన్, ట్రాఫిక్ ఏ. సి. పి. శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ శ్రీపాద రావు సేవలు మరువలేనివి

● రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్





**ధర్మపురి, ఎప్రిల్ 13, (ది క్రైమ్ న్యూస్):** స్వర్గీయ శ్రీపాద రావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేసిన సేవలు మరువలేనివని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సోమవారం స్వర్గీయ శ్రీపాదరావు 27వ వర్ధంతి సందర్భంగా జగిత్యాల జిల్లా ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలవేసి మంత్రి లక్ష్మణ్ కుమార్ నివాళ్లులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ మారుమూల మంథని ప్రాంతంలోని ధన్వాడ గ్రామంలో జన్మించిన శ్రీపాద రావు ధన్వాడ సర్పంచ్ గా, మంథని సమితి ప్రెసిడెంట్ గా, మంథని ఎమ్మెల్యేగా సేవలు అందించారని మంత్రి అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గా పనిచేసి స్పీకర్ పదవికి వన్నెతెచ్చిన గొప్ప నేత శ్రీపాద రావు అని అన్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా అందరితో కలివిడిగా ఉంటూ శ్రీపాద రావు అజాత శత్రువుగా పేరు తెచ్చుకున్నారని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. తండ్రికి తగ్గ తనయుడిగా రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు రాజకీయాల్లో రాణిస్తున్నారని మంత్రి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. శ్రీపాదరావు వర్ధంతి సందర్భంగా ధర్మపురి ప్రజల పక్షాన వారికి నివాళులు అర్పిస్తున్నట్టు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్ తో పాటు ధర్మపురి మున్సిపల్ కౌన్సిలర్లు, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ లేక సేవల్లో జాప్యం ఇబ్బందుల్లో ప్రజలు

● ప్రజలకు అనుకూలంగ ఉండే అధికారులను నియమించాలి ● ప్రజాప్రతినిధులకు మాట వినకపోతే అధికారులను బదిలి చేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేయద్దు ● రామగుండంలో తహసీల్దార్ ని నియమించలేని అధికారులు, ఉన్నట్టా లేనట్టా ● స్థానిక ప్రజలు, విద్యార్థులు ఉద్యోగులు, రైతుల ● జీవితాలతో చెలగాటం ఆడుతున్న అధికారులు, పాలకులు




**గోదావరిఖని ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** రామగుండం నియోజకర్గంలో రామగుండం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గత కొన్ని రోజుల నుండి లేకపోవడంతొ స్థానిక మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నరని జిల్లా కలెక్టర్ కి ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ ఏఐటియుసి కాంట్రాక్ట్ సంఘం అధ్యక్షులు ఎం.ఏ గౌస్ సోమవారం రోజున ఇచ్చిన వినతిపత్రం లో కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ రామగుండం తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ లేక ఇంకా ఇతర సిబ్బంది లీవులు పెట్టుకొని పోవడంవల్ల ప్రజలకు అందవల్సిన వివిధ రకాల సేవలు పూర్తిగా స్తంభించిపోయినాయని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో సుమారు రెండు లక్షల పైగా జనాభా కలిగి ఉన్నందున విద్యార్థులు, యువకులు, ఉద్యోగులు, మహిళలు వారి కుటుంభ సభ్యులకు వివిధ రకాల కులం, నివాసం, ఆధాయం ఓబిసి లాంటి ధ్రువీకరణ పత్రాలు అవసరం ఉన్నపటికీ వాటిని జరిచేసి సంతకాలు చేసే వారు లేక ముక్యంగా విద్యార్థుల జీవితాలను అంధకారంలో నెట్టిసిన పాలకులను, అధికారులను ఏమి చేయాలని వారు ప్రశ్నించారు. అలాగే యువత వివిధ ఉద్యోగాల కోసం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన (ఓ టి ఆర్) లో కులంకు సంబందించినది గ్రూప్ ఎడిట్ చేసుకోవాలని (టి జి ఎస్ పి ఎస్ సి) ఏప్రిల్ 10వ తేదివరకు తేది వరకు పొడగించిందని దానికి కోసం యువత కులం సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేసుకుంటే తహసీల్దార్ లేక పోవడంతో అవి జారిచేయక సుమారు రెండు వేల మంది యువత ఈ ప్రాంతంలో (ఓ టి ఆర్) వన్ టైం రిజిస్ట్రేషన్ చేసుకోలేక పోయారని, దాని వాళ్ళ యువత భవిష్యత్ నాశనం చేసిన పాలకులు పాపం ఉరికెపోదని వారు మండిపడ్డారు. తహసీల్దార్ లేక అర్ ఐ లు ఉండి లీవు లు పెట్టుకొని నాయబ్ తహసీల్దార్ డిప్యుటీషన్ చేసుకొని వెళ్లిపోవడంలో ఆంతర్యం ఏమిటని అధికారులు ఇక్కడి తహసీల్దార్ కార్యాలయంలో పని చేయాలంటే ఇక్కడి నియంత అయిన అధికార పార్టీ ప్రజాప్రతినిధులు ఇష్టానుసారంగా ప్రవర్తించడం వల్లే అధికారులు రావాలంటేనే జంకుతున్నారని ఆరోపించారు. పాలకులు చేయబట్టి విద్యార్థులు యువకులు, ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు ముఖ్యంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, వ్యవసాయ భూములు క్రయవిక్రయాలకు సంబంధించి రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సాధాబైనామలకు సంబంధించి క్లియరెన్స్ కోసం రెవెన్యూ అధికారులకు దరఖాస్తులు చూడాలని ఒక వైపు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేస్తే తహసీల్దార్ కార్యాలయంలో ఎవరు చూస్తారని రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. ఎంత మంది అర్హులైన వారు రేషన్ కార్డులు ధరఖాస్తులు చేసుకున్నారని అలాగే రేషన్ కార్డులో పేరు కొత్తగా పేరునమోదు తోగించుట సంబంధించి వాటిని కూడా పెండింగ్ లో ఉన్నాయని అవి కాకుండా షాదీ ముభారక్, కళ్యాణ లక్ష్మి పధకాలు కూడా కూడ పూర్తిగా పెండింగ్ లో ఉన్నాయని అగ్రహం వ్యక్తం చేసారు. ఇక ఇప్పటికైన ఇక్కడి ప్రజాప్రతినిధులు తమతీరు మార్చుకొని ప్రజలకు అనుకూలంగా ఉండే అధికారులను యుద్ధ ప్రతి నియమించాలి కని ప్రజాప్రాతిపదిక అధికారులను నియమించాలని, అలాకాకుండా ప్రజాప్రతినిధులకు అనుకూలంగా ఉండే అధికారులను నియమించుకొని వారి మాట వినకుంటే అప్పటికప్పడు బదిలి చేయడం అలవాటు అయిపోయిందని ఇలాంటి పద్ధతులు మానుకోవాలని హితువు పలికారు.

## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

- అదనపు కలెక్టర్ డి.వేణు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ధర్మారం మండలం కటికనపల్లి గ్రామానికి చెందిన ఎం.డి.ఖాసిం గ్రామ శివారులో సర్వే నెంబర్ 1211/2 లోని 14 గుంటల భూమి ఆన్ లైన్ లో వేరే పేరు మీద ఉందని, అది తమ పేరు పై మళ్లీ రిజిస్టర్ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ ధర్మారం కు రాస్తూ విచారణ చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన గందు రాజయ్య వీ.ఎస్.బి బ్రిక్స్ నుండి దుమ్ము ధూళి బూడిద తమ వ్యవసాయ భూమిలోకి వచ్చి కూరగాయల తోటలో పంట నష్టం కలుగుతుందని చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.జూలపల్లి మండలం కుమ్మంకుంట గ్రామానికి చెందిన తమ్మనేని మధుకర్ యాదవ్ తమకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లలో రేకుల షెడ్డు నిర్మాణానికి అనుమతించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పిడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీపాద రావు సేవలు మరువలేనివి....



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** స్వర్గీయ మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు సేవలు మరువలేనివని జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భూషణవేణ సురేష్ గౌడ్ అన్నారు. పెద్దపల్లి పట్టణంలో సోమవారం శ్రీపాద రావు 27వ వర్ధంతి నిర్వహించారు. శ్రీపాద రావు చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అన్నయ్య గౌడ్, సురేష్ గౌడ్ మాట్లాడుతూ సుధీర్ఘ కాలం పాటు రాష్ట్ర ప్రజల కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు శ్రీపాద రావు అని కొనియాడారు. అనంతరం పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు గుజ్జుల కుమార్, మంథని నర్సింగ్, తూముల సుభాష్ రావు, పాగాల శ్రీకాంత్, పూదరి మహేందర్, అమ్రేష్, నదీం, తిర్రి రాజు, నాంసాని శ్రీనివాస్, నాయకులు తాడూరి శ్రీమాన్, బూతగడ్డ సంపత్, కటికనపల్లి రవి, అమిరిశెట్టి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లాకు శ్రీపాదరావు పేరు పెట్టాలి



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** మాజీ స్పీకర్ దివంగత దుద్దిళ్ల శ్రీపాద రావు సేవలు చిరస్మరణీయమని, పెద్దపల్లి జిల్లాకు శ్రీపాదరావు పేరు పెట్టాలని ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కమ్మగోని చౌదరి గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కడార్ల శ్రీనివాస్ కోరారు. పెద్దపల్లి బస్టాండ్ కూడలి అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం శ్రీపాదరావు 27వ వర్ధంతిని నిర్వహించారు. శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంత అభివృద్ధికి శ్రీపాద రావు చేసిన కృషి అనన్య సామాన్యమని కొనియాడారు. శ్రీపాద రావు ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మొలుగూరి కమల్, సర్పంచ్ ఓదెల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి ప్రసాద్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి తిరుమలేశ్, నాయకులు కోల అనిల్, తమ్మడబోయిన రాజ్ కుమార్ యాదవ్, అరగొండ రాజ్ కుమార్, గడ్డం సాయి, చందా శంకర్, వెంకటేష్, విజయ్, సిరిసిల్ల శంకర్, ధర్గుల సతీష్, కనుకుంట్ల సదానందం, రామస్వామి, బాలసాని ప్రవీణ్ గౌడ్, ఆరే తిరుపతి, నితీష్, పూసాల మధు, తదితరులు పాల్గొన్నారు.

# చట్టసభలో మహిళా రిజర్వేషన్ బిల్లు హర్షణీయం

- బీజేపీ నాయకురాలు సోమారపు లావణ్య,



**గోదావరిఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** చట్టసభలో లో 33% మహిళల రిజర్వేషన్ ఒక అత్యంత అవసరమైన మరియు సముచితమైన నిర్ణయం. మన దేశంలో మహిళలు జనాభాలో సగానికి పైగా ఉన్నప్పటికీ, రాజకీయాల్లో వారి ప్రాతినిధ్యం చాలా తక్కువగా ఉంది. ఈ అసమానతను సరిచేయడానికి 33% రిజర్వేషన్ ఒక కీలక అడుగు. మహిళలు కేవలం కుటుంబ బాధ్యతలకే పరిమితం కాదు. వారు సమాజ నిర్మాణంలో, ఆర్థిక అభివృద్ధిలో, మరియు నిర్ణయాల తీసుకోవడంలో సమాన పాత్ర పోషించగలరు. పార్లమెంట్‌లో వారికి సరైన స్థానం కల్పిస్తే, మహిళల సమస్యలు మరింత సమర్థంగా పరిష్కారం పొందుతాయి. మెరుగైన పాలన అందించే దిశగా అడుగులు వేస్తారు అని బీజేపీ మహిళా నాయకురాలు సోమారపు లావణ్య అరుణ్ కొనియాడారు. ఈ బిల్ చట్ట సభల్లో బీజేపీ ఆధ్వర్యంలో ఈ నెల 13,14,15 తేదీలలో బిల్ ప్రవేశ పెట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు, మహిళ లందరూ మన దేశ ప్రధాని నరేంద్రమోదీ కి కృతజ్ఞతలు, ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నాం అన్నారు. ఏనో ఏళ్ల నుంచి ఏ రాజకీయ పార్టీ తీసుకొని నిర్ణయం బీజేపీ తీసుకోవడం గర్వంగా వుంది అని తెలియచేసారు.అదే విధంగా బీజేపీ రాష్ట్ర పార్టీ సూచనల మేరకు రాబోయే రిజర్వేషన్ బిల్ ప్రోగ్రామ్స్ లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు.

# వాహనదారులు సురక్షిత ప్రయాణంతో ఇంటికి చేరుకోవాలి







● పెద్దపల్లి డిసిపి బి.రామ్ రెడ్డి

**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** వాహనదారులు సురక్షిత ప్రయాణంతో ప్రాణాలతో ఇంటికి చేరుకోవాలని పెద్దపల్లి డిసిపి బి.రామ్ రెడ్డి ఆకాంక్షించారు. సోమవారం గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో ఇందిరా నగర్‌లో నిర్వహించిన అరైవ్ అలైవ్ అవగాహన కార్యక్రమంలో డిసిపి బి.రామ్ రెడ్డి, రామగుండం మేయర్ మహంకాళి స్వామి, ఏసిపి ఎం రమేష్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిసిపి బి.రామ్ రెడ్డి మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రజలు పోలీసులకు సహకరిస్తేనే మార్పు సాధ్యమని పేర్కొన్నారు. రామగుండం మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ గంజాయి వినియోగంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, యువత తప్పుడు మార్గంలో వెళ్లి కుటుంబాలను నష్టపరచవద్దని హితవు పలికారు. ఇందిరా నగర్, సంజయ్ గాంధీ నగర్ ప్రాంతాల్లో పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టి గంజాయిని నిర్మూలించాలని కోరారు. ఏసిపి ఎం.రమేష్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన ప్రమాదాలకు డ్రైవర్ల అజాగ్రత్తే కారణమని, వాహనాల్లో భారీ శబ్దంతో సంగీతం పెట్టడం వల్ల హారన్ వినిపించకపోవడం, వెనుక కూర్చున్న వారు హెల్మెట్ ధరించకపోవడం ప్రమాదాలకు దారి తీస్తున్నాయని హెచ్చరించారు. 46వ డివిజన్ పోలీస్ ఆఫీసర్ రమేష్ ఆధ్వర్యంలో అధికారులు, ప్రజలు రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎసఐ అనూష, బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ సిబ్బంది, 46వ డివిజన్ అధ్యక్షుడు అనిల్, స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం

**- యువ సంకల్ప ఫౌండేషన్ కోశాధికారి తుమ్మ వెంకటేశం**



**సుల్తానాబాద్, ఏప్రిల్ 13(ది క్రైమ్ న్యూస్):** "అన్నం పరబ్రహ్మ స్వరూపం" అనే నినాదంతో సమాజ సేవలో ముందుంటున్నామని యువ సంకల్ప ఫౌండేషన్ కోశాధికారి తుమ్మ వెంకటేశం అన్నారు. సోమవారం సుల్తానాబాద్ పట్టణంలోని మానసిక వికలాంగుల పునరావాస కేంద్రంలో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ పుట్టినరోజును పురస్కరించుకుని దివ్యాంగులైన చిన్నారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మ వెంకటేశం మాట్లాడుతూ.. పుట్టినరోజు వేడుకలను హంగులు, ఆడంబరాలకు పోకుండా, ఆకలితో ఉన్న వారికి కడుపునిండా భోజనం పెట్టాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. యువ సంకల్ప ఫౌండేషన్ ద్వారా నిరంతరం అభాగ్యులకు అండగా నిలుస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు దేశెట్టి రమేష్, సెంటర్ ఇన్చార్జి శ్రీనివాస్, సరస్వతి, కళ్యాణి ఇతర స్వచ్ఛంద కార్యకర్తలు పాల్గొన్నారు.

# దోనూర్ గ్రామంలో రోడ్డు భద్రత కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు





**ధర్మపురి, ఏప్రిల్ 13, (ది క్రైమ్ న్యూస్):** 99 రోజుల ప్రజా పాలనలో భాగంగా దోనూర్ గ్రామపంచాయతీలో సోమవారం రోడ్డు భద్రతపై అవగాహన అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎ. రాంనరసింహారెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ జి.మహేష్, ఎంపీడీవో రవీందర్, వెటర్నరీ డాక్టర్ వేణుగోపాల్, ఏఎంసీ వైస్ చైర్మన్ సంఘ నర్సింహులు, గ్రామ సర్పంచ్ పురుషోత్తం, ఉపసర్పంచ్ ప్రభాకర్ మరియు వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు రోడ్డు భద్రతపై ప్రజలకు విలువైన సందేశాలు అందించారు. ధర్మపురి సిఐ ఎ. రాం నరసింహారెడ్డి మాట్లాడుతూ హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం, అతివేగం నివారించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదని సూచించారు. గ్రామస్తులు అందరూ కలిసి రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటిస్తామని ప్రతిజ్ఞ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా రోడ్డు సేఫ్టీ కమిటీ ఏర్పాటు చేయబడిందని ఈ కమిటీలో సర్పంచ్‌తో పాటు వివిధ విభాగాల ఉద్యోగులు, మహిళలు కూడా సభ్యులుగా ఉండేలా ఏర్పాటు చేసినట్లు సిఐ పేర్కొన్నారు. తక్షణ చర్యగా గుంతలతో ఉన్న రహదారిపై రెండు ట్రాక్టర్ల మట్టిని పోసి రోడ్డును సరిచేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పురుషోత్తం మాట్లాడుతూ, 99 రోజుల ప్రజా పాలనలో భాగంగా రోడ్డు భద్రత కార్యక్రమం అయిన అరైవ్, అలైవ్ కోసం మా దోనూర్ గ్రామాన్ని ఎంపిక చేసినందుకు ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎ. రామ నర్సింహారెడ్డి కీ మరియు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి. మహేష్ కి గ్రామ ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటి నుంచి మా గ్రామంలో ఒక తీర్మానం చేస్తున్నట్లు గ్రామంలో మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు జాగ్రత్త పడాలని ఆయన సూచించారు. ఈ నిర్ణయాన్ని ఉల్లంఘించిన వారిపై తగిన చర్యలు తీసుకుంటాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గుట్టలను రక్షించాలి..

**- అక్రమ మట్టి తవ్వకాలపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**- ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన జాతీయ బీసీ సంఘం నేషనల్ కోఆర్డినేటర్ ఆకుల స్వామి వివేక్ పటేల్**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా సహజ వనరులైన గుట్టలను అక్రమార్కుల నుంచి రక్షించాలని జాతీయ బీసీ సంఘం నేషనల్ కోఆర్డినేటర్ ఆకుల స్వామి డిమాండ్ చేశారు. సోమవారం ప్రజావాణిలో అదరపు కలెక్టర్ దాసరి వేణుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్వామి వివేక్ పటేల్ మాట్లాడుతూ జిల్లాలో మట్టి మాఫియా ఆగడాలు మితిమీరిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలోని సహజ వనరులైన గుట్టలను, ఎల్లమ్మ గుట్టను అక్రమంగా తవ్వి మట్టిని తరలిస్తూ పర్యావరణానికి విఘాతం కలిగిస్తున్నారని మండిపడ్డారు. అధికారుల కళ్లముందే జిల్లా వ్యాప్తంగా గుట్టల కరిగిపోతున్నా, మైనింగ్ శాఖ పట్టించుకోకపోవడం వెనుక ఉన్న మర్మమేమిటని ప్రశ్నించారు. అక్రమ తవ్వకాలు జరుపుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. గుట్టలు అక్రమార్కుల ధనదాహానికి కరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని రోజులుగా అనుమతులు లేకుండానే, రాత్రీ పగలు తేడా లేకుండా వివిధ గ్రామాల శివారుల్లోని గుట్టల భూములను అక్రమార్కులు లక్ష్యం చేసుకొని కొల్లగొడుతున్నారని తెలిపారు. రేయింబవళ్లూ పొక్లెయిన్లు, పెద్ద యంత్రాలతో తవ్వుతూ టిప్పర్లు, టాక్టర్లు ద్వారా నిర్భయంగా రవాణా చేస్తున్నారన్నారు. మట్టి రవాణా చేయాలంటే క్యూబిక్ మీటర్ల చొప్పున ప్రభుత్వానికి నిర్ణీత రుసుం చెల్లించాలి. దరఖాస్తు ఆధారంగా రెవెన్యూ, గనులశాఖ అధికారులు పరిశీలించి అనుమతులు జారీ చేయాలి. కానీ జిల్లాలో ఇలాంటివేవీ అమలు కావడం లేదని, ఆయా గ్రామాల ప్రజలు మట్టి తవ్వకాలను అడ్డుకుంటున్న యంత్రాంగం పట్టించుకోవడం లేదని విమర్శించారు. పర్యావరణానికి ముప్పు కలిగిస్తూ అక్రమ తవ్వకాలతో అటవీ ప్రాంతాల్లోని గుట్టలు, ఎత్తయిన ప్రదేశాలు మాయమవుతున్నా అధికారులు మామూళ్ళ మత్తులో చూసి చూడనట్లు వ్యవహరిస్తునరని ఆరోపంచారు. రేయింబవళ్లూ యంత్రాల శబ్దాలు, మట్టి రవాణాతో వన్యప్రాణులు, ఇతర అటవీ జంతువులు తమ ఆవాసాలను కోల్పోతున్నాయన్నారు. స్వామి వివేక్ పటేల్ తో పాటు బీసీ జాక్ రాష్ట్ర కో కన్వీనర్ కోమటిపల్లి రాజేందర్ నేత తదితరులు ఉన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో శ్రీ చైతన్య విద్యాసంస్థల ఘన విజయం

● రాష్ట్రస్థాయి మార్కులతో మెరిసిన ఫలితాలు ● శ్రీ చైతన్యవిద్యాసంస్థల అధినేత ముద్దసాని రమేష్ రెడ్డి




**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 13(ది క్రైమ్ న్యూస్):** 2026 ఏప్రిల్ 12న ప్రకటించిన ఇంటర్మీడియట్ మొదటి, రెండో సంవత్సరం ఫలితాల్లో కరీం నగర్ శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కన బరిచి ఘన విజయాన్ని సాధించారు. నిర్వహించిన పాత్రికేయ సమా వేశంలో విద్యాసంస్థల అధినేత ముద్దసాని రమేష్ రెడ్డి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సత్కరించారు. రెండో సంవత్సరం ఫలితాల్లో గణిత, భౌతిక, రసాయన శాస్త్ర విభాగంలో 995 మార్కులతో బి. శశికుమార్, కె. మైత్రి, యు. చారు హాసిని అగ్రస్థానంలో నిలిచారు. 994 మార్కులు యం. సాత్విక, శ్రీనిత్య, డి. ప్రవల్లిక సాధించగా, 990కి పైగా మార్కులు 20 మంది విద్యార్థులు పొందారు. జీవశాస్త్ర విభాగంలో 994 మార్కులతో బి. లహరి, ఓ. శ్రీనివాసన్, సి. హెచ్. కార్తిక్ రాణించగా, 980కి పైగా మార్కులు 18 మంది సాధించారు. వాణిజ్య విభాగంలో పి. వల్లవి రాజయ్య 974, సి.ఇ.సి విభాగంలో అంజలి కిలేరి 984 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం ఫలితాల్లో గణిత విభాగంలో బి. ప్రశాంత్ గౌడ్ 468 మార్కులతో ముందంజలో నిలవగా, పలువురు విద్యార్థులు 460కి పైగా మార్కులు సాధించారు. జీవశాస్త్ర విభాగంలో డి. మెఘన, ఎ. సిద్దార్ 438 మార్కులు సాధించగా, ఇతరులు కూడా విశేష ఫలితాలు నమోదు చేశారు. వాణిజ్య విభాగంలో పి. లిఖిత గుప్త 494, సి.హెచ్. శివాత్మిక రెడ్డి 490 మార్కులతో మెరిశారు. ఈ సందర్భంగా అధినేత మాట్లాడుతూ, నాణ్యమైన విద్య, పటిష్ట ప్రణాళికలు, అధ్యాపకుల సమర్థ బోధన, విద్యార్థుల కృషి ఫలితంగానే ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు. ప్రతి సంవత్సరం ప్రవేశ పరీక్షల్లో కూడా విద్యార్థులు ప్రతిభ కనబరిచి సంస్థకు మంచి పేరు తీసుకువస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి, డీన్ జగన్ మోహన్ రెడ్డి, ప్రిన్సిపాళ్లు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# షాహీన్ జూనియర్ కాలేజ్ ఇంటర్ ఫలితాల్లో అద్భుత విజయం




**కరీంనగర్ టౌన్,ఏప్రిల్ 13(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ లోని షాహీన్ జూనియర్ కాలేజ్ 2026 ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల పరీక్షల ఫలితాల్లో విశేష విజయాన్ని సాధించి, విద్యా రంగంలో తన ప్రతిష్ఠను మరింతగా పెంచుకుంది. ఈ విజయంపై కాలేజ్ చైర్మన్ కాలేజ్ చైర్మన్ సయ్యద్ ఐజాజ్ అహ్మద్ ఆనందం వ్యక్తం చేస్తూ, ఇది క్రమశిక్షణతో కూడిన బోధన, నాణ్యమైన విద్యా విధానం మరియు సమగ్ర ప్రణాళిక ఫలితమని పేర్కొన్నారు. ఎంపీసీ విభాగంలో సనా మహీన్ 1000 మార్కులకు 992 మార్కులు సాధించి కాలేజ్లో అగ్రస్థానంలో నిలిచింది. బైపీసీ విభాగంలో ఇకా ఫాతిమా 991 మార్కులతో ప్రతిభ చాటింది. జోయా ఫలక్ (988), షరియా అఫ్రీన్ (986), హానియా ఫర్హీన్ (985), అదీబా మహీన్ (985), జారా నిసార్ (984), సనూడియా (982) వంటి విద్యార్థులు కూడా విశిష్ట ఫలితాలు సాధించారు.మొదటి సంవత్సరం విభాగంలో సయ్యద్ అరీబ్ 470 మార్కులకు 466 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచాడు. షైఖ్ అనాస్ (465), సయ్యద్ జైద్ (462), ఉమయ్య తహ్మీద్ (461), ఖదీజా జర్రైన్ (437/440), సుమయ్య తహ్రీన్ (436/440), సనూఫా ఫాతిమా (436/440) తదితరులు ప్రతిభ కనబర్చారు. ఇంకా 100 మందికి పైగా విద్యార్థులు భౌతికశాస్త్రం, రసాయనశాస్త్రం, వృక్షశాస్త్రం, జంతుశాస్త్రం విషయాల్లో పూర్తి మార్కులు సాధించారు. సుమారు 34 శాతం మంది విద్యార్థులు 90 శాతం కంటే ఎక్కువ మార్కులు పొందడం విశేషం. ఈ సందర్భంగా సందర్భంగా చైర్మన్ సయ్యద్ ఐజాజ్ అహ్మద్ మాట్లాడుతూ, క్రమబద్ధమైన పాఠ్య ప్రణాళిక, పరీక్షలు, నిరంతర పర్యవేక్షణ, ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వంటి అంశాల వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. దేశవ్యాప్తంగా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులను సమీకరించి విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దు తున్నామని చెప్పారు. తక్కువ కాలంలోనే ఈ సాయి ఫలితాలు రావడం గర్వకారణమని పేర్కొన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, కరీంనగర్ ప్రజల మద్దతుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరింత ఉన్నత ఫలితాలు సాధించేందుకు సంస్థ కట్టుబడి ఉందని వెల్లడించారు.

# దశాబ్దాల నిరీక్షణకు విముక్తి కల్పించి, మహిళలకు పట్టంకట్టి పట్టాభిషేకం చేస్తుంది మోదీ ప్రభుత్వం...

● మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్‌లు చారిత్రక నిర్ణయం ●బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ



**కరీంనగర్ టౌన్, ఏప్రిల్13(ది క్రైమ్ న్యూస్):** భారత దేశ రాజకీయాలలో మహిళా భాగా,స్వామ్యాన్ని పెంచే మహత్తర సంస్కరణకు సమయం ఆసన్నమైందని, దశాబ్దాల నిరీక్షణకు విముక్తి కల్పిస్తూ మహిళలకు పట్టం కట్టి పట్టాభిషేకం చేసే కార్యక్రమానికి కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు, కార్పొరేటర్ చొప్పరి జయ శ్రీ అన్నారు. సోమవారం కరీంనగర్ లోని పార్లమెంట్ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో చొప్పరి జై శ్రీ మాట్లాడారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే నారి శక్తి వందన్ అధి నియం బిల్లును ఏప్రిల్ 16న పార్లమెంటు ప్రత్యేక సమావేశంలో ప్రవేశపెట్టడం హర్షనీయమన్నారు. మహిళలకు 33 శాతం చట్టసభల్లో రాజకీయ ప్రాతినిధ్యం కల్పిస్తూ మోడీ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందన్నారు.గత కాంగ్రెస్ పార్టీ మహిళలను రాజకీయ అవసరాలకే వాడుకుందని, మహిళలకు కాంగ్రెస్ రాజకీయంగా ప్రాతినిధ్యం కల్పించడానికి ఏ నాడు ఆలోచన చేసిన పాపాన పోలేదన్నారు. దశాబ్దాలు దేశాన్ని ఏలిన కాంగ్రెస్ మహిళలకు చట్టసభల్లో హక్కులు కల్పించలేక పోయిందని, భారతీయ జనతా పార్టీ ప్రభుత్వంమాత్రం మహిళలకు 33 శాతం రిజర్వేషన్లకు శ్రీకారం చుట్టి ఒక నూతన ఒరవడికి మార్గం చూపిందన్నారు. దీంతో మహిళలు నిర్ణయాత్మక శక్తిగా మారే అవకాశం ఉందని తెలిపారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం మహిళల సంక్షేమం అభివృద్ధి కోసం ఎంతో చిత్తశుద్ధి తో పనిచేస్తుందన్నారు. దేశాభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం కూడా కీలకంగా మారిందని, ఆదిశ లోనే మోడీ సర్కార్ దశాబ్ద కాలాలుగా మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరిష్కారం చూపుతుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని విశ్వాసం మహిళల్లోకి బలంగా వెళ్ళిందన్నారు. 2029 ఎన్నికలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలనే లక్ష్యంతో, భారీ ఎత్తున చట్టసభలలో అవకాశం కల్పించాలనే సంకల్పంతో బిజెపి ప్రభుత్వం ముందు కొనసాగుతుందన్నారు. వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా మహిళలు ఆర్థిక సామాజిక రాజకీయ రంగాల్లో శక్తివంతమైనప్పుడే అది సాధ్యమవుతుందని మోడీ ప్రభుత్వం బలంగా విశ్వసిస్తుంద న్నారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్ల నిర్ణయం నిజంగా విప్లవాత్మక అడుగు, ఇది చట్టం మాత్రమే కాదు కోట్లాది ఆడబిడ్డల ఆకాంక్షల కు ప్రతిరూపం లాంటిదన్నారు.ఎస్సీ ఎస్టీలకు కూడా ఈ చట్టంలో రిజర్వేషన్లు అమలయ్యేలా ఇది రూపకల్పన చేయబడిందని, ఈ చట్టంతో గ్రామీణ మహిళలకు కూడా ఎమ్మెల్యేలు ఎంపీలు అయ్యే అవకాశాన్ని అందిస్తుందన్నారు. ముఖ్యంగా కేంద్రంలో బిజెపి మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరంమహిళల ఆత్మ గౌరవాన్ని కాపాడి విధంగా 12 కోట్లకు పైగా స్వచ్ఛ టాయిలెట్లు, 9 కోట్లకు పైగా ఉజ్వల ఎల్పిజి ఉచిత గ్యాస్ కనెక్షన్లు, ఆవాస్ యోజన ద్వారా మహిళల పేరు మీదుగా ఇల్లు రిజిస్ట్రేషన్లు, బేటి బచావో బేటి పడావో , ఖేలో ఇండియా లాంటి అనేక కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చిన ఘనత మోడీ ప్రభుత్వానికి దక్కుతుందని, 33 శాతం బిల్లు అమలుతో ప్రధాని మోదీ చరిత్రలో నిలిచిపోతారని తెలిపారు. చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకొని కరీంనగర్లోని మహిళలంతా పార్టీలకతీతంగా కలిసి వచ్చి దేశ ప్రధాని నరేంద్ర మోడీ కి మద్దతు తెలియజేయాలని , ఆ దిశలో ఏప్రిల్ 15న కరీంనగర్లో నిర్వహిస్తున్న బైక్ ర్యాలీకి అందరూ తరలి రావాలని జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దేశ శిల్ప, గొట్టిముక్కుల ఉమారాణి, పెద్దపల్లి శ్రీలేఖ, కర్రె పద్మ ఎన్నమ్ లక్ష్మి, దేవసాని సరస్వతి, పొన్నం లక్ష్మి, మామిడి చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# మాజీ స్పీకర్ శ్రీపాద రావు వర్ధంతి....

◆ ఘనంగా నివాళులు అర్పించిన కాంగ్రెస్ నేతలు సుడా చైర్మన్ ఆధ్వర్యంలో అన్నదానం







**కరీంనగర్ టౌన్, ఏప్రిల్13(ది క్రైమ్ న్యూస్):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాద రావు వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నేడు కరీంనగర్ డిసిసి కార్యాలయంతో పాటు నగరంలోని బస్టాండ్ కూడలి వద్ద శ్రీపాదరావు వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. మొదట డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హాజరై మాజీ ఎమ్మెల్యేలు కటకం మృత్యుంజయం, ఆరేపల్లి మోహన్, కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ ఇతర ముఖ్య నేతలతో కలిసి శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. అనంతరం బస్టాండ్ కూడలి వద్ద కాంగ్రెస్ నేత కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఏర్పాటు చేసిన కార్యక్రమానికి నేతలు హాజరై శ్రీపాదరావు విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, కటకం మృత్యుంజయం మాట్లాడుతూ..అజాతశత్రువు ప్రజలు మెచ్చిన నేత శ్రీపాద రావు వర్ధంతి సందర్భంగా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, వారు శాసనసభ స్పీకర్ గా రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేసిన నేతగా, ప్రజాప్రతినిధిగా మారుమూల గ్రామంతో పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎంతోమంది అభిమానులను సంపాదించుకొని రాజకీయాలలో తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న శ్రీపాదరావు గారు స్వర్గస్తులవడం దురదృష్టకరం, వారు విలువలతో కూడిన రాజకీయాలు చేసి నేటి తరానికి ఆదర్శవంతులుగా ఆరోజు వారు చేసిన అభివృద్ధి వారు చూపిన బాటలో నడుస్తూ వారి తనయుడు గౌరవ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు శ్రీపాద రావు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కన్న కలలను సహకారం చేయడమే లక్ష్యంగా వారి ఆశయ సాధన కోసం నిరంతరం శ్రమిస్తున్నారు, మేమంతా వారి అడుగుజాడల్లో నడుస్తూ కంకణ బద్ధులమై పనిచేస్తామని శ్రీపాద రావు ఆశయాలను కొనసాగిస్తామని ప్రతిన బూనుచున్నాము అని, ఈ సందర్భంగా ఆ మహనీయుని సేవలను స్మరించుకుంటూ కరీంనగర్ పట్టణంలో పేదల కోసం అన్నదానం కార్యక్రమాన్ని చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమాలలో నాయకులు ,మల్లికార్జున రాజేందర్, ఎండి తాజ్, కర్ర రాజశేఖర్, బానోతు శ్రావణ్ నాయక్, వరాల నరసింగం, పడుశెట్టి భూమయ్య, వేల్పుల వెంకటేష్, ఆకుల నరసయ్య, గుమ్మడి రాజకుమార్, పర్వత మల్లేశం, చాడ గొండ బుచ్చి రెడ్డి, సరిల్లా ప్రసాద్,కామ్రెడ్డి రాంరెడ్డి, చర్ల పద్మ, మునిగంటి అనిల్ నిహాలైమ్మద్, వంగల విద్యాసాగర్, సుధాకర్ నాయక్, కుంభాల రాజకుమార్, దిండిగాల మధు, వెన్న రాజ మల్లయ్య, బాకారపు శివయ్య, మూల జైపాల్, కల్వల రామచందర్, రాచకొండ ప్రభాకర్, రాచర్ల పద్మ, అస్తపురం రమేష్, కామ్ పెల్లి కీర్తి కుమార్, సుదర్శన్, పిట్టల రవి, గంగుల దిలీప్, లైక్, జొన్నల రమేష్, రూపు రెడ్డి శ్రీనివాసరెడ్డి, తోట అంజన్న, హర్ష మల్లేశం, దండి రవీందర్,పడాల అజయ్, వీరదేవేందర్, కమ్రుద్దీన్ అబ్దుల్ బారి, సుకూర్, షబానా, నాగుల సతీష్, జ్యోతి రెడ్డి,ఖాజా ఖాన్, కిరణ్, మామిడి సత్యనారాయణ రెడ్డి, శిల్ప, స్వప్నశ్రీ, సద్దాం, ఊరడి లత, ఇమ్రాన్, అనిల్, బత్తిని చంద్రయ్య గౌడ్, ఏజ్రా, జీడి రమేష్, చాంద్, మంద మహేష్, సుంకర గణపతి, మాసూమ్ ఖాన్ సిరాజ్, వాసు, ఊకంటి రవీందర్ రెడ్డి, అష్రాఫ్ ,తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లిలో రహదారి భద్రత గ్రామ సభ

**"సురక్షితంగా చేరుకుందాం" కార్యక్రమానికి విశేష స్పందన : ఎస్సై. సాయి ప్రశాంత్ ఆధ్వర్యంలో**







**నల్గొండ, ప్రతినిధి,ఏప్రిల్ 13 (ది క్రైమ్ న్యూస్):** నల్గొండ జిల్లా హాలియా మున్సిపాలిటీ పరిధిలో జిల్లా పోలీసు అధికారి గారి ఆదేశాల మేరకు "99 రోజుల కార్యాచరణ ప్రణాళిక -- సురక్షితంగా చేరుకుందాం" కార్యక్రమంలో భాగంగా అనుముల మండలం కొత్తపల్లి గ్రామంలో రహదారి భద్రత గ్రామ సభ నిర్వహించబడింది। ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, అనుముల తహసీల్దార్ బి. చంద్రారావు, జాతీయ రహదారి విభాగం సహాయ ఇంజనీర్ శ్రీమతి సుష్మ, హాలియా ఎస్.ఐ శ్రీ సాయి ప్రశాంత్ సర్పంచ్ బ్రహ్మానంద రెడ్డి, ఉప సర్పంచ్ ద గార్లపాటి గోవిందు గారు తదితరులు పాల్గొన్నారు. గ్రామ సభలో రహదారి భద్రతకు సంబంధించిన పలు ముఖ్య అంశాలపై చర్చించి తీర్మానాలు చేపట్టారు హైస్కూల్ సమీపంలో వేగ నిరోధక గుంతలు ఏర్పాటు చేయడం, రహదారి పక్కన పశువులను నిలిపే ప్రదేశాలను గుర్తించడం, రహదారులపై వాహనాల తప్పు నిలుపుదల నివారించడం, అలాగే రహదారులపై వరి ఎండబెట్టడాన్ని నిషేధించడం వంటి నిర్ణయాలు తీసుకున్నారు. అధికారులు సంబంధిత ప్రదేశాలను పరిశీలించి తక్షణ తాత్కాలిక చర్యలు చేపట్టారు శాశ్వత పరిష్కారాల కోసం జాతీయ రహదారి ప్రధాన ఇంజనీర్ గారికి లేఖ పంపినట్లు తెలిపారు అదేవిధంగా గ్రామస్థులందరూ రహదారి భద్రతపై బాధ్యతగా వ్యవహరించాలని ప్రమాణం చేశారు ప్రతి వాహనానికి శాతం శాతం బీమా కలిగి ఉండడం, మద్యం సేవించి వాహనం నడపకూడదని సంకల్పం చేశారు. గ్రామస్థులందరూ రహదారి నియమాలను కచ్చితంగా పాటిస్తూ కొత్తపల్లిని ప్రమాద రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు ఏకగ్రీవంగా తీర్మానించారు, ప్రజా పాలన – ప్రజల ప్రగతికి" 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.





# అంబేద్కర్ ఆశయాలే దేశానికి వెలుగు

● డా బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన ఆర్జీ-త్రీ జియం సుంకర మధుసూదన్





**రామగిరి, ఏప్రిల్ 13(ది క్రైమ్ న్యూస్):-** డా.బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం రామగుండం-త్రీ , అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న జయంతి వేడుకల కోసం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం ముందు గల అంబేద్కర్ విగ్రహం వద్ద చేస్తున్న ఏర్పాట్లను సోమవారం రామగుండం-త్రీ ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ నిర్దేశించిన పనులను, ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. వేడుకలకు హాజరయ్యే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. ఉద్యోగులు, అధికారులు, వారి కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటుజిఎం బి.వి. సత్య నారాయణ, సివిల్ డిజియం రాజేంద్ర కుమార్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఎస్సీ లైజన్ ఆఫీసర్ జి.మహేష్, అధికారులు వి.సునీల్ ప్రసాద్, షబ్బీరుద్దీన్, రాజేశం, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ సంఘాల నాయకులు బత్తుల శంకర్, బాలఅంకూస్, కిషన్ నాయక్, తదితరులు ఉన్నారు.

# మహిళా పారిశ్రామికవేత్తల సాధికారతే లక్ష్యం

- నేడు 'వీ హబ్' నైపుణ్య శిక్షణ కేంద్రం ప్రారంభం - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** మహిళలు స్వయం శక్తితో ఎదిగి పారిశ్రామికవేత్తలుగా రాణించేలా ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక చర్యలు చేపడుతోందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 14 నేటి ఉదయం గం.11-00లకు ఐటి, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్, పరిశ్రమలు, వాణిజ్యం శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు 'వీ హబ్ మహిళా నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని' ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కేంద్రం ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు తమ ఆదాయ మార్గాలను మెరుగుపరుచుకొని స్వంత వ్యాపారాలు ప్రారంభించేందుకు అవసరమైన శిక్షణ అందించబడుతుందని తెలిపారు. మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు మార్కెట్‌లో గుర్తింపు వచ్చేలా బ్రాండింగ్, ప్యాకేజింగ్, నాణ్యతా ప్రమాణాలపై నిపుణులచే అవగాహన కల్పించబడుతుందని పేర్కొన్నారు. అలాగే ఉత్పత్తులను సమర్థవంతంగా విక్రయించడానికి అవసరమైన మార్కెటింగ్ నైపుణ్యాలు, పోటీ పరిస్థితులను ఎదుర్కొనే విధానాలపై కూడా శిక్షణ అందించబడుతుందని తెలిపారు. గృహిణులతో పాటు డిగ్రీ, బీటెక్ చదువుతున్న విద్యార్థినులకు సాఫ్ట్ స్కిల్స్ మరియు ఉపాధి నైపుణ్యాలపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించబడతాయని వివరించారు. మహిళలు కేవలం ఉత్పత్తుల తయారీదారులుగానే కాకుండా, వాటిని మార్కెట్ చేసే స్థాయికి ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, కళాశాలల విద్యార్థినులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ ప్రకటనలో కోరారు.

# సుల్తానాబాద్‌లో ఘనంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి హిందూ సమ్మేళన పోస్టర్ ఆవిష్కరణ



**సుల్తానాబాద్, ఏప్రిల్ 13(ది క్రైమ్ న్యూస్):** ఆర్ఎస్ఎస్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా హిందూ సంఘటనకై చేపడుతున్న అనేక కార్యక్రమాలలో భాగంగా, చుక్కలదేవ్ పల్లి (సుల్తానాబాద్) లో నిర్వహించనున్న శ్రీ రాజరాజేశ్వర స్వామి హిందూ సమ్మేళన ఉత్సవానికి సంబంధించిన కరపత్రాలు మరియు పోస్టర్లను సోమవారం స్థానిక శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో నిర్వహణ సమితి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విభాగ్ సహ వ్యవస్థ ప్రముఖ్ శ్రీ దావులూరి మురళీధర్ జీ మాట్లాడుతూ.. హిందూ సమాజ ఐక్యత కోసం సుల్తానాబాద్ పట్టణంలోని ఆర్యవైశ్య భవన్ యందు ఈ నెల 18న నిర్వహించే ఈ ఉత్సవానికి హిందువులందరూ పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ప్రముఖుల ఆశీర్వాద ప్రసంగాలు: ఈ ఉత్సవంలో చిలుకూరు బాలాజీ శివాలయం ప్రధాన అర్చకులు రామదాసి సురేష్ ఆత్మరామ్ మహారాజ్ , కొండగట్టు గిరిప్రదక్షిణ వ్యవస్థాపకులు పాల్గొని ఆశీర్వాద ప్రసంగం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సేవా ప్రముఖ్ శ్రీ పుట్టసదయ్య జీ, హిందూ సమ్మేళన నిర్వహణ సమితి సుల్తానాబాద్ అధ్యక్షుడు శ్రీ అల్లాడి వెంగళరావు జీ, కార్యవర్గ సభ్యులు , ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అరైవ్- అలైవ్ కమిటీల్లో భాగస్వాములుకండి

## - అదనపు ఎస్పీ చంద్రయ్య



**ఇల్లంతకుంట, ఎప్రిల్ 13(ది క్రైమ్ న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలకేంద్రంలో జిల్లా ఎస్పీ ఆదేశాలతో పోలీసులు అలైవ్ – అలైవ్ కార్యక్రమాన్ని సోమవారం ఏర్పాటు చేశారు. అదనపు ఎస్పీ చంద్రయ్య హాజరై మాట్లాడుతూ....ఇతర ప్రమాదాల కంటే రోడ్డు ప్రమాదాల వల్లే అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని, గ్రామాల్లోని ప్రజలకు డిఫెన్సివ్ డ్రైవింగ్ సంస్కృతిని పెంపొందించి ప్రమాదాలు తగ్గించడమే కార్యక్రమ లక్ష్యమని తెలిపారు. అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, డ్రైవింగ్ లో చరవాణి వినియోగం, ట్రాఫిక్ నియమాలు పాటించకపోవడం ప్రమాదాలకు ప్రదాన కారణమన్నారు. గ్రామాల్లో రోడ్డుకిరువైపులా చెట్లు, గుంతలు, మలుపుల వద్ద ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టేందుకు అరైవ్-అలైవ్ కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. గ్రామస్తులు యువకులంతా కమిటీలలో భాగస్వాములై రోడ్డు ప్రమాదాలను నివారణకు సహకరించాల్సిందిగా ఎస్పీ కోరారు. సానిక ఎస్ఐ సిరిసిల్ల అశోక్, పోలీస్ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

# హాలియా మున్సిపాలిటీలో సహనియామక సభ్యుల నియామకం దరఖాస్తులకు మంచి స్పందన

**నల్గొండ ఏప్రిల్ 13 (ది క్రైమ్ న్యూస్):** నల్గొండ జిల్లా హాలియా మున్సిపాలిటీ పరిధిలో సహనియామక సభ్యుల నియామకానికి సంబంధించి పత్రికా ప్రకటన ద్వారా దరఖాస్తులను ఆహ్వానించడమైనది. అందుకు అనుగుణంగా అల్పసంఖ్యాక వర్గాలకు చెందిన అభ్యర్థులు మరియు ప్రత్యేక పరిజ్ఞానం కలిగిన వారు, మాజీ సర్పంచులు, వార్డు సభ్యుల నుండి దరఖాస్తులు స్వీకరించబడినవి. స్వీకరించిన దరఖాస్తుల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి: అల్పసంఖ్యాక వర్గం: మొత్తం 18 దరఖాస్తులు స్వీకరించబడినవి. అందులో మహిళలు 6 మంది, పురుషులు 12 మంది ఉన్నారు. ప్రత్యేక పరిజ్ఞానం కలిగిన వారు / మాజీ సర్పంచులు / వార్డు సభ్యులు: మొత్తం 10 దరఖాస్తులు స్వీకరించబడినవి. అందులో మహిళలు 4 మంది, పురుషులు 6 మంది ఉన్నారు అని తెలియజేయడమైనది.

# పేద ప్రజలకు సీఎంఆర్ఎఫ్ ఒక ఊరట

● అంగన్వాడీ టీచర్ల మెరుగైన సేవల కోసం స్మార్ట్ ఫోన్లు... ● దివ్యాంగులకు ల్యాప్ టాప్స్, టాబ్స్ అందిస్తున్నాం ● కార్పోరేట్ వైద్య సేవలు అందిస్తున్న పెద్దపల్లి జిల్లా వైద్యశాల ● ప్రభుత్వ ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలి ● ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు





**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్న పెద్దపల్లి జిల్లా ప్రధాన వైద్యశాలలో సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు కోరారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్ ఆర్ గార్డెన్స్ లో సోమవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఎనిమిదవ పోషణ పక్షం 2026 కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు గర్భిణి మహిళలకు ప్రభుత్వం తరుపున సీమంతం చేసి వారిని ఆశీర్వదించిన అనంతరం 304 మంది అంగన్వాడీ టీచర్లకు రూ. 42.28 లక్షల విలువ గల స్మార్ట్ ఫోన్లు, 13 మంది దివ్యాంగులకు రూ. 8.60 లక్షల విలువ గల ల్యాప్ టాప్స్, టాబ్స్ , నియోజవర్గంలోని 513 మంది లబ్ధిదారులకు రూ. 1.62 కోట్ల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి (సీ.ఎం.ఆర్.ఎఫ్) చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణ రావు మాట్లాడుతూ పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి అనేది ఒక ఊరట అని అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వసతులు, పూర్తిస్థాయిలో డాక్టర్లు, మందులు, కార్పొరేట్ స్థాయిలో సేవలు అందించి రాష్ట్రంలోనే పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాల గుర్తింపు తెచ్చుకున్నదని హర్షం వ్యక్తం చేశారు. ప్రజలు మాత శిశు సంక్షేమం, ఇతరత్రా వైద్య సేవలకు ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఒకవేళ ఈ ఆసుపత్రిలో సేవల కంటే మెరుగైన వైద్య సేవలు అవసరమైన పక్షంలో హైదరాబాద్ లోని నిమ్స్ లో వైద్య సేవలు అందించే బాధ్యత తనదన్నారు. దివ్యాంగులకు ల్యాప్ టాప్స్ మరియు టాబ్స్ పంపిణీ చేసి వారి జీవనోపాధికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు గుర్తు చేశారు. అంగన్వాడి టీచర్లు మెరుగైన సేవలను అందించడానికి తోడ్పాటుగా ప్రభుత్వం వారికి స్మార్ట్ ఫోన్లు అందిస్తూ పేద పిల్లలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని తెలిపారు. అంగన్వాడీ టీచర్లు ప్రత్యేక చొరవ తీసుకొని అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల సంఖ్యను పెంచే విధంగా కృషి చేయాలని అదేవిధంగా వారికి తగిన సౌకర్యాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు. వారితో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాల్లో చదువుకొనే పిల్లల సంఖ్యను పెంచి వారికి మరింత మెరుగైన విద్య అందించాలని కోరారు. ఇప్పటికే అంగన్వాడీ టీచర్లు నిబద్ధతతో పనిచేస్తూ ప్రభుత్వ ప్రోగ్రాములను నిర్వహిస్తూ మత శిశు సంక్షేమానికి తోడ్పాటును అందిస్తున్నారని చెప్పారు. టీచర్లకు కొత్తగా ప్రభుత్వం వారికి స్మార్ట్ ఫోన్లు అందించడం జరుగుతుందని అన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అంగన్వాడీ టీచర్లను కోరారు. గ్రామస్థాయిలో ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అందించడమే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు. తాను శాసనసభ్యులుగా ఎన్నికైన తర్వాత నుండి 17 కోట్ల పైచిలుకు సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు అందజేశామని గుర్తు చేశారు. నిమ్స్ ఆసుపత్రిలో వైద్య ఖర్చులకు సహాయంగా 9 కోట్ల విలువైన ఎల్ ఓ సి చెక్కులను అందజేయడం జరిగిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో పెద్దపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్టు చెప్పారు. ప్రజల ఆశీస్సులతో నిరంతర సేవలు అందించడమే తన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ శాఖ జిల్లా అధికారి వేణు గోపాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, పెద్దపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్లు ముస్కాన్ నాజ్ నయ్యర్, అంతటి పుష్పలత, కౌన్సిలర్లు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, డైరెక్టర్లు, పలు గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.





# ప్రమాదాల నివారణ మనందరి భాద్యత: ఎమ్మెల్యే కవ్వంపల్లి

**తిమ్మాపూర్, ఎప్రిల్ 13(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామకృష్ణకాలనీలో పోలీసులు సోమవారం అరైవ్-అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కలెక్టర్ చిత్రా మిశ్రా, సిపి గౌస్ ఆలం ముఖ్య అతిథిలుగా హాజరై ప్రమాదాల నివారణకు భద్రతా నియమాలు పాటించేలా గ్రామస్తులతో ప్రమాణం చేయించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.....అతి వేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదాలకు కారణమవుతుంటే, డ్రైవింగ్ లైసెన్స్ లేని పిల్లలు కూడా వాహన ప్రమాదాలకు కారకులు కావడం బాధాకరమని,ప్రమాదాల నివారణే బాద్యతగాపిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులకు సూచించారు. నియోజవర్గ పర్యటనలకు వెళుతున్న సందర్భంలో పలు ప్రమాదాలను తాను స్వయంగా చూశానని రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమం ద్వారా ప్రజలకు,వాహనదారులకు అవగాహన కల్పించి అధికారులను సమన్వయంతో ప్రమాదాల నివారణ చర్యలను కట్టుదిట్టం చేస్తామని కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు.ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ లేని కారణంగా మరణాలు సంభవిస్తుండగా, ప్రమాదం జరిగితే చరవాణుల్లో ఫొటోలు, వీడియోలు తీస్తుంటారే తప్ప క్షతగాత్రులకు సాయపడకపోవడం అమానవీయమని, ప్రమాదాలపై సమాచారమిచ్చినా, క్షతగాత్రులను ఆస్పత్రులకు తీసుకెళ్లినా ఎలాంటి కేసులు ఉండవని అందుబాటులో ఉన్నవాళ్ళు సహాయ చర్యల్లో పాల్గొనాలని సీపీ కోరారు. అనంతరం పలువురు వాహన



చోధకులకు హెల్మెట్లను అందజేశారు. జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, తహసీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో మల్హోత్రా, సీఐ సదన్ కుమార్, మాజీ వైస్ ఎంపీపీ తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, సర్పంచ్లు గుజ్జుల శ్వేత, తుమ్మనపల్లి సంధ్యారావు,అనోద శ్రీనివాస్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బండారి రమేష్ గౌడ్,మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మా స్కూల్ స్థలాన్ని రక్షించండి

## పూర్వ విద్యార్థి టెలికం బోర్డు మెంబర్ బైండ్ల కుమార్



**సంగారెడ్డి జిల్లా (ది క్రైమ్ న్యూస్):** పఠాన్ చేరు 1995 జెడ్ పి హెచ్ ఎస్ బ్యాచ్ పూర్వ విద్యార్థులతో కలిసి సంగారెడ్డి జిల్లా కలెక్టర్కి ప్రజావాణిలో వినతి పత్రం సమర్పించారు. 1995 బ్యాచ్ పూర్వవిద్యార్థి టెలికం బోర్డు మెంబర్ బైండ్ల కుమార్ మాట్లాడుతూ దశాబ్దాల చరిత్ర కలిగిన పటాన్చెరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆస్తులను, భవనాలను అర్ధరాత్రి వేళ దొంగచాటుగా కూల్చివేయడం ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి, వెంటనే ప్రహరీ గోడ నిర్మించి తిరిగి అక్కడే స్కూలు నిర్మించాలని కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చారు, కలెక్టర్ సానుకూలంగా మాట్లాడి వెంటనే దానిని రక్షిస్తామని హామీ ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన వికాసమితి అధ్యక్షులు బొడ్డు విజయకుమార్, షణ్ముఖ,1995 పూర్వ విద్యార్థులు పులి విష్ణు, బొమ్మ ప్రభు, గడ్డమీది బాల కుమార్, కొమరగూడెం బాలకృష్ణ,శంబారెడ్డి, పాల్గొన్నారు

# సింగరేణిలో అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు ఈఎస్ఐ అమలు చేయాలి

**- అన్ని డివిజన్లో డిస్పెన్సరీ ఏర్పాటు చేయాలి - సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకన్న**



**రామగిరి, ఏప్రిల్ 13(ది క్రైమ్ న్యూస్):-** సింగరేణిలో అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు అన్ని డివిజన్లో డిస్పెన్సరీ ఏర్పాటు చేయాలని ఈఎస్ఐ అమలు చేయాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకన్న అన్నారు. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకన్న మాట్లాడుతూ ఇప్పుడు కాంట్రాక్టు కార్మికుని వేతనము నుండి ఈఎస్ఐ సంబంధించిన డబ్బులు రికవరీ చేస్తున్నారు కొంతమందికి ఇప్పటికీ ఆరోగ్యం ఇబ్బందులు ఏర్పడితే వారికి ఈఎస్ఐ లో ఉచిత వైద్యం అందే పరిస్థితి లేదు కాబట్టి సింగరేణి యాజమాన్యం ఈఎస్ఐ తో జరిగిన ఒప్పందం లో పొరపాట్లను సరిచేయాలని ప్రధానంగా సింగరేణిలో సెక్యూరిటీ విభాగం ఓబి లో పనిచేస్తున్న కార్మికులకు పది మంది కంటే తక్కువ ఉన్న సెక్షన్లో పనిచేస్తున్న కార్మికులకు ఈఎస్ఐ వర్తించదని నిబంధనలు తెలుస్తున్నాయి దీనివల్ల సింగరేణిలో మెజార్టీ కార్మిక వర్గానికి ఈఎస్ఐ అమలు కాదు అదేవిధంగా ఇప్పటికీ కార్మికుల వేతనం నుండి రికవరీ చేయబడ్డ ఈఎస్ఐ డబ్బుల సంబంధించి నా కార్మికులకు ఈఎస్ఐ సౌకర్యం లేదు కాబట్టి ఇలాంటి పొరపాటులను సరిచేసి సింగరేణి యాజమాన్యం కాంట్రాక్టు కార్మికుల అందరికీ ఈఎస్ఐ అమలయ్యే విధంగా చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకన్న వివిధ విభాగాల్లో పర్యవేక్షించి కార్మికుల యొక్క వివరాలను తెలుసుకొని ఇట్టి విషయాన్ని సింగరేణి యాజమాన్యం ముందు పెట్టడం జరుగుతున్నది కాబట్టి విభాగాల జిఎంలు సివిల్ పర్చేస్ అధికారులు ఈ విషయాన్ని పరిశీలించి కార్మికులందరికీ న్యాయం జరిగే విధంగా చూడాలని సందర్భంగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంటాక్ట్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# పాత పద్ధతిలోనే ఫిట్నెస్ పరీక్షలు....

**- మూడు నెలల గడువు పెంచిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు**

**- రాష్ట్ర లారీ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్, జిల్లా అధ్యక్షులు అబ్దుల్ బారీ**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** రవాణా వాహనాలకు తప్పనిసరి చేసిన క్యూఆర్' రిఫ్లెక్టివ్ టేపుల నిబంధనను, మూడు నెలల గడువు పెంచారని తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు అబ్దుల్ బారి తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రవాణా రంగాన్ని నమ్ముకుని వేల కుటుంబాలు జీవిస్తున్నాయని, ఐతే ఇటీవల ప్రభుత్వం వాహనాలకు క్యూఆర్ కోడ్ కలిగిన రిఫ్లెక్టివ్ టేపులను మరియు రేర్ మార్కింగ్ ప్లేట్లను ఫిబ్రవరి 20 నుండి తప్పనిసరి చేస్తూ తీసుకున్న నిర్ణయం వల్ల తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు పడ్డామన్నారు. ఈ నిబంధనలకు నిరసనగా అన్ని జిల్లాల్లో లారీ అసోసియేషన్ చేపట్టిన ధర్నాలు నిరసన కార్యక్రమాలతో ప్రభుత్వం దిగివచ్చి మూడు నెలలు గడువు పెంచిందని అన్నారు. దీంతో మూడు నెలల పాటు గతంలో మాదిరిగానే ఫిట్నెస్ టెస్టులు నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ సోమిశెట్టి తిరుపతి, సభ్యులు సురేందర్, శ్రీనివాస్, వ్యాన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆరిఫ్, ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# హాలియా మున్సిపాలిటీలో సహనియామక సభ్యుల నియామకానికి దరఖాస్తుల వెల్లువ..



**నల్గొండ, ఏప్రిల్ 13 (ది క్రైమ్ న్యూస్):** నల్గొండ జిల్లా హాలియా మున్సిపాలిటీ పరిధిలో సహనియామక సభ్యుల నియామకానికి సంబంధించి పత్రికా ప్రకటన ద్వారా దరఖాస్తులను ఆహ్వానించడమైనది. అందుకు అనుగుణంగా అల్పసంఖ్యాక వర్గాలకు చెందిన అభ్యర్థులు మరియు ప్రత్యేక పరిజ్ఞానం కలిగిన వారు, మాజీ సర్పంచులు, వార్డు సభ్యుల నుండి దరఖాస్తులు స్వీకరించబడినవి. స్వీకరించిన దరఖాస్తుల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి: అల్పసంఖ్యాక వర్గం: మొత్తం 18 దరఖాస్తులు స్వీకరించబడినవి. అందులో మహిళలు 6 మంది, పురుషులు 12 మంది ఉన్నారు. ప్రత్యేక పరిజ్ఞానం కలిగిన వారు / మాజీ సర్పంచులు / వార్డు సభ్యులు: మొత్తం 10 దరఖాస్తులు స్వీకరించబడినవి. అందులో మహిళలు 4 మంది, పురుషులు 6 మంది ఉన్నారు అని తెలియజేయడమైనది.

# రాజ్యాంగ రక్షణకై భీమ్ ర్యాలీని జయప్రదం చేయండి



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14 మంగళవారం సాయంత్రం పెద్దపల్లి జండా చౌరస్తా నుండి మసీద్ మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు జరిగే రాజ్యాంగ రక్షణకై భీమ్ ర్యాలీ విజయవంతం చేయాలని పిలుపునిస్తూ భీమ్ ర్యాలీ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గత ఏడు సంవత్సరాల నుండి అంబేద్కర్ జయంతి సందర్భంగా పెద్ద ఎత్తున అంబేద్కర్ రాజ్యాంగ రక్షణ కై భీమ్ ర్యాలీ నిర్వహిస్తున్నామని అన్నారు. భారత దేశంలో ప్రతి పౌరుడికి రాజ్యాంగం ద్వారా హక్కులు వచ్చాయని ఈ రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరు కూడా ముందుకు రావాలని రాజ్యాంగమే భారతదేశానికి గుండెకాయ లాంటిదని తెలియజేస్తూ భీమ్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని కావున ప్రజలందరూ కుల మత వర్గాలకు అతీతంగా ఈ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా పెద్దపల్లి పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలను కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్.వేల్పుల సురేందర్, బాలసాని లెనిన్ మోదంపల్లి శ్రావణ్, జిల్లాల ప్రశాంత్,కందుల అశోక్, కొంకటి లింగమూర్తి, కల్లేపల్లి రవి,మారుతీ ప్రశాంత్, రాకేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# ధూళికట్టలో రహదారి భద్రతపై అవగాహన సభ



**ఎలిగేడు, ఏప్రిల్ 13 (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం ధూళికట్ట గ్రామంలో సోమవారం రహదారి భద్రతపై గ్రామస్థులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ మారం కొమురయ్య యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో మండల స్థాయి అధికారులు , పోలీసులు పాల్గొని రోడ్డు నిబంధనల ప్రాముఖ్యతను వివరించారు. ద్విచక్ర వాహనదారులు ప్రయాణించేటప్పుడు ప్రాణరక్షణ కోసం తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్ఐ సూచించారు.: వాహనదారులు తమ వద్ద ఇన్సూరెన్స్, ఆర్సీ వంటి వాహన ధృవీకరణ పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని అధికారుల ఆదేశం. ప్రమాదానికి గురైన వారిని ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పుడు (మొదటి గంటలో) ఆసుపత్రికి చేర్చి ప్రాణాలు కాపాడిన వారికి రాహ్-వీర్ లేదా 'గుడ్ సమారిటన్' పథకం కింద కేంద్ర ప్రభుత్వం నుండి రూ. 25,000 నగదు బహుమతి ప్రశంసా పత్రం అందజేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎమ్మార్వో, ఎస్ఐ మరియు గ్రామ ప్రజా ప్రతినిధులు పాల్గొని, నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించాలని గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎమ్మార్వో, ఎస్ఐ గ్రామ ప్రజా ప్రతినిధులు పాల్గొని, నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించాలని గ్రామ ప్రజలను కోరారు.

# ప్రాణాలు తీసే పరిశ్రమలు మాకొద్దు

● కాలుష్య పరిశ్రమలకు జీఎంఆర్ వార్నింగ్ ● రసాయణాల వల్ల క్యాన్సర్ తో బాధపడుతున్న గ్రామస్థులు
● గడ్డపోతారంలో 14 పరిశ్రమలకు నోటీసులు ● కాలుష్యంపై పట్టించుకోని పీసీబీ, ఇరిగేషన్ అధికారులు

**పటాన్చెరు(గడ్డపోతారం)ఏప్రిల్ 13(ది క్రైమ్ న్యూస్):** అయ్యమ్మ చెరువు కాలుష్య సమస్యపై పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చెరువుల్లోకి కాలుష్య జలాలు వదిలితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ పరిశ్రమల యాజమాన్యాలకు స్పష్టమైన అల్టిమేటం జారీ చేశారు. సోమవారం ఉదయం గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని చెట్లపోతారం వద్ద అయ్యమ్మ చెరువు కట్టపై ఎమ్మెల్యే జీఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ ప్రజాప్రతినిధులు, పిసిబి, నీటిపారుదల శాఖ అధికారులతో పాటు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు చెరువులోకి చేరుతున్న కాలుష్య జలాల వల్ల ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రతిరోజూ విషవాయువులతో జీవించడం కష్టమైపోయిందని, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు శాశ్వత పరిష్కారం కల్పించాలని కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ, ఉపాధి అవకాశాల కోసం పరిశ్రమలను ఆహ్వానిస్తే, అవే ఇప్పుడు నిబంధనలు ఉల్లంఘిస్తూ చెరువులను కాలుష్యంతో నాశనం చేస్తున్నాయని మండిపడ్డారు. పలుమార్లు హెచ్చరించినప్పటికీ మార్పు లేకపోవడం విచారకరమని అన్నారు. కాలుష్య జలాల కారణంగా వ్యవసాయం పూర్తిగా దెబ్బతిందని, పశువులు చనిపోతున్నాయని, మహిళల్లో తీవ్రమైన అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పరిస్థితులు ఇలాగే కొనసాగితే గ్రామాలు ఖాళీ కావాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ప్రజల ప్రాణాల కోసం ఏ స్థాయికైనా పోరాటానికి సిద్ధమని, అవసరమైతే కాలుష్య పరిశ్రమలను మూసివేయిస్తామని స్పష్టం చేశారు. కాలుష్య నియంత్రణలో విఫలమైన అధికారులపై కూడా మండిపడుతూ, నిర్లక్ష్యాన్ని సహించబోమన్నారు. శాశ్వత పరిష్కారానికి చర్యలు: చెట్ల పోతారం నుండి నక్కవాగు వరకు 6 ఫీట్ పైప్‌లైన్ నిర్మాణం చెరువు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి పశువుల రాకపోకలకు అడ్డుకట్ట కాలుష్యానికి కారణమైన 14 పరిశ్రమలపై ప్రభుత్వానికి ఫిర్యాదు చెరువులోని కాలుష్య జలాల పూర్తిస్థాయి



తొలగింపు ఇకపై కాలుష్య జలాలు వదిలే పరిశ్రమలను వెంటనే సీజ్ చేయాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజల ప్రాణాల కంటే విలువైనది ఏదీ లేదని స్పష్టం చేస్తూ పరిశ్రమలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో పిసిబి ఈఈ కుమార్ పాఠక్, నీటిపారుదల శాఖ ఈఈ భీమ్, గడ్డపోతారం మున్సిపల్ చైర్మన్ సుష్మ గణేష్, వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్, కమిషనర్ వెంకటరామయ్య, సీఐ రవీందర్ రెడ్డి, జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



# రోడ్లమీద ధాన్యపు రాసులు.. సంబరాల్లో నాయకులు

● కోతలు మొదలైనా కొనుగోళ్ల జాడలేదు ● ప్రణాళిక లోపమా వ్యవస్థ అలసత్వమా? ● రిబ్బన్ కటింగ్ లకు తీరిక లేదా? ●సానుభూతి కాదు సమయానికి కొనుగోళ్లు జరగాలి ● ఇంకా ప్రారంభం కాని వడ్ల కొనుగోలు సెంటర్లపై ది క్రైమ్ న్యూస్ స్పెషల్ స్టోరీ..

**బ్యూరో,(ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లాలో ఏమార్గంలో చూసినా రహదారుల వెంట ధాన్యపు రాశులే దర్శనమిస్తున్నాయి. పంట చేతికొచ్చే సమయం రైతుకు పండగ. షరా మామూలుగానే ఈసారి కూడా ఆ పండుగను ఆనవాయితీగా రోడ్లపైనే జరుపుకోవాల్సి వస్తున్నది. కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడంతో రోడ్లపై ఉన్న వరికుప్పలు కాంటాల కోసం ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్నాయి.

మేమూ రైతు బిడ్డలమే అని చెప్పుకునే నాయకులకు, అధికారులకు పంట కోత ఎప్పుడు మొదలవుతుందో తెలియకపోవడం అవివేకమా? లేక అలసత్వమా? అన్న ప్రశ్నలు ఇప్పుడు గ్రామాల్లో వినిపిస్తున్నాయి. ముందస్తు ప్రణాళికలంటూ ఊదరగొట్టిన చోట ఆలస్యం స్పష్టంగా కనబడడంతో రైతుల్లో ఆందోళన పెరుగుతున్నది. పకడ్బందీగా కొనుగోలు చేస్తామని రైతుకు ఇబ్బంది కలగనివ్వమని ఇచ్చిన హామీలు భూమిపై కనిపిస్తున్న దృశ్యంతో సరిపోలడం లేదు. ఏప్రిల్ మొదటి వారంలో ప్రారంభం కావలసిన కొనుగోలు కేంద్రాలు ఇప్పటికీ పని చేయకపోవడం గమనార్హం.
ఇదిలా ఉండగా గత అనుభవాలు కూడా రైతును వెంటాడుతున్నాయి. సకాలంలో కొనుగోళ్లు లేకపోవడంతో అకాల వర్షం కురిసి చేతికి అందిన పంట నష్టపోయిన



సందర్భాలు చాలా ఉన్నాయి. మార్కెట్ యార్డుల్లోనే మురికి కాలువలో ధాన్యం కొట్టుకుపోయిన దృశ్యాలను రైతులు గుర్తుచేసుకుంటున్నారు.
రైతు నష్టపోయిన తర్వాత కురిపించే టన్నుల సానుభూతి అవసరం లేదని తన పంటను సమయానికి అమ్ముకునే వ్యవస్థ ఉంటే చాలని చెబుతున్నారు. ప్రభుత్వం ఇచ్చే నష్టపరిహారాలకు ఆశ పడడం లేదని అంతకన్నా తాను పండించిన ధాన్యానికి సరైన సమయంలో సరైన ధరతో అమ్ముకుంటే చాలని, అదే మహా భాగ్యమని భావిస్తున్నారు. ఇక్కడ మరో అంశం ఏమిటంటే సెంటర్లు సిద్ధంగా ఉన్నా నాయకులు వచ్చి రిబ్బన్ కట్ చేసే వరకు ప్రారంభం కాకపోవడం అనేది రైతును మరింత ఇబ్బంది పెట్టే అంశంగా మారింది. గతంలో సెంటర్ ఇన్చార్జిలు పరిస్థితులకు అనుగుణంగా కొనుగోళ్లు ప్రారంభించే వారు. కానీ ఇప్పుడు నాయకుల హాజరు లేకుండా ప్రారంభమయ్యే పరిస్థితులు కనిపించడం లేదు. వ్యవస్థలో వచ్చిన ఈ మార్పుపై రైతు లోకం ప్రశ్నలు లేవనెత్తుతోంది. రోడ్లపై వరి ధాన్యపు కుప్పలు పెరిగిపోవడంతో వాహనదారులు తీవ్రమైన ప్రమాదాలకు గురవుతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళలో వరికుప్పలపై కప్పిన పరదాల కోసం పెట్టిన బండ రాళ్లు కనిపించక వాహనాలు ఢీకొని పల్టీలు కొట్టిన సంఘటనలు చాలా ఉన్నాయి. కొన్ని సందర్భాల్లో ప్రాణ నష్టం కూడా జరిగింది.

రోడ్లపై వరి ధాన్యం ఆరబెట్టడం తప్పు అని చెప్పడం అధికారులకు చాలా సులభం. ఇది అందరికీ సాధ్యమే కానీ అదే ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయకపోవడం ఈ పరిస్థితులకు మూల కారణం కాదా అన్న ప్రశ్న వినబడుతున్నది.

దేశానికి అన్నం పెట్టే రైతన్న కష్టం అర్థం చేసుకుని ఇలాంటి ఇబ్బందులు ఎన్నెదురైనా కూడా వాహనదారులు సహనంతో ప్రయాణం సాగిస్తున్నారు. ప్రమాదాలు జరుగుతున్నా గొంతెత్తి మాట్లాడని పరిస్థితులు కనబడుతున్నాయి. అయితే వాస్తవం ఏంటంటే కొనుగోలు ఆలస్యం కావడం -ధాన్యం నెలల తరబడి రోడ్లపైనే ఉండాల్సిన పరిస్థితులు రావడం వల్లే ఈ ప్రమాదాలు జరుగుతున్నాయన్నది కాదనలేని అక్షర సత్యం. ఇది వ్యక్తిగత తప్పిదం కంటే వ్యవస్థలోని అలసత్వానికి సూచిక అంటున్నారు. ఏది ఏమైనా పబ్లిసిటీ కోసం నాయకులే ప్రారంభం చేయాలన్న ఆలోచనను పక్కనపెట్టి, రిబ్బన్ కటింగ్ లకు తీరికలేని నాయకులు ఇకనైనా సకాలంలో కొనుగోళ్లు ప్రారంభిస్తే ఇటు రైతుకు అటు వాహనదారులకు ఎలాంటి ఇబ్బంది కలగదు అంటున్నారు ప్రజలు.

## జనాభా లెక్కలపై ఏ సర్వే జరగడంలేదు... ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - ఎస్ఐ సిరిసిల్ల అశోక్



**ఇల్లంతకుంట, ఎప్రిల్ 13(ది క్రైమ్ న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల ప్రజలు జనాభా లెక్కల సర్వే పై అప్రమత్తంగా ఉండాలంటూ ఎస్ఐ సిరిసిల్ల అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు.జనాభా లెక్కల సర్వే అంటూ కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఓ ఇంట్లో ఒంటరిగా ఉన్న మహిళను నీళ్లు కావాలని ఇంట్లోకి ప్రవేశించి మహిళ చేతులు, కాళ్లు కట్టేసి,సుమారు 5 తులాల బంగారం, 68 తులాల వెండి ఆభరణాలను దోచుకున్న సంఘటన నిజామాబాద్ జిల్లా బోధన్ లో జరిగిందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ పరంగా ఎలాంటి జనాభా లెక్కల సర్వే జరుగడం లేదని వీటిపై ప్రజలు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు.ఎవరైనా అధికారులమంటూ వస్తే సరైన ఐడీ కార్డులు పరిశీలించిన తరువాతనే వాళ్ళను ఇంట్లోకి అనుమతించాలని, గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే 100 లేదా112 కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని, ఇంట్లో ఒంటరిగా ఉన్నప్పుడు మరింత అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ ప్రకటన ద్వారా తెలిపారు.

## నేడు డా. బి ఆర్ అంబేద్కర్ జయంతి...



**(ది క్రైమ్ న్యూస్):** అక్షరాయుధుడు: బాబాసాహెబ్ అంటరాని కులం నుండి జన్మించిన ఒక నిప్పుకణిక.. అవమానాల కొలిమిలో మెరిసిన అజేయ వజ్రం ఆయన! కులమత వివక్షల చీకటిని చీల్చిన ధీరుడు అణగారిన బతుకుల్లో వెలుగులు నింపిన యోధుడు. అర్హత లేదన్న చోటే.. అధికారాన్ని సృష్టించిన మేధావి ఆకలిని భరించాడు కానీ, అక్షరాన్ని వదలని సాహెబ్! సముద్రమంత జ్ఞానాన్ని మేధస్సులో నింపుకొని బానిస సంకెళ్లు తెంచిన నవభారత విధాత."చదువు పులి పాలు.. అది తాగిన వాడు గర్జిస్తాడు" అంటూ అక్షరాన్నే ఆయుధంగా మార్చి జాతిని మేల్కొల్పిన మహనీయుడు! తలవంచడం నేర్చిన జాతికి, తలెత్తుకు బతకడం నేర్పిన సూర్యుడు కలం పట్టి ఈ దేశపు రూపరేఖలనే మార్చిన జ్ఞానమూర్తి. చదువుకో.. నీ తలరాతను నువ్వే మార్చుకో! పోరాడు.. నీ హక్కులకై సింహంలా గర్జించు! ఒక చిన్న బాలుడి కన్నీటి చుక్క.. నేడు దేశానికే దిక్సూచి ఆయన చూపిన బాట.. మనందరి ప్రగతికి రాజమార్గం. రచన... గాదం అరుణ్ కుమార్ (శానబండ, ఎండపల్లి, జగిత్యాల) బి.టెక్, వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, వరంగల్.

## బాలుడి అంత్యక్రియలకు సర్పంచ్ ఆర్థిక సాయం



**మానకొండూర్, ఎప్రిల్ 13(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం శంషాబాద్ లో బాకారపు అక్షిత్ (11)అనే బాలుడు అనారోగ్యంతో నెల రోజుల పాటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతిచెందాడు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు స్థానిక సర్పంచ్ మెరుగు కళావతి బాలుడి దహన సంస్కారాలకై 3016 రూపాయలను బాలుడి కుటుంబానికి అందజేశారు.

## తెలంగాణ ఉద్యమ కారులు సమావేశానికి భారీగా తరలిరండి



**రామగిరి, ఏప్రిల్ 13(ది క్రైమ్ న్యూస్):-** మంథని నియోజకవర్గ నాయకులు, ఉద్యమకారులు హైదరాబాద్ వేదికగా ఈ నెల 18వ తేదీన నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి విస్తృత స్థాయి తెలంగాణ ఉద్యమకారుల సమావేశానికి భారీగా తరలిరావాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రం దేవేందర్ గౌడ్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని మర్రి కృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఈ భారీ బహిరంగ సమావేశం జరగనుంది అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ విజయశాంతితో పాటు రాష్ట్ర స్థాయి ముఖ్య నాయకులు హాజరై దిశానిర్దేశం చేయనున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రతి ఒక్క ఉద్యమకారుడు, కార్యకర్త బాధ్యతగా ఈ సమావేశానికి తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.మంథని నుండి 18 ఉదయమున హైదరాబాద్ లో జరిగే ఉద్యమకారుల సమావేశానికి బస్సును ఏర్పాటు చేసినట్టు ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్న తరుణంలో ఈ సమావేశానికి ఎంతో ప్రాధాన్యత ఉందని, మంథని గడ్డ నుంచి మన గళాన్ని చాటాలని వారు విజ్ఞప్తి చేశారు.

## కెసిఆర్ కప్ క్రికెట్ టోర్నీని ప్రారంభించిన సిద్ధం వేణు



**ఇల్లంతకుంట, ఎప్రిల్ 13(ది క్రైమ్ న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం ముస్కానీపేటలో బీఆర్ఎస్ రజతోత్సవం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ నేతృత్వంలో కెసిఆర్ కప్ క్రికెట్ టోర్నీనీ ఏర్పాటు చేశారు. జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు హాజరై జెండా ఆవిష్కరించి ఓబుళాపురం-పెద్దలింగాపూర్ గ్రామాల మధ్య క్రికెట్ టోర్నీని ప్రారంభించారు.అనంతరం సిద్ధం వేణు మాట్లాడుతూ..... మండల వ్యాప్తంగా 14 జట్లను ఎంపిక చేసి క్రీడామైదానంలో అన్నీ సదుపాయాలు ఏర్పాటు చేశామని, మండల స్థాయిలో గెలుపొందిన జట్టును జిల్లా స్థాయి టోర్నీకి పంపడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులను ప్రోత్సహించాలన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిర్ణయం మేరకు టోర్నీ నిర్వహిస్తూ విజేతలకు ప్రథమ బహుమతిగా 50000, ద్వితీయ బహుమతిగా 25000లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎలాంటి ఆటంకాలు లేకుండా టోర్నీలో పాల్గొని విజయవంతం చేయాలని యువతకు సిద్దం వేణు సూచించారు. రైతు సమన్వయ సమితి మండల మాజీ అధ్యక్షుడు చేరుకుపెల్లి రాజిరెడ్డి, ఉడుతల వెంకన్న, జితేందర్, లక్ష్మారెడ్డి, రడం ప్రవీణ్, పట్నం శ్రీనివాస్, సావనపెల్లి అనీల్, ఎండి.సాదుల్, ఎలవేని రమేష్, చందన్, వంశీ, ప్రశాంత్ రెడ్డి, భాస్కర్, రాజిరెడ్డి, సిద్ధం సాగర్ తదితరులు టోర్నీ ప్రారంభంలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత: రామగుండం సీపీ, పెద్దపల్లి కలెక్టర్




**సుల్తానాబాద్, (క్రైమ్ న్యూస్):** చిన్నపాటి నిర్లక్ష్యపు చర్యతో జరిగే రోడ్డు ప్రమాదాల వల్ల ప్రాణాలు కోల్పోవడమే కాకుండా, ఆయా కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గర్రెపల్లి గ్రామంలో సర్పంచ్ వీరగోని రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'అరైవ్ -- అలైవ్' అవగాహన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. ప్రతి వాహనదారుడు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వంటివి ప్రాణాపాయానికి దారితీస్తాయని హెచ్చరించారు. రోడ్డు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, పిల్లలకు చిన్నప్పటి నుంచే ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలని కోరారు. కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ.. ప్రమాదం జరిగిన మొదటి గంట (గోల్డెన్ అవర్) అత్యంత కీలకమని, ఆ సమయంలో బాధితులకు వైద్యం అందిస్తే ప్రాణాలు కాపాడవచ్చని తెలిపారు. హిట్ అండ్ రన్ కేసుల్లో బాధితులకు ప్రభుత్వం రూ. 2 లక్షల ఆర్థిక సహాయం అందిస్తోందని, గత ఏడాది జిల్లాలో 30 మందికి ఈ సాయం అందించామని పేర్కొన్నారు. అలాగే, ప్రమాద బాధితులను ఆసుపత్రికి తరలించే వారికి 'రహ వీర్' పథకం కింద రూ. 25 వేల ప్రోత్సాహకం అందజేస్తామని, పోలీసులు కేసుల పేరుతో వేధిస్తారనే అపోహలు వీడాలని స్పష్టం చేశారు. త్వరలోనే ప్రైవేట్ ఆసుపత్రుల్లో కూడా రూ. 1.5 లక్షల వరకు ఉచిత చికిత్స అందించే పథకం అమలులోకి రానుందని వెల్లడించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు గ్రామాల్లో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు, గర్రెపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కమిటీ పనితీరు అభినందనీయమని సీపీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ భషిరోద్దీన్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, సీఐలు సుబ్బారెడ్డి, అనిల్ కుమార్, ఎస్సై చంద్రకుమార్, ఎంవీఐ మధు, పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## భాధ్యతలు చేపట్టిన ఇల్లంతకుంట నూతన తహాశీల్దార్



**ఇల్లంతకుంట, ఎప్రిల్ 13(ది క్రైమ్ న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల నూతన తహశీల్దార్‌గా ఆర్.సురేష్ కుమార్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఉప తహశీల్దార్, ఆర్ఐలు, కార్యాలయ సిబ్బంది నూతన తహశీల్దార్ కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. మండల ప్రజలకు మెరుగైన సేవలు అందేలా తనవంతు సహకారం అందిస్తానని సురేష్ కుమార్ తెలిపారు..

# అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలి.!

● టి యు డబ్ల్యూ జే (ఐ జె యు) జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి ● కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ సమావేశం



**సంగారెడ్డి, ఏప్రిల్ 13(ది క్రైమ్ న్యూస్):** సంగారెడ్డి జిల్లాలో నూతనంగా ఏర్పడిన అక్రిడిటేషన్ కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య సోమవారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలోని జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డుల జారీపై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో గురించి ఆరా తీశారు. టీయూడబ్ల్యూజేఐజేయు సంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షుడు బండారు యాదగిరి , ఫోటో జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు ఆరిఫ్ లు జిల్లా కలెక్టర్ ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా బండారు యాదగిరి మాట్లాడుతూ అర్హులందరికీ అక్రిడేషన్ కార్డులను మంజూరు చేయాలని కోరారు. జిల్లాలో చాలా సంవత్సరాలుగా అర్హులైన వారు జర్నలిస్టులుగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. సంగారెడ్డి పట్టణంతో పాటు నియోజకవర్గ కేంద్రాలలో , మండలాల్లో అర్హులు చాలామంది ఉన్నారని చెప్పారు.వీరందరికీ కూడా సకాలంలో అక్రిడిటేషన్ కార్డులను జారీ చేస్తే బాగుంటుందని వివరించారు. జిల్లాలో ప్రింట్ మీడియాతో పాటు ఎలక్ట్రానిక్ మీడియాలో , ఉర్దూ , ఇంగ్లీష్ పత్రికలలో అనేకమంది నిత్యం వార్తలు రాస్తున్నారని చెప్పారు. ఇటీవల కాలంలో స్థానికంగా కూడా కొత్త పత్రికలను ఏర్పాటు చేశారని చెప్పారు. కేబుల్ టీవీలలో కూడా అనేక వార్తలు ప్రసారం అవుతున్నాయని అన్నారు. వీడియో గ్రాఫర్లు ఫోటోగ్రాఫర్లుగా చాలామంది వృత్తికి అంకితమై పని చేస్తున్నారని వివరించారు. జర్నలిజమే ప్రధాన వృత్తిగా స్వీకరించి అనేక ఆటుపోట్లను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రస్తుతం జర్నలిస్టులంతా దరఖాస్తులు చేసుకుంటున్నారని అన్నారు. వారందరికీ కూడా ప్రభుత్వం తరపున లభించే గుర్తింపు కార్డుగా అక్రిడిటేషన్ ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు ఎంతమంది దరఖాస్తు చేశారు ?ఇంకా ఎంత మంది దరఖాస్తు చేసే అవకాశం ఉన్నది ?అని అడిగారు. జర్నలిజం కోసం అంకితమై పనిచేస్తున్న వారి పేర్లను ప్రతిపాదిస్తే బాగుంటుందని ఈ సందర్భంగా ఆమె సూచించారు. సంగారెడ్డి జిల్లా యూనియన్ తరపున తనను ప్రతిపాదించినందుకు రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ ప్రధాన కార్యదర్శి రామ్ నారాయణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఎ కే ఫైసల్ లకు బండారు యాదగిరి కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల హక్కుల కోసం సంక్షేమం కోసం తమ సంఘం నిరంతరం పాటుపడుతుందని ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన అన్నారు. డిపిఆర్ఓ విజయలక్ష్మి తో పాటు సభ్యులుగా నియమితులైన యోగానంద రెడ్డి, శ్రీధర్, వై ప్రభాకర్, జి ప్రభాకర్, ఆరిఫ్, అక్రముద్దీన్, మురారి, సిద్ధిక్ అహ్మద్ పాల్గొన్నారు.

# ఆఖరి మజిలికి ముక్తిఆశ్రమ్...

- పేదోడికి అండగా పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ - బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శ





**రామగిరి, ఏప్రిల్ 13(ది క్రైమ్ న్యూస్):-** అద్దె ఇంట్లో ఉంటూ ఆఖరి మజిలీకి అష్టకష్టాలు పడే పేదోడికి ముక్తి ఆశ్రమం భరోసా ఇస్తోంది. అద్దె ఇంట్లో ఉంటున్న కుటుంబంలో ఎవరైనా చనిపోతే అంతిమ కార్యక్రమం ఆ అద్దె ఇంట్లో నిర్వహించేందుకు ఇంటి యజమానులు అడ్డుకుంటుంటం సమాజంలో జరుగుతూనే ఉన్నాయి. ఒకరు చనిపోతే గౌరవించాల్సిన పరిస్థితులు ఉన్నా కట్టుబాట్లు, ఆచారాల పేరుతో పేదోడిని ఇబ్బందులకు గురి చేసిన సందర్భాలుఉన్నాయి. నియోజకవర్గంలో ఎంతో మంది పేదలు తమ కుటుంబసభ్యుడు చనిపోతే అద్దె ఇంట్లో ఉంటలేక చివరకు పార్థివ దేహాన్ని రోడ్డుపైనే ఉంచిన సందర్భాలు అనేక ఉన్నాయి. పేదోడి ఆఖరి మజిలీకి కుటుంబసభ్యులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని పుట్ట లింగమ్మ చారిటబుల్ ఆధ్వర్యంలో మంథని పట్టణంలోని బస్ డిపో సమీపంలో ముక్తి ఆశ్రమం నిర్మించారు. అద్దె ఇంట్లో ఉంటూ ఎవరైన చనిపోతే వారి అంతిమ సంస్కారాలతో పాటు కర్మకాండ పూర్తి చేసుకునే వరకు ఈ ముక్తి ఆశ్రమంలో ఉండి చేసుకునే విధంగా సదుపాయాలు కల్పించారు. ఈ మేరకు మంథని పట్టణం పద్మశాలి వీధిలోని నరేడ్ల శేఖర్ ఓ ఇంట్లో కిరాయి ఉంటున్నారు. ఈ క్రమంలో నరెడ్ల శేఖర్ మరణించగా అద్దె ఇంట్లో కార్యక్రమాలు నిర్వహించేందుకు ఇంటి యజమాని అంగీకరించలేదు. దీంతో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ముక్తి ఆశ్రమంలో వారి అంతిమ కార్యక్రమం చేసుకుంటున్నారు. సోమవారం శేఖర్ కుటుంబసభ్యులను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. ముక్తి ఆశ్రమం మీలాంటి పేదోళ్ల కోసమే ఏర్పాటు చేశామని, పేదోడి ఆఖరి మజిలీలో ఎలాంటి ఇబ్బందులు రాకూడనే ఆలోచనతో ముక్తీ ఆశ్రమ నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు. భాధలో ఉన్నోళ్లకు కొంత రిలీఫ్ కల్గిగేలా...నరెడ్ల రాజేష్, మంథని. కుటుంబంలో ఒకరిని కోల్పోయి సొంత ఇల్లు లేక ఎక్కడికి వెళ్లాలో తెలియకు బాధలో ఉండేవాళ్లకు ముక్తీఆశ్రమ్ ఎంతో రిలీఫ్ ఇస్తుంది. మా నాన్న నరెడ్ల శేఖర్‌ను ఇటీవల రెగ్యులర్ చెకప్ కోసం కరీంనగర్ ఆస్పత్రికి తీసుకెళ్లా..అస్పత్రిలోనే హర్ట్‌స్టోక్ వచ్చి మరణించారు. అయితే మేము అద్దె ఇంట్లో ఉంటున్న క్రమంలో కార్యక్రమాలు ఎలా చేయాలని బాధపడ్డా. మా తమ్ముళ్లకు ఫోన్ చేసి పరిస్థితిని వివరించా. మంథనిలో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ వారి ముక్తీ ఆశ్రమ్ ఉంది, ఉచితంగా మనలాంటోళ్ల ఇస్తారని చెప్పారు వెంటనే ఇక్కడకు వచ్చాం. ఇక్కడ వసతులు, సౌకర్యాలు చేస్తుంటే మా బాధను మరిచిపోయాం. పుట్ట మధన్న గొప్ప ఆలోచన తో పేదవారి కోసం ఇలాంటి ముక్తీఆశ్రమ్ నిర్మించడం ఆయన మంచితనానికి నిదర్శనం. ఒక కుటుంబం కార్యక్రమాలు పూర్తయ్యే వరకు తమ సొంత ఇంటిలో ఎలా ఉంటారో అదే రీతిలో ఇక్కడ వసతులు సౌకర్యాలు ఉన్నయ్. ప్రతి ఇంటికి ఒక పెద్ద కొడుకుగా పుట్ట మధన్న సేవలు చేస్తున్నరు. ఇలాంటి సౌకర్యం కల్పించిన మధన్నకు మా కృతజ్ఞతలు.

## ఉదయాన్నే ఖాళీకడుపుతో ఇవి రెండంటే రెండే ఆకులు తినడం అలవాటు చేసుకోండి..! క్రమంగా మ్యాజిక్ చూస్తారు..



తులసిలో యాంటీఆక్సిడెంట్, యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. రోగాల బారిన పడకుండా శరీరాన్ని రక్షిస్తుంది. సీజనల్ వ్యాధులను దూరం చేయడంలో ఇవి ముఖ్యపాత్ర పోషిస్తాయి. తులసి ఆకులను తినటం వల్ల మనసును ప్రశాంతంగా ఉంచి, ఒత్తిడి, ఆందోళనను తగ్గిస్తుంది. తులసి ఆకులు పళ్లు, చిగుళ్ళ ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు సహాయపడుతుంది. తులసి ఆకుల రసం లేదా కషాయాన్ని నోటితో పుక్కిలించి ఉమ్మేయటం వల్ల నోటి నుంచి వచ్చే వాసన తగ్గిపోతుంది. వర్షాకాలంలో తులసి ఆకులను తినడం వల్ల శ్వాసకోశ సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. ఇది శ్వాసకోశ వ్యవస్థను శుభ్రపరుస్తుంది. జలుబు, దగ్గు, గొంతు నొప్పి వంటి సమస్యలను తగ్గిస్తుంది. తులసి ఆకులను నమలడం వల్ల దానిలోని పోషకాల వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఇది అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యలను కూడా తగ్గిస్తుంది. ఆకలిని నియంత్రించడంలో కూడా ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. పరగడుపునే తులసి ఆకులను తినటం వల్ల రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. మధుమేహం ఉన్నవారికి చాలా మంచిది. అంతేకాదు, తులసిలోని యాంటీ ఆక్సిడెంట్లు గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. రక్తపోటును తగ్గించి, హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. తులసిలో విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ కె వంటి అనేక రకాల విటమిన్లు ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచి చర్మ ఆరోగ్యాన్ని కాపాడతాయి. తులసిలో కాల్షియం, మెగ్నీషియం, ఫాస్పరస్, ఐరన్, పొటాషియం వంటి ఖనిజాలు కూడా పుష్కలంగా ఉన్నాయి. ఎముకల ఆరోగ్యానికి, రక్త ప్రసరణకు, నరాల ఆరోగ్యానికి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు.

## ఇలాంటి లక్షణాలు కనిపిస్తున్నాయా..? డయాబెటిస్ రోగానికి చేరువైనట్లే..



ప్రస్తుతం మారుతున్న జీవనశైలి, తప్పుడు ఆహారపు అలవాట్ల వల్ల మధుమేహం (డయాబెటిస్) కేసులు వేగంగా పెరుగుతున్నాయి. మధుమేహం ముందు పరిస్థితిని అంటే.. రోగం ప్రారంభానికి ముందు ప్రీడయాబెటిస్ అని పిలుస్తారు. మధుమేహం ప్రారంభ దశలో రక్తంలో చక్కెర స్థాయిలు సాధారణం కంటే ఎక్కువగా ఉంటాయి.. క్రమంగా పెరుగుతుంటాయి.. అయితే.. ప్రీడయాబెటిస్‌ను గుర్తించడం చాలా ముఖ్యం. ఎందుకంటే ఇది మధుమేహం ప్రారంభ సంకేతం.. ఈ దశలో సరైన చర్యలు తీసుకుంటే, ఈ వ్యాధిని నివారించడం సాధ్యమవుతుంది. వైద్య నిపుణుల ప్రకారం.. ప్రీడయాబెటీస్ రోగులలో రక్తంలో చక్కెర స్థాయి నియంత్రణ లేకుండా పోయే అవకాశం ఉంది.. ఇది తరువాత టైప్ 2 మధుమేహం రూపాన్ని తీసుకోవచ్చు.. సరైన సమయంలో గుర్తించడం ద్వారా డయాబెటిస్ ను నియంత్రించవచ్చు. సరైన వైద్యాన్ని తీసుకోవచ్చు.. ప్రీడయాబెటిస్ లక్షణాలు: ప్రీడయాబెటిస్ లక్షణాలు తరచుగా చాలా తక్కువగా ఉంటాయి.. ప్రజలు సాధారణంగా వాటిని విస్మరిస్తారు. కానీ అలసట, తరచుగా దాహం, ఆకలి పెరగడం, బరువులో అవాంఛనీయ మార్పులు వంటి చిన్న చిన్న సమస్యలపై శ్రద్ధ పెట్టాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఎక్కువసార్లు మూత్రవిసర్జన చేయడం, తరచుగా పుండ్లు కావడం, చూపు స్పష్టంగా లేకపోవడం, గాయాలు, దెబ్బలు త్వరగా మానకపోవడం కూడా ప్రీడయాబెటిస్ సంకేతాలే.. ఈ లక్షణాలు కనిపిస్తే, వెంటనే రక్తంలో చక్కెరను తనిఖీ చేయాలి. సమయానుకూలంగా పరీక్షలు చేయించుకోవడం – జీవనశైలిలో మార్పులు తప్పనిసరి.. ఇంకా, మంచి ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యమని వైద్యనిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా వారి కుటుంబంలో మధుమేహం ఉన్నా.. ఇలాంటి లక్షణాలు కనిపించినప్పుడు రక్తంలో చక్కెరను క్రమం తప్పకుండా పరీక్షించడం అవసరం. రెగ్యులర్ పరీక్షల ద్వారా, ప్రీడయాబెటిస్‌ను గుర్తించడం మాత్రమే కాకుండా దానిని సకాలంలో నియంత్రించవచ్చు. ప్రిడయాబెటిస్ రిస్క్ నుంచి ఇలా బయటపడండి: ఆరోగ్యకరమైన ఆహారం, పండ్లు, కూరగాయలు, గింజలు, తృణధాన్యాలు, ఆలివ్ నూనె అధికంగా ఉండే ఆహారం ప్రిడయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. మరింత చురుకుగా ఉండటం, బరువు తగ్గడం, ధూమపానం మానేయడం, అవసరమైన మేరకు మందులు తీసుకోవడం ద్వారా ప్రిడయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గించవచ్చు..

## కర్నె అరవింద్ కు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే రసమయి



**బెజ్జెంకి, ఏప్రిల్ 13(ది క్రైమ్ న్యూస్):** మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ సోదరుని కుమారుడు, ఉద్యమ కారుడు బిఆర్ఎస్ యువజన నాయకుడు కర్నె అరవింద్(35) గుండెపోటుతో ఆదివారం మృతి చెందగా మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సోమవారం హైదరాబాద్ ఇబ్రహీంనగర్ లోని ఆయన నివాసానికి వెళ్లి అరవింద్ చిత్ర పటానికి పూలు వేసి నివాళులర్పించారు. అరవింద్ అకాల మరణం పార్టీకీ ఆయన కుటుంబానికి తీరని లోటని, అరవింద్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ ఆ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## సాక్స్ లేకుండా షూస్ వేసుకుంటున్నారా? నష్టాలు ఏంటో తెలుసుకోండి!

సాధారణంగా చాలా మంది సాక్స్ లేకుండా షూస్ వేసుకుంటారు. ఇటీవలి కాలంలో కూడా యువతలో ఇలాంటి ఫ్యాషన్ ఎక్కువగా ఉంది. సాక్స్ లేకుండా షూస్ వేసుకోవడం వల్ల పాదాల్లో దుర్వాసన రావడమే కాకుండా ఆరోగ్యం కూడా పాడవుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. శరీరంలో చెమట ఎక్కువగా ఉండే భాగాలలో పాదాలు ఒకటి. అలాగే రోజంతా షూస్ వేసుకోవడం వల్ల చెమట ఎక్కువగా పడుతుంది. అందుకే దీనిని వదిలించుకోవడానికి, వాసనను నివారించడానికి, పాదాలను పొడిగా ఉంచడానికి సాక్స్ ఉత్తమం. వీటన్నింటితో పాటు, ఇది తరచుగా పాదాలకు చెమట పట్టడాన్ని నివారిస్తుంది. అందుకే సాక్స్ లేకుండా బూట్లు ధరించడం వల్ల కలిగే నష్టాలు ఏమిటి? సాక్స్ మన పాదాలను ఎలా ఆరోగ్యంగా ఉంచుతుంది? దానికి సంబంధించిన పూర్తి సమాచారం తెలుసుకుందాం. వేసవికి మాత్రమే కాకుండా శీతాకాలానికి కూడా మంచిది: సాక్స్ ధరించడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇది అనేక రకాల బ్యాక్టీరియా నుండి మిమ్మల్ని రక్షిస్తుంది. అలాగే వీటిని ధరించడం వల్ల ఎలాంటి ఫంగల్ లేదా బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లు దరిచేరవు. సాక్స్ వేసవిలో చెమట పట్టకుండా నిరోధించడమే కాకుండా శీతాకాలానికి కూడా మేలు చేస్తుంది. ఎందుకంటే ఆ సమయంలో సాక్స్ వేసుకోవడం వల్ల జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే ఇవి మీ పాదాలను వెచ్చగా ఉంచుతాయి. అలర్జీ సమస్య: సాక్స్ ధరించకుండా షూస్ వేసుకునే వారికి అలర్జీ సమస్య రావచ్చు. కొంతమందికి చాలా సున్నితమైన చర్మం ఉంటుంది. అందుకే అబ్బాయిలు, సాక్స్ లేకుండా బూట్లు ధరించవద్దు. లేకపోతే చాలా మందికి పాదాలకు చెమట పట్టడం, వారి పాదాలకు అనేక రకాల సమస్యలు వస్తాయి. చెమట బూట్ల లోపల తేమను మరింత పెంచుతుంది. ఇది వివిధ రకాల బ్యాక్టీరియా లేదా ఫంగల్ ఇన్ఫెక్షన్లకు దారి తీస్తుంది. కొందరికి సాక్స్ లేకుండా షూస్ వేసుకోవడం వల్ల పాదాలకు పొక్కులు వస్తాయి. ఇలాంటి సమస్య రాకుండా ఉండాలంటే బూట్లు వేసుకునే వారు సాక్స్ ధరించాలని నిపుణులు చెబుతున్నారు.

## పెసర పిండితో ఇలా చేస్తే ముఖంపై జిడ్డు, మృతకణాలు మాయం..! అదిరి పోయే అందం మీ సొంతం..

మన వంటింట్లో లభించే సహజ సిద్ధమైన పదార్థాలు మన చర్మ సౌందర్యాన్ని పెంచడమే, చర్మం ఎంతో ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. ఇందులో పెసలు మన చర్మ సౌందర్యాన్ని పెంచడంలో చక్కగా పని చేస్తుందని చెబుతున్నారు. చర్మానికి ఇది చేసే మేలు అంతా ఇంతా కాదు. చర్మాన్ని మృదువుగా చేయడంలోనూ, చర్మానికి మెరుపును ఇవ్వడంలోనూ, చక్కటి రంగు తేలేలా చేయడం లోనూ పెసర్లు చక్కగా పని చేస్తాయి. ఇందుకోసం కొద్దిగా పెసరపప్పు తీసుకుని బాగా ఎండబెట్టి పొడిలా చేసుకుని నిలువ చేసుకోవాలి. దీనిని ఫేస్ ప్యాక్ లాగా వేసుకోవాలి అనుకున్నప్పుడల్లా ఆ పెసరపిండిని వినియోగించుకోవచ్చు. రెండు టీ స్పూన్ల పెసరపప్పు పొడిని తీసుకొని అందులో కాస్త పసుపు వేసుకోవాలి. అందులో కావాల్సినంతా మోతాదులో పచ్చిపాలను కలుపుకుంటూ మెత్తటి పేస్ట్ లా తయారు చేసుకోవాలి. ఇపుడు ఆ మిశ్రమాన్ని ఫేస్ ప్యాక్‌లా ముఖానికి అప్లై చేసుకోవాలి. ఆ తర్వాత పదిహేను ఇరవై నిమిషాలకు ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి... ఇలా వారానికి రెండు మూడు సార్లు చేయడం వలన చక్కటి ఫలితాలను పొందగలరు. మూడు టీ స్పూన్ల పెసరపిండి, ఒక టీ స్పూను బియ్యప్పిండి, కొద్దిగా పసుపు వేసి దానికి రోజ్ వాటర్ కలిపి మెత్తని పేస్ట్ లా చేసుకోవాలి. తర్వాత ఆ పేస్ట్ ను ముఖానికి అప్లై చేసుకుంటూ బాగా మసాజ్ చేయాలి. ఇలా చేయడం వలన చర్మ రంధ్రాలోని మురికి, బ్యాక్టీరియా పోయి చర్మం కాంతి వంతంగా కనిపిస్తుంది. చర్మం బరకగా కనిపిస్తుంటే ఇబ్బందిగా ఉంటుంది. అలాంటప్పుడు కప్పు పెసర పిండిలో చెంచా నిమ్మరసం, చెంచా ఆలివ్ నూనె కలిపి ఆ మిశ్రమాన్ని ఒంటికి పట్టించి నలుగులా రుద్దుకోవాలి. ఇలా రోజూ చేస్తుంటే మృతకణాలు తొలగి చర్మం నునుపుగా మారుతుంది.

## మీకెప్పుడైనా తీవ్ర భయం, ఆందోళనగా అనిపిస్తే.. వెంటనే ఇలా చేయండి!

మనిషి శారీరకంగా ఎంత ఆరోగ్యంగా ఉన్నా, మానసికంగా ప్రశాంతత లేకపోతే జీవన గందరగోళంగా ఉంటుంది. సరైన సమయంలో చికిత్స తీసుకోకుంటే దీర్ఘకాలిక రుగ్మతలకు దారి తీస్తుంది. తద్వారా విపరీత ఆలోచనలతో ఆత్మహత్యలకు ప్రేరేపిస్తుంది. మితిమీరిన ఆందోళన, పని ఒత్తిడి, కుటుంబ సమస్యల గురించి అతిగా ఆలోచించడం మిమ్మల్ని మానసికంగా, శారీరకంగా అనారోగ్యానికి గురి చేస్తుంది. ఇది ఆందోళన వంటి సమస్యలను కూడా కలిగిస్తుంది. ఇది ఒక రకమైన మానసిక రుగ్మత. ఇది నిద్రను కూడా ప్రభావితం చేస్తుంది. కండరాల ఒత్తిడిని పెంచుతుంది. జీర్ణ సమస్యలు, చిరాకు, ఏకాగ్రత లేకపోవడం, తీవ్ర భయాందోళనలకు గురవుతుంటారు. దేశంలో దాదాపు 88% మంది ప్రజలు ఏదో ఒక రకమైన ఆందోళనతో బాధపడుతున్నారని ఒక అధ్యయనం వెల్లడించింది. అంటే ప్రతి 100 మందిలో 88 మంది ఈ మానసిక రుగ్మతకు గురవుతున్నారన్నమాట. కాబట్టి మీ చుట్టుపక్కల ఎవరైనా పానిక్ అటాక్‌తో బాధపడుతున్నట్లయితే, ఇలా చేయండని మానసిక వైద్యులు సలహా ఇస్తున్నారు. మీరూ పానిక్ అటాక్‌తో బాధపడుతుంటే ఎలా సహాయం చేయాలో ఇక్కడ తెలుసుకుందాం.. నీళ్లు తాగడం వల్ల వారిలో కొంత భయం, ఆందోళన తగ్గుతాయి. చల్లటి నీరు తాగడం వల్ల పారాసింపథెటిక్ నాడీ వ్యవస్థ ఉత్తేజితమవుతుంది. ఇది వ్యక్తిని శాంతింపజేయడానికి సహాయపడుతుంది. తీవ్ర భయాందోళనకు గురైతే వెంటనే చేతులు, కాళ్ళను చల్లటి నీటితో కడగాలి. అలాగే టవల్‌ను తడిపి మీ ముఖం లేదా మెడపై ఉంచుకోవాలి. ఇది భయం నుండి కొంచెం శాంతపరచడానికి సహాయపడుతుంది. మీ చుట్టుపక్కల లేదా ఇంట్లో ఎవరైనా భయాందోళనకు గురవుతున్నట్లు అనిపిస్తే.. మీరు వారి ప్రవర్తనను చూస్తే దూరంగా ఉండకండి.బదులుగాఆవ్యక్తిని సౌకర్యవంతమైన కుర్చీ లేదా సోఫాలో కూర్చోబెట్టి.. కాసేపు మీరు వారితో గడపడానికి ప్రయత్నించాలి.



# రైల్వే శాఖ షాకింగ్ నిర్ణయం..

## రూ. 30వేల కోట్ల వందేభారత్ రైళ్ల టెండర్ రద్దు..



దేశంలో ప్రముఖ రవాణా సాధనమైన రైల్వేను మరింత అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దానిలో భాగంగా నూతనంగా వందేభారత్ రైళ్లను నడుపుతోంది. వీటిని మరింత గా ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రణాళిక రూపొందించింది. దీనిలో భాగంగా వంద వందే భారత్ రైళ్ల తయారీకి ఆల్‌స్టోమ్ ఇండియా కంపెనీతో గతంలో ఒప్పందం కుదుర్చుకుంది. కానీ ఈ 30 వేల కోట్ల టెండర్ ను ఇటీవల భారతీయ రైల్వే రద్దు చేసుకుంది. ఈ నిర్ణయం వెనుక అనేక కారణాలు ఉన్నాయి. ఒక్కో రైలుకు రూ.150.9 కోట్ల బిడ్.. వందే భారత్ రైళ్ల కోసం 2023 మే 30వ తేదీన తెరిచిన టెండర్లలో ఆల్‌స్టోమ్ కంపెనీ అత్యల్ప బిడ్డర్ గా నిలిచింది. ఈ కంపెనీ ఒక్కో రైలు తయారీకి రూ.150.9 కోట్ల బిడ్ వేసింది. అయితే ఈ ధర ఎక్కువగా ఉందని రూ.140 కోట్లకు తగ్గించుకోవాలని రైల్వే కోరింది. కానీ రూ.145 కోట్లకు ఒప్పందం కుదుర్చుకోవాలని ఆ కంపెనీ భావిస్తోంది. ఈ నేపథ్యంలో ధర ఎక్కువగా ఉండడంతో రైల్వే ఈ రూ. 30 వేల కోట్ల టెండర్ ను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. వంద వందే భారత్ అల్యూమినియం బాడీ రైళ్ల తయారీతో పాటు నిర్వహణ కోసం ఈ టెండర్ ను వేశారు. రద్దు విషయం నిజమే.. భారతీయ రైల్వే టెండర్ ను రద్దు చేసుకున్న విషయాన్ని ఆల్‌స్టోమ్ ఎండీ ఒలివియర్ లోయిసన్ ధ్రువీకరించారు. ఆర్డర్‌ను రద్దు చేసినప్పటికీ భవిష్యత్తులో అవసరమైతే మద్దతు ఇవ్వడానికి తమ కంపెనీ సిద్ధంగా ఉందని తెలిపారు. ఒక్కో రైలుకు ఈ కంపెనీ వేసిన రూ.150.9 కోట్ల ధర ఎక్కువగా ఉందని రైల్వే టెండర్ ప్యానెల్ గుర్తించింది. దాన్ని రూ. 140 కోట్లకు పరిమితం చేయాలని కోరింది. అయితే ఒక్కో రైలు సెట్‌కు రూ.145 కోట్లతో ఒప్పందం కుదుర్చుకోవాలని ఆల్ స్టోమ్ భావించింది. రైల్వే తెరిచిన రూ. 30వేల కోట్ల టెండర్‌కు వీరిదే అత్యల్ప బిడ్. మరో బిడ్ అయిన స్విస్ తయారీదారు స్టాడ్లర్ రైల్, హైదరాబాద్‌కు చెందిన మేధా సర్వో డ్రైవ్‌లతో కూడిన కన్సార్టియం ఒక్కో రైలు సెట్‌కు రూ. 170 కోట్ల బిడ్ వేసింది. గతంలో ఇలా.. గతంలో 200 వందే భారత్ స్లీపర్ ట్రైన్ సెట్‌ల తయారీకి ఒక రేక్‌కు రూ. 120 చొప్పున గతంలో కాంట్రాక్ట్ మంజూరు చేసినట్లు రైల్వే అధికారి తెలిపారు. ప్రస్తుతం ఉన్న బిడ్ లో ఈ ధర ఎక్కువగా ఉందని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో మరోసారి టెండర్ వేయాలని నిర్ణయం తీసుకున్నారు. దీని కోసం కొన్ని నిబంధనలను సవరించనున్నారు. గతంలో మాదిరిగా కేవలం రెండు కంపెనీలే కాకుండా ఈసారి ఎక్కువ కంపెనీలు పాల్గొనేలా చర్యలు తీసుకుంటారని సమాచారం. అర్హతలు.. టెండర్ కు వచ్చే కంపెనీలకు కొన్ని అర్హతలు ఉండాలి. అవి ఏడాదికి కనీసం ఐదు రైలుసెట్లను తయారు చేయగలిగే సామర్థ్యం కలిగి ఉండాలి. ఇందుకోసం వాటికి పరిశోధన మరియు అభివృద్ధి సౌకర్యం అవసరం. రైల్వే క్లాంట్రాక్ట్ ప్రకారం.. ఏడు సంవత్సరాలలోపు వంద రైలు సెట్టు డెలివరీ చేయాలి. గెలిచిన బిడ్డర్ డెలివరీ తర్వాత రూ.13 వేల కోట్లు అందుకుంటారు. ఆ తర్వాత 35 ఏళ్ల పాటు నిర్వహణ కోసం అదనపు రూ.17 వేల కోట్లు అందిస్తారు. హర్యానాలోని సోనేపట్ లో ఈ రైళ్లను తయారు చేయాలి.

# ఆ బ్యాంకుల్లో లోన్లు తీసుకున్న వారికి షాక్!



మరింత భారం కానున్న ఈఎంఐ.. పూర్తి వివరాలు.. మన దేశంలో వివిధ రుణాలపై వడ్డీ రేట్లు పెరగనున్నాయి. బ్యాంకులు ఈ మేరకు తమ రేట్లను సవరించాయి. దేశంలోని ప్రముఖ బ్యాంకులు అయిన బ్యాంక్ ఆఫ్ బరోడా, యూకో బ్యాక్, కెనరా బ్యాంక్ వంటివి ఇప్పటికే తమ బ్యాంకుల్లో మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేట్లు(ఎంసీఎల్‌ఆర్)ను పెంచుతున్నట్లు ప్రకటించాయి. ఆగస్టు 12 నుంచి ఈ సవరించిన రేట్లు అమలులోకి వచ్చాయి. ఇప్పటికే ప్రముఖ బ్యాంకింగ్ దిగ్గజమైన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ)తో పాటు పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా వంటి సంస్థలు ఎంసీఎల్‌ఆర్ ను పెంచాయి. ఈ క్రమంలో రుణ గ్రహీతలపై భారం ఎలా ఉంటుంది? ఏ బ్యాంకు ఎంత మేర ఎంసీఎల్‌ఆర్‌ను పెంచింది? తెలుసుకుందాం రండి.. కారణం ఇదే.. ఆగస్టు 8న జరిగిన సమావేశంలో ఆర్‌బీఐ మానిటరీ పాలసీ నేపథ్యంలో రెపో రేటును 6.50 శాతం వద్ద కొనసాగించింది. దానిలో ఎటువంటి మార్పు చేయలేదు. దీంతో బ్యాంక్ ఆఫ్ బరోడా (బీఓబీ) , కెనరా బ్యాంక్, యూకో బ్యాంక్లు ఎంసీఎల్‌ఆర్ ను పెంచుతున్నట్లు గత శుక్రవారం ప్రకటించాయి. బ్యాంక్ ఆఫ్ బరోడా.. ఆగస్టు 12 నుంచి అమలులోకి వచ్చేటటువంటి నిర్దిష్ట అవధులపై 5 బేసిస్ పాయింట్ల మేర ఎంసీఎల్‌ఆర్ పెంచాలని బీఓబీ నిర్ణయించింది. ఈ పెరుగుదల తర్వాత ఎంసీఎల్‌ఆర్ రేటు ఆరునెలలకు 8.75 శాతం, ఒక సంవత్సరానికి 8.95 శాతం ఉంటుంది. కెనరా బ్యాంక్.. ఈ బ్యాంక్ కూడా తన ఎంసీఎల్‌ఆర్ ను ఆగస్టు 12 నుంచి 5 బేసిస్ పాయింట్లు పెంచాలని నిర్ణయించింది. ఈ పెరుగుదల తరువాత.. ఆరు నెలల ఎంసీఎల్‌ఆర్ 8.80, ఒక సంవత్సరానికి 9 శాతం అవుతుంది. యూకో బ్యాంక్.. దీనిలో కొత్త రేట్లు ఆగస్టు 10 నుంచి అమలులోకి వచ్చాయి. నిర్దిష్ట కాలపరిమితిపై 5 బేసిస్ పాయింట్ల మేర ఎంసీఎల్‌ఆర్ ను పెంచాలని బ్యాంక్ నిర్ణయించింది. సవరించిన ఆరు నెలల, ఒక సంవత్సరం ఎంసీఎల్‌ఆర్ వరుసగా 8.80 శాతం, 8.95 శాతంగా ఉంది. ఫ్లోటింగ్ రేట్ ఉన్న వారికి.. ఇప్పటికే రుణాలు కలిగి ఉన్న వారిపై ఈ చర్య కారణంగా ఈఎంఐ భారం పెరగనుంది. అయితే ఫిక్స్ డ్ వడ్డీ ఉంటే ఎలాంటి ఇబ్బంది లేదు. అయితే ఫ్లోటింగ్ రేట్ ఆఫ్ ఇంటరెస్ట్ పై లోన్ తీసుకున్న వారిపై ఈ భారం పడనుంది. ఈ బ్యాంకులు ఇప్పటికే.. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గత నెలలోనే ఎంసీఎల్‌ఆర్ రేటును 5-10 బేసిస్ పాయింట్లు పెంచింది. దీనిలో ప్రస్తుతం ఆరు నెలల ఎంసీఎల్‌ఆర్ 8.75 శాతం, ఏడాదికి 8.85 శాతం వద్ద ఉన్నాయి. ఈ నెల ప్రారంభంలో, పంజాబ్ నేషనల్ బ్యాంక్ కూడా తన ఎంసీఎల్‌ఆర్ 5 బేసిస్ పాయింట్లు పెంచింది. ప్రస్తుతం ఆరు నెలల ఎంసీఎల్‌ఆర్ 8.75 శాతం, ఏడాదికి 8.90 శాతంగా ఉంది. అలాగే బ్యాంక్ ఆఫ్ ఇండియా తన ఒక సంవత్సరం ఎంసీఎల్‌ఆర్ ని ఆగస్టు 1 నుంచి 5 బేసిస్ పాయింట్లు పెంచి 8.95 శాతానికి పెంచింది. ఇండియన్ బ్యాంక్ తన ఓవర్‌నైట్ తో పాటు ఒక నెల ఎంసీఎల్‌ఆర్ ని ఒక్కొక్కటి 5 బేసిస్ పాయింట్లు పెంచి వరుసగా 8.20 శాతం, 8.45 శాతానికి పెంచింది. ఇవి ఆగస్ట్ 3 నుంచి అమలులోకి వచ్చాయి.

## నెలకు రూ. 1లక్ష పెన్షన్ కావాలా? ఇలా చేస్తే.. సాధ్యమే..



మన దేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన పెన్షన్ పథకాలలో నేషనల్ పెన్షన్ సిస్టమ్(ఎన్‌పీఎస్) ఒకటి. దీనిలోని ఫీచర్లు, ప్రయోజనాలు అందరినీ ఆకర్షిస్తాయి. వాస్తవానికి ఇది ప్రభుత్వ ఉద్యోగుల కోసం ప్రారంభించిన పథకం. అయితే ఆ తర్వాత ఇది వేగంగా అప్ డేట్ అవుతూ విస్తరించింది. ఈ పథకాన్ని 2004లో ప్రవేశపెట్టారు. ఎస్పీఎస్ సాయిధ దళాల్లోని వారిని మినహాయించి, మిగిలిన ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే వర్తిస్తుంది. ఆ తర్వాత 2009 మేలో భారత పౌరులందరికీ అందుబాటులోకి వచ్చింది. ఈ పథకంలో 18ఏళ్లు నిండి 70 ఏళ్ల మధ్య ఉన్న వారు ఎవరైనా పెట్టుబడులు పెట్టొచ్చు. భవిష్యత్తును సురక్షితంగా ఉంచుకునేందుకు ఇది విలువైన ఎంపికగా పనిచేస్తుంది. పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్మెంట్ అథారిటీ (పీఎఫ్‌ఆర్డీఏ) నియంత్రణలో ఈ ఎన్‌పీఎస్ పనిచేస్తుంది. ఇది మార్కెట్-లింక్డ్ డిఫైన్డ్ కాంట్రిబ్యూషన్ స్కీమ్. పదవీ విరమణ తర్వాత సాధారణ ఆదాయాన్ని అందించే కార్పస్ ను నిర్మిస్తుంది. ఇప్పుడు ఈ పథకంలో పెట్టుబడులు పెట్టడం ద్వారా రూ. లక్ష నెలవారీ పెన్షన్ పొందే అవకాశం కూడా ఉంది. అది సాధ్యమా అంటే.. అవుననే చెబుతున్నారు నిపుణులు. ఈ నేపథ్యంలో ఎన్‌పీఎస్ ద్వారా నెలకు రూ. లక్ష పెన్షన్ రావాలంటే ఎంత పెట్టుబడి పెట్టాలి? ఎన్ని సంవత్సరాలు పెట్టాలి? వంటి పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం.. రూ. 1 లక్ష నెలవారీ పెన్షన్ రావాలంటే.. మీరు పదవీ విరమణ చేసిన తర్వాత మీ ఎన్‌పీఎస్ పెట్టుబడుల నుంచి నెలవారీ రూ. 1 లక్ష పెన్షన్ పొందాలనుకుంటే కొన్ని అంశాలు ప్రాథమికంగా గుర్తుంచుకోవాలి. అవేంటంటే.. మీరు పెట్టుబడి ప్రారంభించే వయసు, ప్రతి ఏటా పెట్టుబడి పెంచుకుంటూ వెళ్లే ప్రణాళిక ఉండాలి. అప్పుడే మీకు అంది సాధ్యమవుతుంది. ఉదాహరణకు 35 ఏళ్ల వయస్సులో ఎన్‌పీఎస్ ప్రారంభించి, 60 ఏళ్ల వయసులో పదవీ విరమణ పొందుతారు అనుకుందాం.. ఆ సమయానికి మీకు రూ. లక్ష పెన్షన్ రావాలంటే.. మీ పెట్టుబడులు వార్షికంగా 10 శాతం పెంచుకుంటూ వెళ్లాల్సి ఉంటుంది. అప్పుడే మీ లక్ష్యాలను చేరుకోగలుగుతారు. మీరు 6 శాతం వార్షిక రాబడితో యాన్యుటీని కొనుగోలు చేయడానికి మీ మొత్తం కార్పస్లో 60 శాతాన్ని ఉపయోగిస్తే, మీరు నెలకు రూ. 17,000 కంట్రిబ్యూషన్ ఇవ్వాల్సి ఉంటుంది. అదే సమయంలో మీరు యాన్యుటీ కోసం మీ కార్పస్లో 40 శాతాన్ని ఉపయోగిస్తే, మీరు నెలకు రూ. 34,000 విరాళంగా ఇవ్వాలి. ఈ రెండు రెండు సందర్భాల్లోనూ మీరు పదవీ విరమణ తర్వాత నెలవారీ రూ. 1 లక్ష పెన్షన్ పొందుతారు. నేషనల్ పెన్షన్ సిస్టమ్ వల్ల ప్రయోజనాలు.. నేషనల్ పెన్షన్ సిస్టమ్(ఎన్‌పీఎస్) అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ఇందులో ప్రధానమైనది పన్ను ప్రయోజనాలు. అలాగే పదవీ విరమణ కోసం క్రమపద్ధతిలో ఆదా చేసే సామర్థ్యం. క్రమశిక్షణతో కూడిన పొదుపులను ప్రోత్సహించడం ద్వారా, ఇది వ్యక్తులు ఆర్థికంగా సురక్షితమైన పదవీ విరమణ కోసం ప్లాన్ చేయడంలో సహాయపడుతుంది.

## పదిన్నర నిమిషాల్లోనే 80శాతం చార్జింగ్.. టెస్లాను బీట్ చేసిన చైనా ఎలక్ట్రిక్ కార్ల కంపెనీ..




విద్యుత్ శ్రేణి వాహనాల వల్ల వినియోగదారులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య చార్జింగ్ సమయం. ఇదే చాలా మందిని వాటివైపు చూడకుండా చేస్తోంది. సాధారణ పెట్రోల్, డీజిల్ ఇంజిన్ కార్లు ఎక్కడైనా నిమిషాల్లో రీఫ్యూలింగ్ చేసుకునే వెసులుబాటు ఉంటుంది. అయితే ఎలక్ట్రిక్ వాహనాలకు మాత్రం కొన్ని గంటల సమయం రీచార్జ్ కోసం తీసుకుంటాయి. దీనివల్ల వాటిని ఎక్కువ దూరాలకు వినియోగించలేని పరిస్థితి ఏర్పడుతోంది. దీనిపైనే ఫోకస్ పెట్టిన ప్రధాన ఎలక్ట్రిక్ వాహన తయారీ దారులు పలు వినూత్న ఆవిష్కరణలను పరిచయం చేస్తున్నాయి. వీటిల్లో ప్రపంచ ఎలక్ట్రిక్ వాహన దిగ్గజం టెస్లాతో పాటు చైనాకు చెందిన బీవైడీ కూడా ఉన్నాయి. ఇప్పుడు ఈ రెండింటినీ కూడా తలదన్నే రీతిలో ఓ కొత్త బ్యాటరీని ఆవిష్కరించింది చైనాకు చెందిన జీక్ర్ సంస్థ. తాము తీసుకొచ్చిన ఈ బ్యాటరీలు 10శాతం నుంచి 80శాతం చార్జింగ్ కావడానికి కేవలం పదిన్నర నిమిషాలే తీసుకుంటుందని వెల్లడించింది. ఇదే సమయంలో ప్రపంచ ఎలక్ట్రిక్ వాహన దిగ్గజం టెస్లాకు చెందిన లేటెస్ట్ ఇన్వెన్షన్ మోడల్-3లో వినియోగంచే బ్యాటరీ ఇదే చార్జింగ్ చేయడానికి 15 నిమిషాలు పడుతుందని వివరించింది. ఈ బ్యాటరీ రేంజ్ 282 కిలోమీటర్లు ఉంటుందని పేర్కొంది. మైనస్ 10 డిగ్రీల ఉష్ణోగ్రతలోనూ ఈ బ్యాటరీలు మంచి పనితీరును అందిస్తాయని వివరించింది. దీనిని బట్టి తమ బ్యాటరీని ఎలాన్ మస్క్ టెస్లా కన్నా మెరుగైనదిగా కంపెనీ క్లయిమ్ చేసుకుందది. వచ్చే వారం కొత్త కారు.. చైనాకు చెందిన జీక్ర్ నుంచి కొత్త సెడాన్ వచ్చే వారం లాంచ్ కానుంది. 2025 జీక్ర్ 007 పేరుతో అందుబాటులోకి రానుంది. ఈ సెడాన్ లోనే జీక్ర్ రూపొందించిన అడ్వాన్స్ డ్ బ్యాటరీని అమర్చినట్లు చెబుతున్నారు. ఈ సందర్భంగా సినో ఆటో ఇన్ సైట్స్ డైరెక్టర్ టూ లీ మాట్లాడుతూ విద్యుత్ శ్రేణి వాహనాల మార్కెట్లో ఇక టెస్లా చార్జింగ్ టెక్నాలజీ బీట్ చేస్తూ కొత్త సాంకేతికతను జీక్ర్ రూపొందించిందన్నారు. జీక్ర్ క్లయిమ్ చేస్తున్న విషయాలు అద్భుతమనే చెప్పాలి. ఇది తప్పనిసరిగా ప్రపంచంలోనే వేగవంతమైన చార్జింగ్ టెక్నాలజీల్లో ఒకటిగా నిలుస్తుందని చెప్పుకొచ్చారు. జీక్ర్ సంస్థ ప్రస్థానం.. చైనా కార్ల తయారీలో దిగ్గజంగా పేరున్న గీలీకి చెందిన సంస్థే ఈ జీక్ర్ ఇంటెలిజెంట్ టెక్నాలజీ హోల్డింగ్ లిమిటెడ్, యూకేకు చెందిన లోటస్, స్వీడన్ కుచెందిన వోల్వో కూడా ఈ గ్రూపులోని సంస్థలే. దీనిని బట్టి జీక్ర్ రేంజ్ ఏంటో అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం ఈ జీక్ర్ సంస్థకు చైనాలోనే 500 అల్ట్రా ఫాస్ట్ చార్జింగ్ స్టేషన్లు ఉన్నాయి. ఈ సంఖ్యను ఏడాది చివరి నాటికి రెట్టింపు చేసే లక్ష్యంతో జీక్ర్ పనిచేస్తోంది. 2026 నాటికి చైనా మొత్తంలో 10,000 చార్జింగ్ స్టేషన్లు అందుబబాటులో ఉంచుకునేలా కార్యాచరణను రూపొందించింది.

# వ్యాపారం



## ఒక్క రూపాయి కట్టకుండానే రూ.7 లక్షల వరకు ఇన్సూరెన్స్ ..



భారతదేశంలోని ప్రతి ఉద్యోగికి ఉద్యోగుల భవిష్య నిధి పథకం కింద నెలవారీ జీతం నుండి కొంత మొత్తం తీసివేయబడుతుంది. నెలవారీ తగ్గింపులు ఉద్యోగి పీఎఫ్ ఖాతాకు జమ అవుతుంది. ఈ డబ్బును ఉద్యోగులు తమ అవసరాలకు వినియోగించుకోవచ్చు. బహుశా ఉద్యోగి తన పని జీవితమంతా పీఎఫ్ ఖాతా నుండి డబ్బు తీసుకోకపోతే అతను పదవీ విరమణ తర్వాత కూడా పెన్షన్ పొందవచ్చు. ఉద్యోగుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. ఇందులో అత్యంత ముఖ్యమైన పథకం ఎంప్లాయిస్ డిపాజిట్ లింక్డ్ ఇన్సూరెన్స్. ఎంత బీమా కవరేజీ అందించబడింది. ఈ ప్లాన్ ప్రత్యేకతలు ఏమిటి? పూర్తి వివరాలు తెలుసుకుందాం. ఈపీఎఫ్‌వో ఈడీఎల్ఐ బీమా పథకం ప్రత్యేకతలు: ఉద్యోగుల భవిష్య నిధి పథకంలో సభ్యులకు రూ.7 లక్షల వరకు బీమా వర్తిస్తుంది. దీని ప్రకారం, ఈ పథకం కింద సభ్యులు బీమాను పొందేందుకు ఎలాంటి ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదు. ప్రాథమిక వేతనం రూ.15,000 కంటే ఎక్కువ ఉన్న వారికి గరిష్టంగా రూ.6 లక్షల వరకు బీమా వర్తిస్తుంది. గత 12 నెలల ఈపీఎఫ్ సభ్యుల సగటు నెలసరి జీతం కంటే బీమా మొత్తం 35 రెట్లు ఎక్కువ. అంటే గరిష్టంగా రూ.7 లక్షల వరకు బీమా అందుతుంది. ఈ పథకంలో రూ.1,15,000గా ఉన్న బోనస్ మొత్తాన్ని గత ఏప్రిల్ నుంచి రూ.1,75,000కు పెంచడం గమనార్హం. బీమాను ఎలా క్లెయిమ్ చేయాలి? సభ్యుడు అకాల మరణం సంభవించినట్లయితే, అతని నామినీ లేదా చట్టపరమైన వారసుడు బీమా మొత్తాన్ని క్లెయిమ్ చేయవచ్చు. దీని ప్రకారం, సభ్యుని నామినీ వయస్సు తప్పనిసరిగా 18 సంవత్సరాలు. బహుశా నామినీ వయస్సు 18 కంటే తక్కువ ఉంటే, అతని తల్లిదండ్రులు డబ్బును క్లెయిమ్ చేయవచ్చు. ఈ మొత్తాన్ని పొందడానికి డెత్ సర్టిఫికేట్, వారసత్వ ధృవీకరణ పత్రం వంటి పత్రాలు తప్పనిసరి.

## విజయ్ సేల్స్ ఫ్రీడమ్ సేల్‌లో కళ్లుచెదిరే ఆఫర్లు.. ఆ ఫోన్లపై భారీ డిస్కౌంట్లు



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చాలా కంపెనీలు ఫ్రీడమ్ సేల్స్ ద్వారా వినియోగదారులకు ప్రత్యేక తగ్గింపులను అందిస్తున్నాయి. ఇప్పటికే ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ వంటి ఈ-కామర్స్ సైట్స్‌లో ఫ్రీడమ్ సేల్స్ ముగియగా ప్రస్తుతం ఆఫ్‌లైన్ స్టోర్స్‌లో ఫ్రీడమ్ సేల్స్ ఊపందుకున్నాయి. తాజాగా ప్రముఖ కంపెనీ విజయ్ సేల్స్ తన మెగా ఫ్రీడమ్ సేల్‌ను ప్రారంభించింది, ఆడియో పెరిఫెరల్స్, ల్యాప్‌టాప్‌లు, స్మార్ట్‌ఫోన్‌లు, టాబ్లెట్‌లపై డిస్కౌంట్లను అందిస్తోంది. విజయ్ సేల్స్‌లో ఉన్న ప్రతి ఉత్పత్తిపై ప్రత్యేక తగ్గింపు అందిస్తామని కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు. ముఖ్యంగా స్మార్ట్ ఫోన్స్ ప్రత్యేక ఆఫర్లను విజయ్ సేల్స్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో విజయ్ సేల్స్ ఫీడమ్ సేల్ గురించి వివరాలను తెలుసుకుందాం. సీఎంఎఫ్ ఫోన్ 1 లండన్ ఆధారిత ఫోన్ తయారీ సంస్థ నథింగ్ ఇటీవల సీఎంఎఫ్ ఫోన్ 1 పేరుతో కొత్త ఫోన్‌ను విడుదల చేసింది. మీడియా టెక్ డైమెన్సిటీ 2500 చిప్‌సెట్ ద్వారా పని చేసే ఈ ఫోన్‌పై ఫ్రీడమ్ సేల్ ప్రత్యేక తగ్గింపులను అందిస్తుంది. సీఎంఎఫ్ ఫోన్ 1 6.7-అంగుళాల 120 హెచ్‌జెడ్ ఎమోఎల్ఈడీ స్క్రీన్‌తో వస్తుంది. ఆండ్రాయిడ్ 14 ఆధారంగా పనిచేసే ఈ ఫోన్ ప్రస్తుతం విజయ్ సేల్స్‌లో రూ. 15,999కి అందుబాటులో ఉంది. అయితే మీరు వన్ కార్డు ఈఎంఐ ద్వారా కొనుగోలు చేస్తే రూ. 1,000 తగ్గింపును పొందవచ్చు. అలాగే యస్ బ్యాంక్, ఐడీఎఫ్‌సీ ఫస్ట్, ఫెడరల్ కార్డ్ హోల్డర్‌లు 5 శాతం వరకు తగ్గింపు పొందవచ్చు. ఈ-కామర్స్ ప్లాట్‌ఫారమ్ ఆర్‌బీ కార్డ్ హోల్డర్‌లకు 7.5 శాతం తగ్గింపును కూడా అందిస్తుంది. వన్ ప్లస్ 12 ఆర్ ఈ ఫోన్‌ను 2024 జనవరిలో వన్ ప్లస్ ప్రారంభించింది. స్నాప్ డ్రాగ్ జెన్ 2 చిప్‌సెట్ ఆధారంగా పని చేసే ఈ ఫోన్ 6.78-అంగుళాల ఫుల్ హెచ్‌డీ ఎమోఎల్ఈడీ స్క్రీన్‌తో పని చేస్తుంది. ఈ ఫోన్ 8 జీబీ ం 256 జీబీ వేరియంట్‌ను రూ. 41,999కి కొనుగోలు చేయవచ్చు. అయితే ఐసీఐసీ కార్డ్ హోల్డర్లు ఈఎంఐ లావాదేవీలపై రూ. 2,000 తగ్గింపును పొందవచ్చు. విజయ్ సేల్స్ కూడా వన్ ప్లస్ ఈఎంఐ, హెచ్ఎస్‌బీసీ క్రెడిట్ కార్డ్ ఈఎంఐ లావాదేవీలపై 5 శాతం మరియు 7.5 శాతం తగ్గింపును అందిస్తోంది. ఐఫోన్15 ఫ్లిప్ కార్ట్ మాదిరిగానే విజయ్ సేల్స్ కూడా ఐఫోన్ 15ని తగ్గింపు ధరకు అందిస్తోంది. ఐఫోన్ 15 బేస్ వేరియంట్ 128 జీబీ ర్యామ్‌తో వచ్చే 6.1-అంగుళాల ఓఎల్ఈడీ స్క్రీన్‌తో వస్తుంది. 48 ఎంపీ ప్రైమరీ కెమెరాతో వచ్చే ఈ ఫోన్‌ను ఐసీఐసీఐ బ్యాంక్, క్రెడిట్ కార్డ్‌తో కొనుగోలు చేస్తే రూ. 4,000 తగ్గింపు పొందవచ్చు. అలాగే హెచ్‌డీఎఫ్‌సీ, హెచ్ఎస్‌బీసీ బ్యాంక్, ఆర్‌బీఎల్ కార్డ్ వినియోగదారులు ఈఎంఐ లావాదేవీలపై 7.5 శాతం తగ్గింపును పొందవచ్చు. అలాగే వన్ కార్డు, యస్ బ్యాంక్, ఐడీఎఫ్‌సీ ఫస్ట్, ఫెడరల్ కార్డ్ హోల్డర్‌లు 5 శాతం తగ్గింపును పొందవచ్చు.

# రోజూ ఈ జ్యూస్ తాగితే ఇన్ని లాభాలా..? ఇప్పటికైనా అలవాటు చేసుకోండి..!



జీర్ణ సమస్యలతో బాధపడేవారికి పైనాపిల్ జ్యూస్ చాలా మేలు చేస్తుంది. మీరు అతిసారం, కడుపు నొప్పి, మలబద్ధకం లేదా ఉబ్బరంతో బాధపడుతుంటే, పైనాపిల్ రసం మీకు సరైనది. ఇది జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ పండులో లభించే కాల్షియం, మెగ్నీషియం, ఇతర పోషకాలు పైనాపిల్స్‌లో తగినంత పరిమాణంలో కనిపిస్తాయి. ఇది ఎముకలు, దంతాలను బలపరుస్తుంది. పైనాపిల్ రసంలో పోషకాలు సమృద్ధిగా లభిస్తాయి.



ముఖ్యంగా మాంగనీస్, కాపర్, విటమిన్ బి6, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలన్నీ ఎముకల ఆరోగ్యం, రోగనిరోధక శక్తి, గాయం నయంకావటం, శక్తి ఉత్పత్తి చేయటానికి, కణజాల సంశ్లేషణలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి.ఇందులో ఐరన్, కాల్షియం, ఫాస్పరస్, జింక్, కోలిన్, విటమిన్లు కె, బి కూడా ఉంటాయి. పైనాపిల్ యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి అద్భుతమైన మూలం. ఇది గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహించడంలో సహాయపడుతుంది. పైనాపిల్ జ్యూస్ తాగడం వల్ల గుండె సంబంధిత వ్యాధులు రాకుండా ఉంటాయి. పైనాపిల్ రసంలో విటమిన్ ఎ లభిస్తుంది. ఇది కంటి చూపును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. పిల్లలకు పైనాపిల్ జ్యూస్ ఇవ్వడం వల్ల కంటి చూపు మెరుగుపడుతుంది. అనేక రకాల క్యాన్సర్‌తో పోరాడవచ్చు.. బ్రోమెలైన్ జీర్ణక్రియ, గుండె ఆరోగ్యంతో పాటు అనేక రకాల క్యాన్సర్‌ల నుండి మిమ్మల్ని కాపాడుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఆస్తమా లక్షణాలను కూడా తగ్గించవచ్చు. పైనాపిల్ రసం ఉబ్బసంతో ఇబ్బంది పడేవారికి కూడా మేలు చేస్తుంది. పైనాపిల్ జ్యూస్‌లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇది మీ శరీరాన్ని డ్యామేజ్ నుండి, ఇతర వ్యాధుల నుండి కాపాడుతుంది. ఇందులో బ్రోమెలైన్ అనే ఎంజైమ్‌ల సమూహం కూడా ఉంటుంది. ఇది వాపును తగ్గిస్తుంది, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది.

# 30 ఏళ్లు వచ్చేసరికి.. పురుషుల్లో వచ్చే అనారోగ్య సమస్యలు ఇవే!

సాధారణంగా వయసు పెరిగే కొద్దీ.. ఎన్నో రకాల అనారోగ్య సమస్యలు వస్తూ ఉంటాయి. ఇవి చాలా కామన్ విషయం. కానీ ఇప్పుడున్న రోజుల్లో చిన్న పెద్దా అనే వయసుతో సంబంధం లేకుండా అన్ని రకాల వ్యాధులు వస్తున్నాయి. వీటి పట్ల మొదట్లోనే జాగ్రత్తలు తీసుకోకపోతే.. చిన్న సమస్యలు కాస్తా పెద్ద సమస్యలుగా మారుతున్నాయి. అయితే ఆడవారి కంటే పురుషులు తమ ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తూ ఉంటారు. అస్సలు పట్టించుకోరు. అనారోగ్య సమస్యల లక్షణాలు కనిపించినా కేర్ చేయరు. ఆ తర్వాత ఆస్పత్రి పాలవ్వాల్సి వస్తుంది. ఇటీవల జరిగిన సర్వేల ప్రకారం.. 30 ఏళ్లు దాటిన పురుషుల్లో కొన్ని రకాల హెల్త్ ప్రాబ్లమ్స్ వచ్చే అవకాశాలు ఉన్నాయట. వీటిని ప్రారంభంలో గుర్తించకపోతే.. చివరికి ప్రాణాల మీదకే వస్తుంది. ఇంతకీ పురుషులకు 30 ఏళ్లు దాటాక వచ్చే సమస్యలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. ఎముకలు బలహీనం: 30 ఏళ్లు వచ్చిన తర్వాత పురుషుల్లో ఎముకలు



బలహీనంగా మారతాయి. ఈ వయసులో ఆహారం విషయంలో సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే.. శరీరంలో విటమిన్ డి, క్యాల్షియం లోపం ఏర్పడుతుంది. దీంతో కీళ్ల నొప్పులు, ఎముకలకు సంబంధించిన సమస్యలు రావచ్చు. కాబట్టి 30 ఏళ్ల వయసులో పురుషులు ఖచ్చితంగా క్యాల్షియం ఉండే ఆహారం తీసుకోవాలి. అలాగే వ్యాయామం కూడా చేయాలి. గుండె జబ్బులు: ప్రస్తుత కాలంలో ఉన్న ఆహారపు అలవాట్ల కారణంగా శరీరంలో చెడు కొలెస్ట్రాల్ అనేది విపరీతంగా పెరిగిపోతుంది. ఈ కొలెస్ట్రాల్ కారణంగా గుండె జబ్బులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కాబట్టి ముందుగానే జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. మీ లైఫ్ స్టైల్‌లో ఖచ్చితంగా మార్పులు చేసుకోవాలి. ఆరోగ్యకరమైన ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలి. బరువు పెరగడం: పురుషులకు 30 ఏళ్లు దాటాక.. బరువు అనేది పెరుగుతూ ఉంటారు. ఒత్తిడి, సరైన వేళకు సరైన ఆహారం తీసుకోకపోవడం వంటి కారణాల వల్ల బరువు అనేది పెరిగిపోతారు. ఈ సమయంలో మీరు మీ శరీరంపై ప్రత్యేకమైన శ్రద్ధ వహించాలి. వ్యాయామాలు, వాకింగ్ వంటివి చేయడం వల్ల ఒత్తిడి, బరువు తగ్గుతాయి. క్యాన్సర్: పురుషులకు 30 ఏళ్ల వయసులో ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. మూత్రంలో మంట, వృషణాల్లో నొప్పి, యూరిన్ సమస్యలు, ఇన్ ఫెక్షన్లు రావచ్చు. మీరు ఈ సమస్యలతో ఇబ్బంది పడితే టెస్టులు చేయించుకోవడం అవసరం.


# గుట్టలాంటి పొట్టకు ఛూమంత్రం..





గసగసాలులో ఎన్నో ఔషధ గుణాలు దాగున్నాయి. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. మసాలా దినుసు గసగసాలు యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ ఫంగల్, యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉన్నాయి. వీటిని రాగి, ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు, ప్రోటీన్, కార్బోహైడ్రేట్లు, కాల్షియం, ఫైబర్, మాంగనీస్ గొప్ప మూలంగా పరిగణిస్తారు. గసగసాలు అనేక వ్యాధుల నుండి రక్షించడంలో సాయపడతాయి. నాడీ వ్యాధులు, మధుమేహం, గుండె జబ్బులు వంటి వివిధ రకాల ఆరోగ్య సమస్యలను దూరం చేయడంలోగసగసాలుఉపయోగపడతాయి.ఇంకాఎసిడిటీ, మలబద్ధకం సమస్య నుంచి కూడా ఉపశమనం కలిగిస్తాయి. గసగసాలు.. బరువు తగ్గించడంలో కూడా ప్రభావవంతంగా ఉంటాయి. పొట్ట, నడుము చుట్టూ కొవ్వు పెరగడం వల్ల మీరు ఇబ్బంది పడుతుంటే గసగసాలు తీసుకోవడం చాలా మంచిది.. ఎందుకంటే ఇందులోని ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్‌లు బరువు తగ్గడానికి సహకరిస్తాయి. గసగసాలలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది.. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. రోజువారీ ఆహారంలో గసగసాలు చేర్చుకుంటే.. కొన్ని రోజుల్లోనే మార్పు వస్తుంది. ఇంకా గసగసాల సిరప్‌ను మార్కెట్ నుంచి కొనుగోలు చేసి, దానిని షర్బత్‌గా చేసుకుని తాగవచ్చు.ఇదితీసుకోవడం వల్లఎక్కువసేపు ఆకలిగా అనిపించకుండా చేస్తుంది. దీంతో బరువు క్రమంగా తగ్గుతుంది.గసగసాలు, పాలు కలిపి తీసుకోవడం వల్ల శరీరానికి అనేక ప్రయోజనాలు చేకూరుతాయి. దీని వినియోగం వల్ల కండరాలు, ఎముకలు బలపడతాయి. ఒక గ్లాసు పాలలో 1టేబుల్ స్పూన్ గసగసాలు వేసిమరిగించి గోరువెచ్చగా ఉన్నప్పుడు త్రాగాలి.

# ఉదయాన్నే ఖాళీ కడుపుతో కొత్తిమీర నీళ్లు తాగితే ఏమవుతుందో తెలుసా..?




కొత్తిమీర నీరు ఎసిడిటీ, పిత్తాను తగ్గించడంలో చాలా మేలు చేస్తుంది. కొత్తిమీరలోని గుణాలు పొట్టకు మేలు చేస్తాయి. కొత్తిమీర నీరు తాగడం వల్ల కడుపులో యాసిడ్ స్థాయి తగ్గుతుంది. ఎసిడిటీ వల్ల వచ్చే మంట, నొప్పి తగ్గుతుంది. కొత్తిమీరలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇది అసిడిటీ వల్ల వచ్చే సమస్యలను తగ్గిస్తుంది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో కొత్తిమీర నీరు తాగడం వల్ల కడుపు సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. కొత్తిమీర నీరు మలబద్ధకం సమస్య నుండి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. కొత్తిమీరలో అధిక పీచు ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. కొత్తిమీర గింజలలో ఉండే థైమోల్ అనే పదార్థం మలబద్ధకం నుండి ఉపశమనం కలిగించే జీర్ణ రసాల స్రావాన్ని పెంచుతుంది. అలాగే, కొత్తిమీర నీటిని తీసుకోవడం వల్ల శరీరంలో నీటి శాతం పెరుగుతుంది. ఇది మలబద్ధకం నుండి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. బరువు నియంత్రణ, బరువు తగ్గడంలో కొత్తిమీర నీరు ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. కొత్తిమీరలో ఉండే ఫైబర్ కడుపు నిండుగా ఉంచుతుంది. ఆకలి దప్పులను తగ్గిస్తుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. బరువు నియంత్రణలో సహాయపడుతుంది. కొత్తిమీరలో ఉన్న పాలీఫెనాల్ యాంటీ ఆక్సిడెంట్లు కొవ్వును కరిగించడంలో సహాయపడతాయి. థైరాయిడ్ సమస్యలకు సహజ నివారణగా పనిచేస్తుంది. కొత్తిమీర ఆకులు, కాండం యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటాయి. ఇవి సరైన థైరాయిడ్ పనితీరుకు సహాయపడతాయి. మీరు దీన్ని ఉదయం ఖాళీ కడుపుతో తాగితే అద్భుత ఫలితం ఉంటుంది. కొత్తిమీరలో గ్లైసెమిక్ 33 మాత్రమే ఉంది. ఇది చాలా తక్కువ. అటువంటి పరిస్థితిలో, ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు ప్రయోజనకరంగా చెప్పవచ్చు. పచ్చి కొత్తిమీర శరీరంలో చక్కెర స్థాయిని తగ్గించి, ఇన్సులిన్ మొత్తాన్ని పెంచుతుంది. అలాగే, రక్తంలో చక్కెర తక్కువగా ఉంటే కొత్తిమీర నీటిని తాగకూడదు. అది రక్తంలో చక్కెరను తగ్గిస్తుంది.

# అవిసె గింజలతో ఆరోగ్యమే కాదు.. ఇలా వాడితే మెరిసే అందం మీ సొంతం!



మన శరీరానికి అవసరమైన ఎన్నో పోషకాలు అవిసె గింజల్లో ఉన్నాయి. కొలెస్ట్రాల్, డయాబెటిస్, ఆర్థరైటిస్ వంటి సమస్యలు ఉన్నవారు, ప్రతిరోజూ అవిసె గింజలతో చేసిన ఆహారాన్ని తినడం వల్ల వాటిని అదుపులో ఉంచుకోవచ్చు. మన శరీరానికి ఎంతో అత్యవసరమైన ఒమేగా త్రీ ఫ్యాటీ ఆమ్లాలు అవిసె గింజల్లో ఉంటాయి. ఇవి పిల్లలకు, పెద్దలకు, గర్భిణులకు చాలా అవసరం. అవిసె గింజలతో చేసుకుంటే రోజుకో లడ్డును తినవచ్చు. ఇది శరీరానికి ఎంతో మేలు చేస్తుంది. ఫేస్ ప్యాక్: ఒక టీస్పూన్ అవిసె గింజలను కప్పు నీటిలో వేసి అరగంట పాటు నానబెట్టాలి. తర్వాత చిన్న మంటమీద నీరంతా జెల్‌గా మారేవరకు ఉడికించాలి. చల్లారిన తర్వాత జెల్‌ను ముఖానికి పట్టించాలి. కాసేపటి తర్వాత ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. రోజుకు ఒకసారి ఈ ప్యాక్ వేసుకుంటే చర్మంపై ఉన్న వాపు, మచ్చలు, మొటిమలు తగ్గుతాయి. రోజ్ వాటర్‌తో: అవిసెలను నీళ్లలో నానబెట్టి మిక్సీలో వేసి పేస్టులా చేసుకోవాలి. ఆ పేస్టులో రోజ్ వాటర్ కలిపి ముఖానికి పట్టించాలి. ఇలా చేయడం వల్ల అవిసె గింజల్లో ఉన్న పోషకాలు చర్మాన్ని ప్రకాశవంతంగా మారుస్తాయి. స్క్రబ్ గా ఉపయోగపడుతుంది: చర్మంలో ఉండే మృత కణాలను తొలగించి చర్మాన్ని తాజాగా ఉంచడానికి అవిసె గింజల పొడి మంచి స్క్రబ్‌గా ఉపయోగపడుతుంది. ఇందుకోసం ఒక కప్పులో అవిసె గింజల పొడి, ఒక టేబుల్ స్పూన్ తేనె వేసి బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసుకుని పదిహేను నిమిషాల తర్వాత చల్లటి నీటితో ముఖాన్ని శుభ్రపరుచుకోవాలి. ఇలా చేస్తే చర్మం తాజాగా మారుతుంది. జుట్టు ఆరోగ్యానికీ: ఒక టీస్పూన్ అవిసె గింజల పొడిని చిన్న గిన్నెలో వేసి, ఒక గుడ్డును కొట్టి ఆ పొడిలో వేసి బాగా కలపాలి. ఆ మిశ్రమాన్ని ముఖానికి, జుట్టుకు రాసుకుని అరగంట తర్వాత స్నానం చేయాలి. ఇలా చేస్తే జుట్టు మెరుస్తుంది. చర్మం కాంతిమంతంగా మారుతుంది.

# షుగర్ లెవెల్స్ అదుపులో ఉంచే దివ్యాస్త్రాలు.. ఈ 5 జాగ్రత్తలు తప్పనిసరి!






డయాబెటిస్ వ్యాధిగ్రస్తులు ఏడాది పొడవునా బ్లడ్ షుగర్ లెవెల్స్ అదుపులో ఉంచుకోవడం సవాలుతో కూడుకున్న విషయం. ముఖ్యంగా వేసవిలో షుగర్ లెవెల్స్‌ను తగ్గించుకోవడం అంత సులువు కాదు. అందుకే డయాబెటిక్ రోగులందరికీ వేసవి కష్టకాలంతో సమానం. అయితే కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే వేసవిలో మీ ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుకోవచ్చంటున్నారు నిపుణులు. వోక్‌హార్డ్ హాస్పిటల్స్ కన్సల్టెంట్ ఫిజిషియన్, డయాబెటాలజిస్ట్ డాక్టర్ మీరా.. డయాబెటిక్ రోగులను వేసవి ఎలా ప్రభావితం చేస్తుందో వివరించారు. సాధారణంగా అధిక వేడి వల్ల అలసట, డీహైడ్రేషన్ వంటి కారణాల వల్ల రక్తంలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచుకోవడం కష్టతరం అవుతుంది. అందుకే మధుమేహం ఉన్నవారు వేసవిలో మరింత జాగ్రత్తగా ఉంగాలి. ఎందుకంటే మధుమేహం ఉన్నవారు తమ శరీరంలోని నీటిని త్వరగా కోల్పోతారు. దీంతో సులభంగా నిర్జలీకరణానికి గురవుతారు. పైగా తక్కువ నీరు తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరుగుతాయి. దీంతో రక్తనాళాలు, నరాల దెబ్బతినడం వంటి కొన్ని మధుమేహం సమస్యలు స్వేద గ్రంధులపై ప్రభావం చూపుతాయి. పైగా శరీర ఉష్ణోగ్రత కూడా పెరుగుతుంది. ఇది హీట్ ఎగ్జాషన్, హీట్ స్ట్రోక్‌కు కారణమవుతుంది. ఒక్కోసారి ప్రాణాలు కూడా పోతాయి. అందుకే వేసవిలో షుగర్ లెవల్స్ అదుపులో ఉంచుకోవాలి. వేసవిలో మధుమేహ వ్యాధిగ్రస్తులు ఈ కింది జాగ్రత్తలు తీసుకుంటే హాయిగా ఉండొచ్చు. ఔ వేసవిలో మధుమేహాన్ని నియంత్రించడానికి తీసుకోవల్సిన జాగ్రత్తలు వీలైనంత హైడ్రేటెడ్‌గా ఉండాలి వేసవి కాలంలో అధిక వేడికారణంగా చెమట ద్వారా ఎక్కువ నీటిని కోల్పోతారు. ఇది నిర్జలీకరణానికి దారితీస్తుంది. నిర్జలీకరణం రక్తంలో చక్కెర స్థాయిలను పెంచడానికి దారితీస్తుంది. అందుకే ఈ కాలంలో నీరు ఎక్కువగా తాగాలి. తద్వారా డీహైడ్రేషన్‌ను నివారించవచ్చు. కానీ చక్కెర కలిపిన తీపి పానీయాలకు దూరంగా ఉండాలి. ఆల్కహాల్ కెఫిన్ వద్దు ఆల్కహాల్, కెఫిన్ ఆధారిత పానీయాలు నిర్జలీకరణానికి దారితీస్తాయి. ఎందుకంటే ఇవి అధిక మూత్రవిసర్జనకు కారణం అవుతాయి. ఈ పానీయాలు శరీరంలో నీటిని కోల్పోవడానికి, రక్తంలో చక్కెర స్థాయిలను పెంచడానికి దారితీస్తాయి. కాబట్టి అలాంటి డ్రింక్స్ తీసుకోవడం తగ్గించాలి. రక్తంలో చక్కెర స్థాయిలను ఎప్పటికప్పుడు చెక్ చేసుకుంటూ ఉండాలి వేసవిలో రక్తంలో చక్కెర స్థాయిని ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకుంటూ ఉండాలి. వేడి వాతావరణంలో హృదయ స్పందన రేటు పెరిగి, అధిక చెమటలు పట్టవచ్చు. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను ప్రభావితం చేస్తుంది. అందుకే ఈ కాలంలో ఇన్సులిన్ మోతాదును మార్చుకోవాలి. ఇన్సులిన్ మోతాదును మార్చాలనుకుంటే వైద్యుడిని సంప్రదించి నిర్ణయం తీసుకోవాలి. శారీరకంగా చురుకుగా ఉండాలి శారీరకంగా చురుకుగా ఉండటం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుకోవచ్చు. ఈ కాలంలో యాక్టివ్‌గా ఉండటానికి ఉదయం, సాయంత్రం వేళల్లో వాకింగ్ చేయాలి. ఇలాంటి చిన్నపాటి వ్యాయామాలు చేయడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలో హెచ్చుతగ్గులు వస్తాయి. అందుకే వ్యాయామాలు చేసే ముందు, పూర్తి చేసిన తర్వాత దాన్ని పరీక్షించుకోవాలి. ఎండలో బయటకు వెళ్లకపోవడం బెటర్ రక్తంలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచుకోవడానికి వేసవి ఎండల నుంచి మిమ్మల్ని మీరు వీలైనంత ఎక్కువగా రక్షించుకోవాలి. వడదెబ్బ శరీరాన్ని ఒత్తిడికి గురి చేస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది. ఒకవేళ తప్పనిసరైతే చర్మానికి సన్ స్క్రీన్ రాసుకోవడంతోపాటు వడదెబ్బను నివారించడానికి టోపీ, సన్ గ్లాసెస్, గొడుగుతో బయటకు వెళ్లాలి. అలాగే, శరీరంలోని బహిర్గత భాగాలను కవర్ చేసేలా చూసుకోవాలి.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 9014159785, Mail:thecrimenews123@gmail.com